సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

సంపుటి 18 | సంచిక 346
బుధవారం | 8 అక్టోబర్ 2025 | విజయవాడ
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం అశ్వయుజ మాసం బహుళ పాడ్యమి ఉ.7.31 వరకు, అశ్విని రా.2.12 వరకు, వర్జ్యం రా.10.27 నుంచి 11.57 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.31 నుంచి 12.20 వరకు

### లాభాల్లో స్టాక్
## మార్కెట్‌లు


5 లో

- సెన్సెక్స్ 136.63 పాయింట్లు నిఫ్టీ 30.65 పాయింట్ల లాభం
- డాలరుతో రూపాయి మారకం విలువ 88.78

### సాంకేతిక ఆధారంగానే
## ఆధునిక యుద్ధాలు


6 లో

- ఆయుధ కొనుగోళ్లలో స్వావలంబనకు పెద్దపీట
- ఢిల్లీలో జరిగిన రక్షా నవాచార్ సంవాద్ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్

### నేడు భారత్‌కు బ్రిటన్
# ప్రధాని రాక

- భారత్-యుకెల నడుమ ఉచిత వాణిజ్య ఒప్పందం జరిగే అవకాశం
- పెట్టుబడి, సాంకేతిక సహకారంపైనా ఒప్పందాలు
- యుకె టెక్నాలజీ సెక్యూరిటీ ఇనిషియేటివ్‌పైనా చర్చలు
- 90% కంటే ఎక్కువ వస్తువులపై సుంకాలు తొలగే ఛాన్స్
- రాబోయే 10 ఏళ్లలో అన్ని రంగాలలో సహకారాన్ని విస్తరించాలని లక్ష్యం

బ్రిటిన్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ ప్రధానమంత్రి అయిన తర్వాత మొదటిసారి భారతదేశ పర్యటనకు రానున్నారు. ఇంతకీ ఆయన దేశంలో ఎప్పుడు పర్యటించనున్నారో తెలుసా.. రేపటి నుంచే. ఆయన అక్టోబర్ 8 నుంచి 9 వరకు దేశంలో . ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి కీర్ స్టార్మర్ భారత్ పర్యటనకు వస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ పర్యటన సందర్భంగా వాణిజ్యం, పెట్టుబడి, సాంకేతిక సహకారంతో సహా రెండు దేశాల మధ్య కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి.


6 లో


2 లో

### చంద్రబాబు డ్రీమ్ ప్రాజెక్టుకు..
## ప్రధాని గ్రీన్ సిగ్నల్!

ఏపీకి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది కేంద్రం. ముఖ్యంగా ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీకి అధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ తరచూ ఏపీలో పర్యటిస్తూ కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ వస్తున్నారు. మరోసారి ఈనెల 16న ఏపీలో పర్యటించనున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. అయితే కేవలం శ్రీశైలం ఆలయ సందర్శనే కాకుండా ప్రధాని కర్నూలులో డ్రోన్ సిటీకి శంకుస్థాపన చేస్తారని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

### కన్నుల పండువగా పైడితల్లి
# సిరిమానోత్సవం


2 లో

- విజయనగరంలో పైడితల్లి జాతర
- అమ్మవారి రూపంలో సిరిమానుపై నుంచి పూజారి ఆశీస్సులు
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో కిక్కిరిసిన వీధులు
- వేడుకలో స్వల్ప అపశ్రుతి.. కూలిన రాజకీయ నేతల వేదిక
- ఎవరికీ తీవ్ర గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు

## ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు

- మున్సిపాలిటీలలో ఘన, ద్రవ వ్యర్థాలు, డ్రైనేజ్, రోడ్లు, వీధి దీపాల నిర్వహణ పక్కాగా చేపట్టాలి
- నిర్మాణాలు పూర్తయ్యే టిడ్కో ఇళ్లను ప్రతి శనివారం లబ్ధిదారులకు కేటాయించాలి
- వచ్చే జూన్ నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం వంద శాతం పూర్తి చేయాలి
- మున్సిపల్ కమిషనర్లతో వర్క్ షాప్‌లో మంత్రి నారాయణ

పట్టణాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి నారాయణ అన్నారు...ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా మున్సిపల్ కమిషనర్లు చొరవ తీసుకోవాలని సూచించారు..మున్సిపల్ కమిషనర్లు,ఇంజినీర్లతో ఆ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో మూడు రోజుల పాటు వర్క్ షాప్ జరుగుతుంది.


2 లో





5 YEAR WARRANTY + TVS CREDIT | SHRIRAM Finance | IDFC FIRST Bank ALWAYS YOU FIRST | HINDUJA LEYLAND FINANCE Lending.. a helping hand | L&T Finance | HDFC BANK

వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించండి.

tvsjupiter | www.tvsmotor.com/tvs-jupiter
Call: 1800 315 7777

^ Ex-showroom price of TVS Jupiter 125 BS VI Alloy wheel variant in Andhra Pradesh. # Scheme valid till 31st October, 2025. Offer applicable only on using HDFC EasyEMI credit card. T&C apply. + 5 yr. warranty without any additional charges.

FOR ALL INSTITUTIONAL/BULK REQUIREMENTS PLEASE MAIL corporate.customersupport@tvsmotor.com CENTRAL ANDHRA AUTHORISED MAIN DEALERS: VIJAYAWADA + Krishna District: CASA TVS VIJAYAWADA: 9100759111, CMR TVS VIJAYAWADA 8345999999, GARAPATI TVS VIJAYAWADA 9160493366, CMR TVS BHAVANIPURAM 9154164863, CASA TVS GUDIWADA 9100759444, CASA TVS KANURU 9100759333, CASA TVS MACHILIPATNAM 7995512444, CASA TVS GANAVARAM 9100759555, PRATAP TVS JAGGAIPETA 9133563222, PRATAP TVS KANCHIKACHERLA 9133565222, PRATAPTVS NANDIGAMA 9133564222, RANA VEHICLES PVT. LTD. , AVANIGADDA: 9397123457, VAMSI AUTOMOBILES KANKIPADU: 9985125999, RANA VEHICLES PVT LTD CHALLAPALLI: 9397123457, SAI RAM AUTOMOBILES VUYYURU: 9848173749, CMR AUTOMOTIVES PVT. LTD. IBRAHIMPATNAM: 9154170739, CMR AUTOMOTIVES PVT. LTD. ONE TOWN: 9154170743, SRI JAGADABHI RAMA AUTOMOTIVES HANUMANJUNCTION: 9885226828, BALAJI ENTERPRISES TIRUVURU: 9885122614, TEJA MOTORS MYLAVARAM: 8897524339. Guntur:PIONEER TVS GUNTUR 7997970011, PIONEER TVS AMARAVATHI ROAD 7997970012, PIONEER TVS AUTONAGAR 7997970014, PIONEER TVS TENALI 7997970016, PIONEER TVS VIDHYANAGAR 7997970013, PIONEER TVS MANGALGIRI 7997970015, UNITY TVS NARASARAOPET 8712650849, UNITY TVS CHILAKALURIPET 8712650855, UNITY TVS VINUKONDA 8712650825,PAWAN SAI MOTORS PONNUR: 9959039097, SAYED MOTORS BAPATLA: 9701309789, PAVAN AUTOMOTIVES REPALLE: 9885709107, VIJAYA LAKSHMI ENTEPRISES CHERUKUPALLI: 9642922808, PAVAN MOTORS KOLLURU: 9885709107, SAI BALAJI AUTOMOTIVES LLP TADIKONDA: 9505607786, KARTIKEYA MOTORS PRATHIPADU: 9290331115, Nagendra MotorsKROSURU: 8099725155, UMA AUTOMOBILES PEDDANANDIPADU: 9908235999, LAKSHMI GANAPATHI AUTOMOTIVES AMARAVATHI: 7095924466, MAHESWARI AUTOMOBILES SATENAPALLI: 9394192329, CHINMAYE AUTOMOTIVES TADEPALLI: 7799958588, GAYATHRI MOTORS PHIRANGIPURAM: 9866373866, HANUMAN MOTORS DACHEPALLI: 9704861423, SAINATH AUTOMOTIVES PIDUGURALLA: 9849652039, AYODHYA MOTORS GURAZALA: 9182096480. Nellore: VISHNUPRIYA TVS NELLORE 9392746689, PRIME TVS NELLORE 9032499968, PRIME TVS GUDUR 9966668103, PRIME TVS VENKATAGIRI: 9390668052, AHMAD AUTOMOTIVES, PODALAKUR: 9052255031, SRI VENKATESWARA MOTORS ,NAIDUPETA: 8978142655, SRIRAMA AUTOMOBILES ,KOTA: 9440745747, NANDI MOTORS, ATMAKUR: 9663868616, SRI POOJITHA AUTOMOBILES, UDAYAGIRI: 8790807905, SRI GANESH MOTORS,KAVALI: 9849442133, VARUN MOTORS, BUCHI REDDYPALEM: 9491923143. West Godavari (Tadepaligudem) GNAPIKA TVS SATRAMPADU ELURU 7095706969, GNAPIKA TVS OLD BUSSTAND7095701818,ESWARA TVS BHIMAVARAM 7997993277, ESWARA TVS PALAKOLU 7997998266, SRI KRISHNA TVS TANUKU: 7702511992, SRI DURGA AUTOMOBILES, NARASAPUR: 7997998256, GNAPIKA AUTOMOBILES PRIVATE LI, KANDRIKAGUDEM: 7095706969, PAVITHRA MOTORS, KOYYALAGUDEM: 9059906703, TEJA AUTOMOBILES, PENUGONDA: 9246810810, ESWARA AUTOMOTIVES LLP, MOGALTUR: 7997993268, VENKAT SRI AUTOMOTIVES, JANGAREDDYGUDEM: 9492733338, SUN AUTOMOTIVES, CHINTALAPUDI: 9908958794.Prakasham (Ongole): ELITE TVS ONGOLE 7095559009: VISHNUPRIYA TVS ONGOLE 7799121619, VISHNU PRIYA TVS CHIRALA 6281023626, SUGUNA AUTOMOTIVES, DARSI: 9536225588, SIVA PRIYA AUTOMOTIVES, ADDANKI: 9985130799, SRI SAI SRINIVASA AUTOMOBILES, GIDDALUR: 9394893246, SUSMITHA MOTORS, MEDARAMETLA: 9632301264, PAVITHRA SAI AUTOMOBILES , MARKAPUR: 9440355913, GAYATHRI MOTORS, INKOLLU: 9573272099, A & A AUTOMOTIVES, MARTURU: 9704663217, RANI MOTORS, SINGARAYAKONDA: 8341785467, RR AUTOMOTIVES, CUMBUM: 7330996544, TIRUMALA SAI AUTOMOTIVES, DORNALA: 9010800500.
dentsu/sur gun/10/25



"మన గొప్ప ఘనత ఎన్నటికీ పడకపోవడంలో కాదు, మనం పడిపోయిన ప్రతిసారీ లేవడంలో ఉంది."
- కాంగ్ క్యూ



"నేను పువ్వులు చనిపోకుండా ఉండటానికి వాటిని పెయింట్ చేస్తాను."
- ఫ్రిదా కహ్లో



"ముందుకు సాగడానికి రహస్యం ప్రారంభించడం."
- మార్క్ ట్వైన్

# కన్నుల పండువగా పైడితల్లి సిరిమానోత్సవం

- విజయనగరంలో పైడితల్లి జాతర ● అమ్మవారి రూపంలో సిరిమాను పైనుంచి పూజారి ఆశీస్సులు
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో కిక్కిరిసిన వీధులు ● వేడుకలో స్వల్ప అపశ్రుతి.. కూలిన రాజకీయ నేతల వేదిక
- ఎవరికీ తీవ్ర గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం, విజయనగరం ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం మంగళవారం నాడు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఈ చారిత్రక వేడుకకు లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో విజయనగరం పట్టణం జన సంద్రంగా మారింది. భక్తి పారవశ్యంతో మార్మోగిన జయజయధ్వానాల నడుమ సిరిమాను ఊరేగింపు అంగ రంగ వైభవంగా సాగింది. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వంటి పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. సిరిమాను ఉత్సవంలో ప్రధాన ఘట్టమైన ఊరేగింపులో, ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకట్రావు సిరిమా నును అధిరోహించారు. అమ్మవారి ప్రతిరూపంగా ఆయ న భక్తులను ఆశీర్వదించారు. చారిత్రక చదరగుడి వద్ద మొదలైన ఈ ఊరేగింపు, విజయనగరం కోట వరకు సాగింది. సిరిమానుకు ముందుగా పాలధార, తెల్ల ఏనుగు, జాలరివల, అంజలి రథం వంటివి కదులు తుండగా, భక్తుల కోలాహలం మధ్య ఉత్సవం ముందుకు సాగింది. అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా తమ కోరికలు నెరవేరతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసి స్తారు. ఈ వేడుకను తిలకించేందుకు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త అశోక్ గజపతిరాజు కూడా హాజరయ్యారు.

**స్వల్ప అపశ్రుతి.. కూలిన వేదిక**

ఈ వైభవమంతా ఒకవైపు సాగుతుండగా, ఉత్సవంలో స్వల్ప అపశ్రుతి చోటుచేసుకుంది. శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ దంపతులు, మాజీ ఎంపీ బెల్లం చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే అప్పల నరసయ్య వంటి పలువురు ప్రముఖులు ఆసీనులైన వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనతో అక్కడ కాసేపు గందరగోళం నెలకొంది. అయితే, ఎవరికీ తీవ్రమైన గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో బందోబస్తు విధుల్లో ఉన్న విజయనగరం గ్రామీణ సీఐ అశోక్‌కు స్వల్ప గాయాల య్యాయి. వెంటనే అధికారులు పరిస్థితిని అదుపులోకి తేవడంతో ఉత్సవం ప్రశాంతంగా కొనసాగింది.

**అంతకుముందు తొలేళ్ల వేడుక**

సిరిమానోత్సవానికి ముందు సోమవారం 'తొలేళ్లు' ఉత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇందులో భాగంగా, ఆలయ ధర్మకర్తలైన పూసపాటి అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులు తమ పుట్టింటి ఆడపడుచు అయిన అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. తొలేళ్ల సందర్భంగా అర్ధరాత్రి పూజారి వెంకట్రావు రైతులకు విత్తనాలను ప్రసాదంగా అందిస్తారు. ఆ విత్తనాలను పొలాల్లో చల్లిన తర్వాతే వ్యవసాయ పనులు ప్రారంభిస్తామని రైతులు నమ్ముతారు. ఈ వేడుకలో విజయనగరం ఎంపీ అప్పలనాయుడు, ఎమ్మెల్యే అతిథి వంటి ప్రజాప్రతినిధులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 14వ తేదీన పెదచెరువులో తెప్పోత్సవం జరగనుంది.





# ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు



- మున్సిపాలిటీలలో ఘన,ద్రవ వ్యర్థాలు, డ్రైనేజ్,రోడ్లు,వీధి దీపాల నిర్వహణ పక్కాగా చేపట్టాలి ● రెండేళ్లలో మున్సిపాల్టీల్లో 90 శాతం ఇళ్లకు తాగునీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసాం ● నిర్మాణాలు పూర్తయ్యే టిడ్కో ఇళ్లను ప్రతి శనివారం లబ్దిదారులకు కేటాయించాలి ● వచ్చే జూన్ నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం వంద శాతం పూర్తి చేయాలి ● మున్సిపల్ కమిషనర్లతో వర్క్ షాప్‌లో మంత్రి నారాయణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పట్టణాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి నారాయణ అన్నారు...ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా మున్సిపల్ కమిషనర్లు చొరవ తీసుకోవాలని సూచించారు..మున్సిపల్ కమిషనర్లు,ఇంజినీర్లతో ఆ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో మూడు రోజుల పాటు వర్క్ షాప్ జరుగుతుంది...ఈ వర్క్ షాప్ నకు మంత్రి నారాయణ హాజరయ్యారు...రాష్ట్రంలోని 77 మున్సిపాల్టీల కమిషనర్లు,ఇంజినీర్లతో మూడు రోజుల పాటు వేర్వేరుగా వర్క్ షాప్ జరగనుంది..మొదటి రోజు వర్క్ షాప్ నకు 29 మున్సిపాల్టీల నుంచి అధికారులు హాజరయ్యారు...పట్టణాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఈ వర్క్ షాప్ లో ప్రధానంగా చర్చించారు.2029 లోగా పూర్తి చేయాల్సిన అభివృద్ధి ప్రాజెక్ట్ లపై అధికారులకు పలు సూచనలు చేసారు..ఆ తర్వాత పట్టణాభివృద్ధిపై అధికారులకు మంత్రి నారాయణ దిశానిర్దేశం చేసారు. మున్సిపాల్టీల్లో ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణ,డ్రైనేజి,రోడ్లు,వీధి దీపాల నిర్వహణ పక్కాగా చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు.రాష్ట్రంలో పేరుకుపోయిన లెగసీ వేస్ట్ 85 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే తొలగించగా....మరో 20 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ ను డిసెంబర్ నెలాఖరుకు తొలగిస్తామన్నారు...జనవరి నుంచి ఘన వ్యర్థాలు పూర్తిగా ప్రాసెస్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు...అలాగే ప్రస్తుతం ఉన్న రెండు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల లకు అదనంగా కొత్తగా మరో 6 ప్లాంట్లను ఏర్పాటుచేస్తున్నామని...ఇవన్నీ పూర్తయితే రాష్ట్రంలోని మున్సిపాల్టీలు డంపింగ్ యార్డ్ రహితంగా మారతాయన్నారు. మరోవైపు ద్రవ వ్యర్థాల నిర్వహణ అత్యంత కీలకం అన్న మంత్రి నారాయణ....ప్రతిరోజూ ఇళ్లలో ఉపయోగించిన నీటితో పాటు వర్షపు నీరు కోసం కాలువల నిర్మాణం చేపడుతున్నామన్నారు...అమృత్ పథకం 2 ద్వారా మున్సిపాల్టీల్లో రాబోయే రెండేళ్లలో 90 శాతం ఇళ్లకు తాగునీరు అందించేలా ముందుకెళ్తున్నామన్నారు..ఇక డ్రైనేజిలు,రోడ్లు,వీధి దీపాల కోసం వివిధ పథకాల నిధులతో పాటు మున్సిపాల్టీల నిధులు వినియోగించాల్సి ఉందన్నారు.ప్రాధాన్యతా క్రమంలో ఈ అభివృద్ధి పనులను పూర్తి చేయాలి..అమృత్,ఆసియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంక్ అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ నిధుల ద్వారా డ్రింకింగ్ వాటర్,డ్రైనేజి నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు..మరోవైపు మున్సిపాల్టీల్లో టిడ్కో ఇళ్ల నిర్మాణం,ప్రస్తుత పరిస్థితిపైనా అధికారులకు పలు సూచనలు చేసారు...నిర్మాణాలు పూర్తవుతున్న ఇళ్లను ప్రతి శనివారం లబ్దిదారులకు కేటాయించాలని ఆదేశించారు...వచ్చే జూన్ నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం వంద శాతం పూర్తి చేయాలని సూచించారు..బుధవారం,గురువారం మరికొన్ని మున్సిపాల్టీల అధికారులతో జరిగే వర్క్ షాప్ లోనూ మంత్రి నారాయణ పాల్గొనున్నారు. ఈ వర్క్ షాప్ లో మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్,టిడ్కో ఎండీ సునీల్ కుమార్ రెడ్డి,ప్రజారోగ్య విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ ప్రభాకరరావు పాల్గొన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ఆటో డ్రైవర్ల సేవలో మైనారిటీలకు రూ.41.37 కోట్లు లబ్ది

- కూటమి ప్రభుత్వంలో 27,580 మందికి లబ్ది ● ఇచ్చిన హామీలను నెరవేర్చడమే "కూటమి" లక్ష్యం ● రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకంలో భాగంగా మైనారిటీల వర్గాలకు చెందిన డ్రైవర్లకు రూ.41.37 కోట్లు లబ్ధి చేకూరిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మంగళవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం అమలు లో 27,580 మంది లబ్ధిదారులకు రూ.15,000 ప్రకారం వారి వారి అకౌంట్లకు ప్రభుత్వం నేరుగా జమ చేయడం జరిగిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వ హాయంలో మైనారిటీ వర్గాలకు చెందిన డ్రైవర్లకు ఒక్కొక్కరికి కేవలం రూ.10,000 ప్రకారం 24,393 మందికి రూ.24.39 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన నేపథ్యంలో ఏర్పడిన ఇబ్బందుల నుండి తప్పించేందుకు అర్హులైన ఆటో, తదితర డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం "ఆటో డ్రైవర్ల సేవలో " పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 3977 మందికి, బీసీ కార్పొరేషన్ ద్వారా (బి.సి ఈ ముస్లింలకు)22,975 మందికి, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 628 మంది మైనారిటీలకు "ఆటో డ్రైవర్ల సేవలో" పథకంలో భాగంగా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం కంటే 70 శాతం మొత్తం అధికంగా కూటమి ప్రభుత్వం చెల్లించినట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమ కార్యక్రమాలు,పథకాలను అమలు చేస్తున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.



# కల్తీ మద్యానికి కర్త, కర్మ, క్రియ అంతా జగనే

- రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాల అమలు ● 2.42 కోట్ల మంది మహిళల కోసం స్త్రీ శక్తి పథకం
- 10 కోట్ల మంది మహిళలు ఉచిత బస్ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు ● రాబోయే రోజుల్లో మరిన్న పథకాలు
- మాజీ మంత్రి, ఏపీ డబ్ల్యూసీఎఫ్‌సీ ఛైర్మన్ పీతల సుజాత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మాజీ మంత్రి, ఏపీ డబ్ల్యూసీఎఫ్‌సీ ఛైర్మన్ పీతల సుజాత తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోంది. 2.42 కోట్ల మంది మహిళల కోసం స్త్రీ శక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది. ఇప్పటివరకు 10 కోట్ల మంది మహిళలు, విద్యార్థినులు ఉచిత బస్సులో ప్రయాణించారు. ఇప్పటివరకు రూ.400 కోట్లకుపైగా వారికి ఆదా అయింది. ప్రతి ఇంటికి స్త్రీ శక్తి పథకం ద్వారా రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు లబ్ధి చేకూరుతుంది.

**4.71 లక్షల మంది ఉద్యోగాలు కల్పించాం :** యువగళం ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో నేటి వరకు 4.71 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం. డీఎస్సీ ద్వారా 16 వేల పోస్టులను భర్తీ చేశాం. పోలీస్ శాఖలో 6100 పోస్టులను భర్తీ చేశాం. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రానికి రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ 15 నెలల పాలనలో వచ్చాయి. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యం గా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. ఉత్తరాంధ్రను ఐటీ సిటీగా, రాయలసీమను సోలార్ హబ్ గా మార్చే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. తల్లికి వందం పథకం జగన్ హయాంలో కేవలం ఇంట్లో ఒక్కరికే అమలు చేశాడు. కానీ కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకం అమలు చేశాం. ఏడాదికి రూ.10 వేల కోట్లు తల్లికి వందనం పథకానికి ఖర్చు చేస్తున్నాం. జగన్ 42 లక్షల మందికే ఇస్తే నేడు 67 లక్షల మందికి తల్లికి వందనం అమలు చేస్తున్నాం. పేద పిల్లలు విద్యకు దూరం కాకూడదు అనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు తల్లికి వందనం అమలు చేస్తున్నారు. మహిళలు వంటింటి కష్టాలను దూరం చేసేందుకు సీఎం చంద్రబాబు దీపం పథకానికి శ్రీకారం చుట్టారు. నేడు దీపం 2 లో భాగంగా రూ.1700 కోట్లు ఖర్చు చేసి రెండు విడతల్లో 2.45 కోట్ల మంది మహిళలకు ఉచిత సిలిండర్లు అందజేశాం. పెన్షన్ పథకాన్ని ప్రారంభించిందే టీడీపీ. అన్న ఎన్టీఆర్ రూ.30 తో మొదలుపెడితే నేడు చంద్రన్న రూ.4 వేలకు తీసుకొచ్చారు. దివ్యాంగులకు రూ.6 వేలు, పూర్తి అనారోగ్యం అయితే రూ.15 వేల చొప్పున పెన్షన్లు అందజేస్తున్నాం. జగన్ తన హయాంలో 6 లక్షల పెన్షన్లు తొలగించాడు. పెన్షన్ రూ.3 వేలు చేస్తానని చెప్పి రూ.250 పెంచి మమ అనిపించాడు. సీఎం చంద్రబాబు కృషి ఫలితంగా జీఎస్టీ స్లాబుల తగ్గింపుతో నేడు ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ప్రతి కుటుంబానికి జీఎస్టీ తగ్గింపు ద్వారా రూ.15 వేలు ఆదా అవుతుంది. జీఎస్టీ స్లాబుల మార్పుతో పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది.

**జగన్ కారణంగానే కల్తీ మద్యం వల్ల అనేక మంది చనిపోయారు**

కల్తీ మద్యంపై విమర్శించే హక్కు వైసీపీకి, జగన్ రెడ్డికి లేదు. కల్తీ మద్యాన్ని పట్టుకున్నదే టీడీపీ ప్రభుత్వం. నిందితుల్లో టీడీపీకి చెందిన వారు ఉన్నారని తెలిసిన వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేశాం. కానీ జగన్ రెడ్డి ఐదేళ్ల పాటు వైసీపీ నేతలు ఎన్ని నేరాలు చేసినా ఒక్కరినీ కూడా సస్పెండ్ చేయలేదు. కల్తీ మద్యాన్ని ప్రోత్సహించి జే బ్రాండ్స్ ను ప్రమోట్ చేసిందే జగన్ రెడ్డి. కల్తీ మద్యానికి కర్త, కర్మ, క్రియ అంత జగన్ రెడ్డినే. జంగారెడ్డిగూడెంలో 27 మంది అన్యాయంగా కల్తీ మద్యం తాగి చనిపోయారు. ఆ కల్తీ మద్యం తయారు చేసింది వైసీపీ వాళ్లు... సీఎంగా ఉన్న జగన్ రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దళిత డ్రైవర్ ను ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేస్తే అతనిపై చర్యలు తీసుకున్నారా జగన్ రెడ్డి. నేరాలు ఘోరాలు చేసిన వైసీపీ నేతలను జగన్ వెనకేసుకొచ్చారు. తప్పు చేశాడని తెలిస్తే వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసే నైజం మా నాయకుడు చంద్రబాబు గారిది. పథకాల అమలుపై దమ్ముంటే ఆధారాలతో రండి మేం కూడా వస్తాం చర్చిద్దాం. ప్రభుత్వంపై అనవసరపు బురద జల్లుతూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇష్టం వచ్చినట్టు ట్రోల్స్ చేస్తే వదిలిపెట్టేది లేదని హెచ్చరిస్తున్నాం. మీ ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏ వర్గం ప్రశాంతంగా లేదు. ప్రజలను పీడించుకు తిన్నారు.

## అంతా ఇంతే!





ఇక సైకిల్‌ను సర్వీసింగ్ చేయిద్దాం సార్ !

చంద్రబాబు డ్రీమ్ ప్రాజెక్టుకు..

# ప్రధాని గ్రీన్ సిగ్నల్!



విజయవాడః : ఏపీకి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది కేంద్రం. ముఖ్యంగా ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీకి అధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ తరచూ ఏపీలో పర్యటిస్తూ కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ వస్తున్నారు. మరోసారి ఈనెల 16న ఏపీలో పర్యటించనున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. అయితే కేవలం శ్రీశైలం ఆలయ సందర్శనే కాకుండా ప్రధాని కర్నూలులో డ్రోన్ సిటీకి శంకుస్థాపన చేస్తారని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అందుకు సంబంధించి ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటనకు సంబంధించి సోమవారం సచివాలయంలో ఆర్టిజిఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు సీఎం చంద్రబాబు. అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.

**కర్నూలులో డ్రోన్ సిటీ**

అమరావతిని డ్రోన్ల హబ్ గా మార్చాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు కర్నూలులో డ్రోన్ల సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. డిసెంబర్లో ఏపీలో భారీ డ్రోన్ షో నిర్వహించాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరగాలని.. ఆ దిశగా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. డ్రోన్ సిటీ అనేది చంద్రబాబు డ్రీమ్ ప్రాజెక్ట్. ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 16న కర్నూలులో పర్యటించనున్నారు. మూడు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. అదే వేదికపై ప్రధాని చేతుల మీదుగా డ్రోన్ సిటీని ప్రారంభించనున్నారు. కాగా ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రోడ్ షో నిర్వహించనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ శ్రీశైలం ఆలయ సందర్శన సందర్భంగా పురావస్తు శాఖ ప్రదర్శన ఏర్పాటు చేయనుంది. ఆలయ సంపద గురించి ప్రధానికి వివరించి ప్రయత్నం చేయనుంది. మరోవైపు భారీ బహిరంగ సభ ఏర్పాటుకు సంబంధించి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు చంద్రబాబు. దాదాపు మూడు లక్షల మందితో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. ఇదే సభలో కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించనున్నారు. ఈ సభ ఏర్పాట్లపై మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు సమీక్షించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ అబద్దాల స్టోరీలను నమ్మేందుకు

# ప్రజలు సిద్ధంగా లేరు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజల కంటే ప్రతిపక్ష హోదా ముఖ్యమని అసెంబ్లీకి రాని పులివెందుల ఎమ్మెల్యేకు జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని – టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. జగన్ రెడ్డి చేష్టలకు గురివింద కూడా సిగ్గుపడుతున్నాయని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో విమర్శించారు... ప్రజలు ఛీ కొట్టిన అబద్దాలు వల్లె వేయడంలో ఏ మాత్రం జగన్ తగ్గడం లేదన్నారు.. కేవలం అబద్దాలు చెప్పడానికే నెలకొకసారి తాడేపల్లి ప్యాలెస్ లో వైసీపీ నేతలతో జగన్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేస్తున్నాడని,..జగన్ రెడ్డి పాలనలో మద్యం తాగిన వారు నరాల వ్యాధి, కిడ్నీ వ్యాధులు, కాలేయం వ్యాధులతో 30వేల మంది పేదలు మరణించారు. అలాగే విషపూరిత మద్యంవల్ల రాష్ట్రవ్యాప్తంగా 35లక్షల మంది ఆరోగ్యాల ధ్వంసమయ్యాయని చెప్పారు. జే బ్రాండ్ల మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్టు చెన్నై, బెంగళూరుతోపాటు అమెరికాలోని ప్రముఖ ల్యాబ్ లు నిర్ధారించింది.. జే బ్రాండ్ మద్యంతో పేదల ప్రజల ప్రాణాలు తీసిన జగన్ అండ్ కో మద్యంపై మాట్లాడటం సిగ్గుచేటు.. కమీషన్లకు కక్కుర్తిపడి నాసిరకం మద్యం మహిళల తాళిబొట్లు తెంచింది మీరు కాదా? గత 5 ఏళ్లు మద్యం పాపుల్లో డిజిటల్ పేమెంట్లు లేకుండా చేసి వేల కోట్లు దోచుకున్నారన్నారు. వైసీపీ హయాంలో రూ. 3,500 కోట్ల కుంభకోణం జరిగినట్టు సిట్ నిర్ధారించింది వాస్తవం కాదా..? జగన్ రెడ్డి మద్యం రేట్లను 150 శాతానికి పైగా పెంచి తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నింపుకున్నాడు. జగన్ రెడ్డి హయాంలో డిజిటల్ పేమెంట్లు లేకుండా 99.38 శాతం లావాదేవీలు క్యాష్ అండ్ క్యారీ మాత్రమే జరిపారు. గత ఐదు సంవత్సరాల పాటు మద్యంలో నాణ్యతను గాలికి వదిలేసి నేడు సిగ్గులేకుండా అబద్దాలు చెబుతున్నాడు.. గతంలో కల్తీ మద్యం కారణంగా జంగారెడ్డి గూడెంలో ఏకంగా 27 మంది ప్రాణాలు కోల్పోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని పూర్తిగా నిషేధించాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఈఎన్ఏని 13 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం. విస్కీ, బ్రాందీ, జిన్, వోడ్కాను 9 రకాలుగా పరీక్షిస్తున్నాం. రమ్ 9 రకాల పరీక్షలు, బీర్ ఏడు రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం. శాంపిల్ పరీక్షలను ముడి సరుకు, బ్లెండ్, బాటిలింగ్ సహా డిపోల్లో కూడా పరీక్షలు చేస్తున్నాం. మద్యం ఏ స్థాయిలో కూడా కల్తీ అయ్యేందుకు ఆస్కారం లేకుండా డిస్టిలరీలు, డిపోలు, మద్యం షాపులు, బార్లలో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, శాంపిళ్లను సేకరించి పరీక్షిస్తున్నాం.

**మెడికల్ కాలేజీలను అడ్డుకుంటున్న జగన్ రెడ్డి**

జగన్ అసమర్థ పాలన వలన రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలకు గ్రహణం పట్టింది. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని.. జగన్ ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను కూటమి ప్రభుత్వంలో పూర్తి చేయడం జరిగింది.

## వైఎస్ జగన్ పర్యటనకు అనుమతి ఇవ్వలేం!



విశాఖపట్నంః విశాఖలో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పర్యటనకు అనుమతి లేదని విశాఖపట్నం సీపీ శంఖబ్రత బాగ్చి చెప్పారు. జగన్ పర్యటన రోజే విశాఖలో మహిళల ప్రపంచకప్ 2025 మ్యాచ్ ఉందని, ఆ మ్యాచ్‌కు ఫాన్స్ భారీగా హాజరయ్యే అవకాశమున్నందున పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. వైసీపీ శ్రేణులు ర్యాలీగా వెళ్తే జాతీయ రహదారి బ్లాక్ అవుతుందని, రోడ్ బ్లాక్ అయితే తమిళనాడులో దళపతి విజయ్ ర్యాలీలో జరిగినట్టు తొక్కిసలాట జరగవచ్చన్నారు. ఆ రోజు చిన్న పొరపాటు జరిగితే నగరానికి చెడ్డ పేరు వస్తుందని, జగన్ పర్యటనకు అనుమతి ఇవ్వలేం అని సీపీ తేల్చి చెప్పారు. 'అక్టోబర్ 9న ఉమ్మడి విశాఖలో వై ఎస్ జగన్ పర్యటన ఉన్నట్లు మాకు సమాచారం ఇచ్చారు. విశాఖ ఎయిర్‌పోర్ట్‌కి 11 గంటలకు చేరుకుంటారు. రోడ్ మార్గంలో మాకవరపాలెం వరకు వెళ్ళే యోచన ఉన్నట్టు చెప్పారు. అదే రోజు మహిళల ప్రపంచకప్ 2025 మ్యాచ్ ఉంది. ఆ రోజు పెద్ద సంఖ్యలో జనాలు మ్యాచ్‌కు వస్తున్నారు. పోలీస్ మొత్తం ఆ బందోబస్తు సేవలు అందిస్తారు. ఆ రోజు చిన్న పొరపాటు జరిగితే నగరానికి చెడ్డ పేరు వస్తుంది. అందుకే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం. విశాఖ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎయిర్‌పోర్ట్ కూడలి నుంచి 11 కిలోమీటర్లు మద్రిపాలెం కూడలి వరకు వైఎస్ జగన్ పర్యటన మార్గం ఉంది. ర్యాలీగా వేల వేల మంది వస్తారు అని సమాచారం ఉంది. జాతీయ రహదారి బ్లాక్ అవుతుంది. తమిళ నాడులో సినీ నటుడు విజయ్ రోడ్ షోకి ఏ విధమైన ఇబ్బంది వచ్చింది అదే పరిస్థితి వస్తుంది. ఈ కారణాలతో జగన్ పర్యటనకు పోలీస్ అనుమతి లేదు. ఈ విషయాన్ని నేరుగా వారికి లేఖలో తెలియజేస్తున్నాం' అని సీపీ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేశారు. 'ఎన్ని అడ్డంకులు సృష్టించినా వైఎస్ జగన్ పర్యటన ఆగదు. పోలీసులను మేం పర్మిషన్ అడగలేదు.. భద్రత కల్పించమని మాత్రమే అడిగాం.



"మీలో మరియు మీరు ఎవరో అందరిలో నమ్మండి. మీలో ఏదైనా అడ్డంకి కంటే గొప్పది ఏదో ఉందని తెలుసుకోండి." క్రిస్టియన్ డి. లార్సన్



"విజయం మీరు అప్పుడప్పుడు చేసే దాని నుండి రాదు. మీరు స్థిరంగా చేసే దాని నుండి వస్తుంది." - మేరీ ఫోర్లియో



"మీ ప్రస్తుత పరిస్థితులు మీరు ఎక్కడికి వెళ్లవచ్చో నిర్ణయించవు;అవి మీరు ఎక్కడ ప్రారంభించాలో నిర్ణయిస్తాయి." - నిడో క్యూబిన్

# రాష్ట్రం నుంచి బాయికాట్ చేయాలి

● డా.బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిందే వైసీపీ ● రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు తాడేపల్లి ప్యాలెస్ వ్యూహం ● విగ్రహాన్ని కూల్చడమంటే దళితులను అవమానించడమే ● పోలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి భారత రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి... శాంతి భద్రతలకు విఘాతం కల్పించి కుట్ర చేసిన వైసీపీని రాష్ట్రం నుంచి బాయికాట్ చేయాలి. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చే పెద్దల డైరెక్షన్ తోనే వైసీపీ నేతలు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారు. డా.బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి ప్రభుత్వం మీద బురద జల్లడానికి ప్రయత్నించిన వైసీపీ నీచ సంస్కృతిని ప్రజా సంఘాలు, కుల సంఘాలు ముక్తకంఠంతో ఖండించాలి. కృతజ్ఞత తప్ప మానవత్వం తెలియని నేతలు తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని నాశనం చేసిన నరరూప రాక్షసుల్లా వ్యవహరిస్తున్న వైసీపీ నేతలను సభ్యసమాజం నుంచి వెలివేయాలి. రాజ్యాంగం అన్నా, ప్రజాస్వామ్యం అన్నా లెక్కే చేయని క్రూర స్వభావం ఉన్న జగన్ రెడ్డి.. రాష్ట్రంలో ఉండటానికి అర్హుడు కాడు. చిత్తూరు జిల్లా వెదురుకుప్పంలో డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం దళితుల మనోభావాలపై దాడి చేయడమే. ఇది దళితులను అవమానించడమే. విగ్రహ ధ్వంసం కేసులో వైసీపీ నేతలు గోవిందయ్య, ఇతరులు స్వయంగా పట్టుబడి జైలుకు వెళ్లినా జగన్ రెడ్డి మౌనంగా ఉండటం దేనికి సంకేతం. దళితులంటే జగన్ కి ఎందుకు అంత చిన్న చూపు. విగ్రహాలు పగలగొట్టడం, తగలబెట్టడం, రాష్ట్రంలో అశాంతిని రేకెత్తించేలా కుట్రలు చేయడం వైసీపీ నీచ రాజకీయ పేటెంట్. ఐదేళ్ల పాలనలో చెప్పుకోవడానికి చేసిన ఒక్క మంచి పని లేదు. ప్రజలు ఛీ కొట్టి తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొబెట్టినా బుద్ధి మారని జగన్.. సమాజంలో అశాంతిని రేకెత్తించేలా కుట్రలు పన్నుతున్నాడు. దళితులంటే జగన్ కు గిట్టదు. సొంత పార్టీలో దళిత ఎమ్మెల్యేలు చెప్పులు లేకుండా జగన్ నివాసంలోకి రావాలి. కరోనా సమయంలో మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్ ను హత్య చేశారు. దళితుడైన డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య చేసి డోర్ డెలివరీ చేశారు. దళితుడైన సింగయ్యపై జగన్ రెడ్డినే స్వయంగా కారు ఎక్కించి తొక్కించి చంపేశారు. ఇన్ని కుట్రలు దళితులపై ఎందుకు?. ఇంకా ఎంత కాలం దళితుల పేరు చెప్పి కుట్ర రాజకీయాలు చేస్తావ్? ఐదేళ్ల వైసీపీ పాలనలో దళితులు మనశాంతిగా ఒక్కరోజు గడపలేదు. ఏ రోజు ఏ కేసు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తారో తెలియక భయపడ్డారు. వైసీపీ హయాంలో 56 వేల మంది దళితులపై దాడులు, 192 మందిని హత్య చేశారని స్వయంగా రాజ్యసభలో కేంద్రం వెల్లడించింది. జగన్ రెడ్డి పాలనంతా దళితులపై దాడులు, విధ్వంసాలే జరిగాయి. కూటమి ప్రభుత్వంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవనం సాగిస్తుంటే.. అశాంతిని రేకెత్తించే విధంగా జగన్ కుట్రలకు తెరలేపుతున్నాడు. ప్రజలు ఇది గమనించాలి. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని విధ్వంసాలు చేయాలని ప్రయత్నించినా తిప్పికొడతాం. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు మానుకొని హుందా రాజకీయాలు చేయాలని జగన్ రెడ్డికి హితవు పలుకుతున్నాను

## ఆర్సీఎం రూపాంతరణ యాత్రకి విశేష స్పందన



నెల్లూరు:- ఆర్సీఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగే రూపాంతరణ యాత్ర 2025 లో భాగంగా అక్టోబర్ 7న ఆంధ్రప్రదేశ్ నెల్లూరులో జరిగిన రూపాంతరణ యాత్ర విజయవంతంగా ముగిసినట్లు ఆర్ సీఎం మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ ఛబ్రా తెలిపారు. ఇక్కడ కమ్యూనిటీ సభ్యులు మరియు సహాయక కొనుగోలుదారుల ఉత్సాహభరితమైన వాతావరణం లో పాల్గొన్నారన్నారు. ఆర్సీఎం ప్రస్తుతం దేశవ్యాప్తంగా 20 లక్షలకు పైగా చురుకైన సహాయక కొనుగోలుదారులు ఉన్నారని, మరియు రాబోయే సంవత్సరాల్లో ఈ సంఖ్యను పెంచే ప్రణాళికలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్లో సంస్థ విస్తరించుకునే నెల్లూర్ చక్కటి, తగిన ధరకు అందుబాటులో ఉండే ఉత్పత్తులపై పెరుగుతున్న డిమాండ్ మరియు స్వీయ ఆధారితత్వం కోసం స్థిరమైన అవకాశాలను సృష్టించే వేదికగా ఆర్ సీ ఎం పై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా, ఆర్సీఎం నెల్లూరు మరియు ఆంధ్రప్రదేశ్లో విభిన్న సమాజాల ప్రజలను శక్తివంతం చేయడంపై దృష్టి పెట్టిందని, మహిళలు, యువత, అన్ని వయసుల మరియు వర్గాల ఆశావహ వ్యాపారులకి సమాన అవకాశాలు సృష్టించడం ద్వారా ఆర్సీఎం జీవనాధారాలను బలపరచాలని, అభివృద్ధి ప్రయోజనాలు విస్తృతంగా పంచుకోవాలని లక్ష్యం పెట్టుకుందన్నారు.ఆర్సీఎం 25వ వార్షికోత్సవ వేడుకల భాగంగా జరిగిన యాత్ర 100 రోజులు కొనసాగుతుందని, 17,000 కిలోమీటర్ల దూరం, 75 నగరాలు మరియు 25 ప్రధాన కార్యక్రమాలను కవర్ చేస్తున్నదని చెప్పారు. నెల్లూరుకు జరిగిన యాత్రలో ఆర్సీఎం యొక్క ముఖ్య స్తంభాలు అయిన స్వస్థ (ఆరోగ్యం), సేవ (సేవాభావం), మరియు సంస్కారం (మూల్యాలు) పునస్సమీక్షించబడ్డాయని, ఆర్సీఎం వ్యవస్థ ద్వారా తమ జీవితాలను మార్చుకొందించిన మహిళ సాధకులు, యువ నాయకులు మరియు సమాజంలో మార్పు తీసుకువచ్చిన వ్యక్తుల ప్రేరణాత్మక ప్రయాణాలు ఈయాత్రతో వెలుగులోకి తీసుకొపోతున్నట్లు చెప్పారు. నగరంలో యాత్ర ముగిసినప్పుడు, ఆర్సీఎం ఇప్పటికే ఉన్న సహాయక కొనుగోలుదారులతో తమ బంధాన్ని మరింత బలపరచడంతో పాటు, పెరుగుతున్న నెల్లూరులో కొత్త సభ్యులను కూడా ఆహ్వానించిందని,నెల్లూరు ప్రజలు యాత్రను అపార ఉత్సాహంతో స్వాగతించారని, వందలాది మంది గ్రాండ్ వేడుకల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ఆర్సీఎం ప్రాంగణంలో ప్రారంభమైంది, ఆర్సీఎం ప్రధాన సూత్రాలు మరియు లక్ష్యాలను తెలియజేసింది. తరువాత శారీరక ఫిట్నెస్ ప్రోత్సహించడానికి యోగా సెషన్ నిర్వహించబడిందన్నారు. ఇటీవల విడుదలైన "మనసు వాచ కర్మణ – ఒక కర్మయోగి జీవనీ", ఆర్సీఎం స్థాపకుడు తిలోక్చంద్ ఛబ్రా జీవితం ఆధారంగా రాసిన పుస్తకం, ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిందన్నారు.

# జగన్ వద్ద డబ్బు డంపు

● రూ.3500 కోట్ల స్కామ్ ● కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీశాడు ● నాణ్యతలేని జే బ్రాండ్స్‌తో నిలువుదోపిడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై తెలుగుదేశం ఎమ్మెల్యే, పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కాంపై విమర్శలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు సోమిరెడ్డి. 'ఏంది జగనన్నా..మీ నోటి వెంట నీతిసూక్తులా' అని ఎద్దేవా చేశారు. దెయ్యాలు వేదాలు వల్లించడం.. జగన్ కల్తీ లిక్కర్ గురించి మాట్లాడటం నూటికి నూరుశాతం ఒక్కటేనని సెటైర్లు గుప్పించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రూ.3500 కోట్ల స్కామ్‌తో ప్రజల ప్రాణాలతో ఆడుకుంది జగన్ ప్రభుత్వం కాదా అని ఫైర్ అయ్యారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.

**నాణ్యత లేని జే బ్రాండ్స్‌తో..**

జగన్ తన అక్రమార్జన కోసం నాణ్యత లేని జే బ్రాండ్స్‌తో వేలమంది ప్రాణాలు తీసి.. లక్షల మంది ఆరోగ్యాన్ని దెబ్బతీశారని ధ్వజమెత్తారు. అనేక కుటుంబాలను ఆర్థికంగా నాశనం చేసిన జగన్ రెడ్డి.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని తన లిక్కర్ పాలసీని సమర్థించుకుంటారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రపంచ రాజకీయ చరిత్రలో జగన్‌లా ఇంత పచ్చి అబద్ధాలు ఆడే మరొక నాయకుడు ఉండరు... ఉండబోరని ఎద్దేవా చేశారు. క్యాష్ అండ్ క్యారీ సిస్టమ్‌తో జే బ్రాండ్ మద్యమే తాగాలనే కండీషన్ పెట్టి, వేల మంది ప్రాణాలను తీశారని మండిపడ్డారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.

**వేలకోట్ల నోట్లకట్టలతో డంపు..**

జే బ్రాండ్ మద్యం తాగిన లక్షలాది మంది నరకయాతన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం తయారీ, సరఫరా, అమ్మకం ఇలా అన్ని విభాగాలను జగన్ తన చేతిలో పెట్టుకున్నారని ఆక్షేపించారు. వేలకోట్ల నోట్లకట్టలతో డంపు పెట్టుకున్న జగన్.. ఇప్పుడు మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందని విమర్శించారు. నకిలీ మద్యం సమాచారం అందగానే దాడులు చేసింది, అరెస్టులు చేసింది తమ ప్రభుత్వమేనని ఉద్ఘాటించారు. మద్యం స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులని సస్పెండ్ చేసింది కూడా కూటమి ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. ఇదీ చట్టంపై, ప్రజల ఆరోగ్యంపై తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని నొక్కిచెప్పారు. మద్యం విధానంలో ఒక పారదర్శకత తేవడమే కాకుండా ప్రజలు కోరుకున్న మద్యం తాగే స్వేచ్ఛ, డిజిటల్ చెల్లింపులు ఎక్కడైనా తప్పు జరిగితే వెంటనే చర్యలు తీసుకోవడం కూటమి ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. నిత్యం నేరగాళ్లకు కొమ్ముకాస్తూ ఐదేళ్ల అరాచకాలకు పాల్పడిన జగన్.. ఎన్ని జన్మలెత్తినా పాపాలను కడుక్కోలేరని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సెటైర్లు గుప్పించారు.

పవన్ కల్యాణ్ సూచన మేరకు

## ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ



కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు, ఈ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో పలువురు కీలక అధికారులు సభ్యులుగా వ్యవహరించనున్నారు. పరిశ్రమల శాఖ, మత్స్యశాఖ కమిషనర్లతో పాటు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఇందులో ఉంటారు. స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కోసం, మత్స్యకార వర్గం నుంచి జిల్లా కలెక్టర్ నామినేట్ చేసే ప్రతినిధులకు కూడా ఈ కమిటీలో స్థానం కల్పించారు. ఉప్పాడ మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ఈ కమిటీ పనిచేయనుంది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. మత్స్యకారుల సమస్యలపై తాను చేసిన సూచనకు తక్షణమే స్పందించి కమిటీ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలకు త్వరలోనే ఒక పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హాస్టళ్లు బాగుచేయండి: షర్మిల

● కురుపాం ఘటన నేపథ్యంలో వైఎస్ షర్మిల విమర్శలు ● సుదూర లక్ష్యాల కన్నా, హాస్టళ్ల తక్షణ సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు ● 'స్వర్ణాంధ్ర హాస్టల్స్ విజన్ 2027' ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్ ● రెండేళ్లలో వసతులు కల్పించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరిక ● కురుపాం లాంటి ఘటనలు పునరావృతం కాకుండా కమిటీ వేయాలని విజ్ఞప్తి



కురుపాంలోని గిరిజన గురుకులంలో ఇద్దరు విద్యార్థినులు మృతి చెందిన ఘటనప నేపథ్యంలో... కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. 22 ఏళ్ల తర్వాత రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో చెప్పడం కన్నా, ప్రస్తుతం సంక్షేమ హాస్టళ్లలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులపై తక్షణం దృష్టి సారించాలని ఆమె ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, "ఇప్పుడు చదువుకుంటున్న విద్యార్థులకు 2047 విజన్తో ఏం ప్రయోజనం? వారి సమస్యలు పరిష్కరించకుండా సుదూర భవిష్యత్తు గురించి మాట్లాడటం సరికాదు" అని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే 'స్వర్ణాంధ్ర హాస్టల్స్ విజన్ 2027'ను ప్రకటించి, రాబోయే రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులను యుద్ధప్రాతిపదికన మెరుగుపరచాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా హాస్టళ్లలో పరిస్థితులను చక్కదిద్దకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని షర్మిల హెచ్చరించారు. ఈ ఆందోళనలో భాగంగా తాము అన్ని సంక్షేమ హాస్టళ్లను సందర్శించి, అక్కడి విద్యార్థులతో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తామని స్పష్టం అని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే 'స్వర్ణాంధ్ర హాస్టల్స్ విజన్ 2027'ను ప్రకటించి, రాబోయే రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులను యుద్ధప్రాతిపదికన మెరుగుపరచాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా హాస్టళ్లలో పరిస్థితులను చక్కదిద్దకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని షర్మిల హెచ్చరించారు. ఈ ఆందోళనలో భాగంగా తాము అన్ని సంక్షేమ హాస్టళ్లను సందర్శించి, అక్కడి విద్యార్థులతో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కురుపాంలో జరిగినటువంటి భాధాకర ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చేశారు. కురుపాంలో జరిగినటువంటి భాధాకర ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసేందుకు, హాస్టళ్లపై నిరంతర పర్యవేక్షణ కోసం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల విజ్ఞప్తి చేశారు.

## ఇంద్రకీలాద్రిపై రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం

● అమ్మవారి హుండీ ఆదాయం 10.30 కోట్లు
● 2024 దసరా నవరాత్రులలో 9.32 కోట్లు



విజయవాడ : ఇంద్రకీలాద్రిపై అమ్మవారి 2025 దసరా ఉత్సవాలు ముగిసిన విషయం తెలిసిందే. తాజాగా నిర్వహించిన హుండీ లెక్కింపులో రికార్డు స్థాయిలో ఆదాయం నమోదైంది. దసరా నవరాత్రుల 11 రోజుల హుండీ లెక్కింపు పూర్తవగా.. ఈసారి అమ్మవారి హుండీ ఆదాయం 10.30 కోట్లను దాటింది. గత సంవత్సరం 2024 దసరా నవరాత్రులలో 9.32 కోట్లు వస్తే.. ఈసారి దాదాపు ఒక కోటి రూపాయల పెరుగుదల నమోదైంది. ఇంద్రకీలాద్రిపై రెండు రోజుల పాటు ఆలయ అధికారులు హుండీ లెక్కింపు నిర్వహించారు. అధికారులు మొత్తం 106 సంచులు, 480 హుండీలు తెరచి లెక్కించారు. మొదటి రోజు 3.57 కోట్లు, రెండవ రోజు 6.73 కోట్లు లెక్కయ్యాయి. అదనంగా 387 గ్రాముల బంగారం, 19 కేజీల 450 గ్రాముల వెండి, అలాగే పలు దేశాల విదేశీ కరెన్సీ కూడా హుండీలో కనిపించాయి. భక్తుల విరాళాలతో అమ్మవారి హుండీ ఆదాయం ఈసారి రికార్డు స్థాయికి చేరుకుంది.

## అక్టోబరు 20న శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం



తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా డపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ ఆభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

## డిజిటల్ పంటల సర్వే ఈ నెల 25 తేదీలోపు పూర్తి చేయాలి బుడితి రాజశేఖర్

● నోటిఫైడ్ పంటలకు ఈ కేవైసినమోదు నుండి మినహాయింపు
● 100 శాతం లాండ్ పార్సిల్స్‌ను నమోదు చేయాల్సిందే




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి వ్యవసాయ ప్రత్యేక కార్యదర్శి బుడితి రాజశేఖర్ మండల స్థాయి వ్యవసాయ,ఉద్యాన ,ప్లానింగ్ ,గణాంక శాఖ అధికారులతో లిఈ పంటలి పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశములో రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు, సంచాలకులు కె శ్రీనివాస రావు, ,రాష్ట్ర నిక్ శాస్త్రవేత్త,జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు .మన రాష్ట్రంలో గత ఎనిమిది సంవత్సరాల నుండి పంటల నమోదు ను చేయబడుతున్న లిఈ పంటలి విధానాన్ని , కేంద్ర ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుని ,ఈ సంవత్సరం ఖరీఫ్ నుంచి డిజిటల్ పంటల సర్వే విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయటం మన రాష్ట్ర ప్రభుత్వమునకు గర్వకారణం అని తెలుపుతూ ,అన్ని రాష్ట్రాలు వారి దృష్టిని మన రాష్ట్ర ఈ పంట నమోదు పురోగతి వైపు కేంద్రీకరించి ఉన్నారు కాబట్టి ఈ క్రాప్ ప్రాధాన్యతను గుర్తించి గడువులోపు సమాచారమును సేకరించాలని రాజశేఖర్ కోరారు.రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు మాట్లాడుతూ నోటిఫైడ్ పంటలకు కూడా లిఈకే వైసి నుండి మినహాయింపు ఇచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు . గడువు 25 తేదీ లోపు సర్వే ముగించాలి కాబట్టి ,మిగిలిన భూ కమతాలను గుర్తించి ,రోజుకు ప్రతి మండల , ఆర్ఎస్ కె పరిధిలో ఎంత మేర ల్యాండ్ పార్సిల్ భూ కమతాలను నమోదు చెయ్యాలో ఒక అంచనాకు వచ్చి, లక్ష్యం ను పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు సిబ్బంది ఏ మేర అవసరమో బేరీజు చేసుకుని కలెక్టరు ల ద్వారా గ్రామ సచివాలయం సిబ్బందిని నియమించుకుని వేగం పెంచేలా ప్రణాళిక చేయాలని ఆదేశించారు.చివరి ఎకరం వరకు ,వాస్తవ సాగు దారులను గుర్తించాలని ,పంటల సర్వే నాణ్యతను ,ఖచ్చితత్వాన్ని పున పరిశీలించడానికి 5 శాతం సూపర్ చెక్ చేపట్టడం జరుగుతుందని డిల్లీ రావు తెలిపారు .ప్రతి ల్యాండ్ పార్సిల్ భూ కమతాల ను నమోదు చేసినందుకు పది రూపాయల ప్రోత్సాహకం ను గ్రామస్థాయి సహాయకులకు ఇస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రంలో పెన్షన్లు కోల్పోయిన వారికి మరో అవకాశం..!

● అర్హులను గుర్తించి త్వరలో పెన్షన్ ● తొలగించిన జాబితాను పరిశీలిస్తున్న అధికారులు ● కూటమి నేతలకు అర్హుల విన్నపం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది ఏపీలో ఈ ఏడాది కూటమి సర్కార్ పెన్షన్ల లబ్దిదారుల జాబితాల్ని ప్రక్షాళన చేసింది. ఇందులో భారీ సంఖ్యలో అనర్హుల్ని తొలగించింది. అయితే వీరిలో పలువురు అర్హులు కూడా ఉన్నట్లు ప్రజాప్రతినిధులు తిరిగి ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో వారికి మరో అవకాశం ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా గతంలో తొలగించిన రెండు రకాల పెన్షన్ల లబ్దిదారుల్ని మరోసారి పరిశీలించి అర్హులు ఉంటే పింఛన్ సొమ్ము అందించేందుకు సిద్దమవుతోంది. రాష్ట్రంలో ఈ ఏడాది జనవరి నెలలో ఆరోగ్య, దివ్యాంగుల పెన్షన్ల పరిశీలన చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు ఇచ్చింది. వీటి ప్రకారం ప్రభుత్వ ఆస్పత్రుల్లో జనవరి 6వ తేదీ నుంచి లబ్దిదారుల్ని పరిశీలించారు. ఇందులో 23352 ఆరోగ్య పెన్షన్లతో పాటు 5.22 లక్షల దివ్యాంగుల పెన్షన్లను పునఃపరిశీలించారు. ఇందులో అనర్హులుగా తేలిన వారికి నోటీసులు కూడా పంపారు. అలాగే వీరిలో అర్హులు ఉంటే అప్పీలు చేసుకునేందుకు కూడా అవకాశం కల్పించారు. ఇప్పుడు వీరిలో అర్హుల గుర్తింపు కోసం ప్రభుత్వం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు మార్గదర్శకాలు జారీ చేసింది. వీటి ప్రకారం గతంలో తొలగింపుకు గురైన ఆరోగ్య, దివ్యాంగ పెన్షన్ లబ్దిదారులు తిరిగి అప్పీలు చేసుకుని ఉంటే వారికి సచివాలయాల వారీగా పరిశీలన కోసం తేదీలు కేటాయించాలని ప్రభుత్వం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించింది. జిల్లాల్లో డీసీహెచ్ఎస్, మెడికల్ సూపరింటెండెంట్ల సహకారంతో పెన్షన్ దారుల్ని ఆయా ఆస్పత్రులకు మ్యాప్ చేయాల్సి ఉంటుంది. వీరు ఏయే తేదీల్లో ఆస్పత్రులకు వెళ్లాలో తేదీలు ఖరారు చేయాలి. ఈ సమాచారం సచివాలయకు ఇవ్వాలి. దీని ప్రకారం పంచాయతీ కార్యదర్శులు, వార్డు అడ్మిన్ కార్యదర్శులు అప్పీల్ చేసుకున్న లబ్దిదారులకు పెన్షన్ల పరిశీలన కోసం తేదీలు కేటాయిస్తారు. ఇందులో ఎవరైనా పెన్షన్ల పరిశీలనకు ఇచ్చే నోటీసు తీసుకోకున్నా, పరిశీలనకు రాకపోయినా వారి పెన్షన్ పెండింగ్ లో ఉంచుతారు. ఇప్పటికే ఈ మేరకు నోటీసుల పంపిణీ ప్రారంభం కాగా.. 8 నుంచి సచివాలయాల్లో పరిశీలన ప్రారంభమవుతుంది. బుధ, గురు, శుక్రవారాల్లో మాత్రమే సచివాలయాల్లో ఈ పెన్షన్ల పరిశీలన చేస్తారు. ఆరోగ్య పెన్షనర్లు మాత్రం ఆస్పత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ పరిశీలన పూర్తయ్యాక అర్హుల జాబితా ఇచ్చి పెన్షన్లు ఖరారు చేస్తారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం

వాల్మికి సేవలను కొనియాడిన నేతలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేడు వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి, ఏపీ ఉమెన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, ఏపీ స్టేట్ బిల్డింగ్, అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు, శ్రీశైలం ఆలయ బోర్డు మెంబర్ ఏవీ రమణ, నేతలు పర్చూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి, ఏపీ ఉమెన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, ఏపీ స్టేట్ బిల్డింగ్, అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు, శ్రీశైలం ఆలయ బోర్డు మెంబర్ ఏవీ రమణ,టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేడు వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి, ఏపీ ఉమెన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, ఏపీ స్టేట్ బిల్డింగ్, నేతలు పర్చూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి ఆయన సేవలను కొనియాడారు.

## మంచు మోహన్ బాబుకు బిగ్ షాక్

మోహన్ బాబు యూనివర్సిటీకి ఉన్నత విద్యా కమిషన్ భారీ జరిమానా



అమరావతి : తిరుపతిలోని నటుడు మంచు మోహన్ బాబు యూనివర్సిటీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా కమిషన్ భారీ జరిమానా విధించింది. గత మూడేళ్ల నుంచి విద్యార్థుల నుంచి ఫీజుల రూపేణా రూ.26 కోట్లు అదనంగా వసూలు చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో మోహన్ బాబు యూనివర్సిటీపై విచారణ జరిపింది ఉన్నత విద్యా కమిషన్. విచారణ జరిపి నిజమేనని నిర్ధారించింది. అనంతరం మోహన్ బాబు యూనివర్సిటీకి రూ.15 లక్షల జరిమానా విధించింది ఉన్నత విద్యా కమిషన్. విద్యార్థుల నుంచి అదనంగా వసూలు చేసిన రూ.26 కోట్ల రూపాయలను 15 రోజుల్లో చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది.

## వచ్చే ఏడాది 8 ఐపీఎస్ అధికారుల రిటైర్మెంట్

అందులో ఇద్దరు సస్పెన్షన్ లోనే




అమరావతి : ఏపీలో వచ్చే ఏడాది రిటైర్ కాబోయే ఐపీఎస్ అధికారుల లిస్టును రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం 8 మంది సీనియర్ ఐపీఎస్ అధికారులు ఉద్యోగ విరమణ చేయనుండగా, అందులో ఇద్దరు ప్రస్తుతం సస్పెన్షన్ లో ఉన్నారు. వీరు రిటైర్ కావడానికి ఇంకా 8 నుంచి 10 నెలల సమయం ఉండగా, ఈ లోగా వారిపై సస్పెన్షన్ తొలగించే అవకాశం ఉందా? లేదా? అన్నదే ప్రధాన చర్చగా మారింది. అదేవిధంగా రిటైర్ కాబోతున్న సీనియర్ ఐపీఎస్ ల్లో కొందరు అప్రధాన్య పోస్టుల్లో ఉండటంపై చర్చ జరుగుతోంది.

? వచ్చే ఏడాది రిటైర్ అవ్వనున్న ఐపీఎస్ ల్లో మాజీ డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డితోపాటు ఏపీపీఎస్సీ అక్రమాల కేసులో అరెస్టు అయిన పీఎస్ఆర్ ఆంజనేయులు, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పీవీ సునీల్ కుమార్ ఉన్నారు. ఈ ముగ్గురిలో ఇద్దరిని ప్రభుత్వం ఏడాదికిపైగా పక్కన పెట్టింది. ఎన్నికల సమయంలోనే కేవీ రాజేంద్రనాథ్ రెడ్డిని డీజీపీగా తప్పించి లూప్ లైన్ కి పంపగా, పీఎస్ఆర్ ఆంజనేయులు, పీవీ సునీల్ కుమార్ కూటమి అధికారంలోకి వచ్చిన నుంచి ఏ పోస్టింగు లేక ఖాళీగా ఉంటున్నారు. తొలుత ఈ ఇద్దరిని వీఆర్ లో పెట్టిన ప్రభుత్వం తర్వాత అవినీతి ఆరోపణలు, విధి నిర్వహణలో నిబంధనలు అతిక్రమణ వంటి అభియోగాలతో సస్పెన్షన్ విధించింది.

అదేవిధంగా మొత్తం 8 మంది రిటైర్ అవుతుండగా, వీరిలో రాజేంద్రనాథ్ రెడ్డి తప్ప మిగతా ఎవరూ డీజీపీ కాలేకపోవడం కూడా చర్చనీయాంశంగా మారింది. రిటైర్ అవ్వనున్న వారిలో అంజనీకుమార్, మాదిరెడ్డి ప్రతాప్, ఎన్.బాలసుబ్రహ్మణ్యం, జి.పాలరాజు, కేఎస్ఎస్వి సుబ్బారెడ్డి పేర్లు ఉన్నాయి. వీరిలో అంజనీకుమార్ వచ్చే ఏడాది జనవరిలోనే రిటైర్ కానున్నారు. ఈయనతోపాటు పాలరాజు సైతం అదేనెలలో ఉద్యోగ విరమణ చేయనున్నారు. అదేవిధంగా సుబ్బారెడ్డి మార్చిలోను రాజేంద్రనాథ్ రెడ్డి ఏప్రిల్ లోనూ రిటైర్ అవుతారు. సునీల్ కుమార్, మాదిరెడ్డి ప్రతాప్ జూన్, పీఎస్ఆర్ ఆగస్టులో ఉద్యోగ విరమణ చేస్తారు. ఇక రిటైర్ అవుతున్న వారిలో అంజన్ కుమార్, మాదిరెడ్డి ప్రతాప్, పీవీ సునీల్ కుమార్, పీఎస్ఆర్ ఆంజనేయులు డీజీ ర్యాంకు ఉన్నవారు. వీరు నలుగురికి డీజీపీ అయ్యే అవకాశం ఉన్నప్పటికీ వివిధ కారణాల వల్ల చాన్స్ దక్కలేదు. ప్రధానంగా వీరు డీజీపీ అయ్యే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మారడంతో చాన్స్ కోల్పోవడమే కాకుండా కెరీర్ చివరి మజిలీలో ఇబ్బందుల్లో పడినట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## న్యాయ స్వాతంత్ర్యంపై దాడి!

భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సోమవారం నాడు చోటుచేసుకున్న సంఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్పై బహిరంగ కోర్టు గదిలో ఒక న్యాయవాది షూ విసిరేందుకు ప్రయత్నించడం న్యాయవ్యవస్థ చరిత్రలోనే ఒక అసాధారణ, ఆందోళనకర ఘటనగా మారింది. కోర్ట్ నెం. 1లో విచారణ జరుగుతుండగా, రాకేష్ కిషోర్ అనే న్యాయవాది ఆకస్మికంగా ఈ దాడి యత్నానికి పాల్పడ్డారు. ముఖ్యంగా, ఆయన 'సనాతన ధర్మం' పేరుతో నినాదాలు చేయడం, ఈ చర్య వెనుక కేవలం వ్యక్తిగత ఆగ్రహం కాక, మతపరమైన ఉద్రేకం, రాజకీయ ప్రేరణ ఉన్నాయా అనే తీవ్ర చర్చకు దారి తీసింది. న్యాయస్థానం యొక్క గౌరవం మరియు న్యాయమూర్తుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తిన ఈ ఘటన, న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యం, కోర్టులకు ప్రజల ప్రవేశం వంటి సున్నితమైన అంశాల మధ్య సమతుల్యతపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది. ఈ పరిణామాలు న్యాయ వ్యవస్థ విశ్వసనీయతకు, అలాగే దేశంలోని సామాజిక, మతపరమైన విభేదాలకు అద్దం పడుతున్నాయి.

సోమవారం ఉదయం 11:35 గంటల ప్రాంతంలో ఈ షాకింగ్ ఘటన జరిగింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్‌గవాయ్ మరియు జస్టిస్ కే వినోద్ చంద్రన్ ధర్మాసనం సుప్రీంకోర్టులోని కోర్ట్ నెం. 1లో కేసుల విచారణను ప్రారంభించింది. అంతలోనే, రాకేష్ కిషోర్ అనే న్యాయవాది, 71 సంవత్సరాల వయస్సుడు, ధర్మాసనం వైపు దూసుకొచ్చి, తన కాలికి ఉన్న స్పోర్ట్స్ షూ తీసి సీజేఐ వైపు విసిరేందుకు యత్నించాడు.అయితే, ఆయన షూను విసిరేలోపే, అప్రమత్తమైన భద్రతా సిబ్బంది మరియు కోర్టు సిబ్బంది వెంటనే స్పందించి ఆ లాయర్ను పట్టుకున్నారు. భద్రతా సిబ్బంది అతన్ని బయటకు తీసుకుపోతుండగా, "న్యాయవ్యవస్థలో అవినీతిని మేము సహించం"అని ఆరోపిస్తూ, ముఖ్యంగా "సనాతన ధర్మానికి జరిగేఅవమానాన్ని సహించము" అంటూ గట్టిగా నినాదాలు చేశాడు. ఈ చర్యకు కారణం, ఇటీవల ఖజురహో విష్ణు విగ్రహం పునరుద్ధరణ కేసులో సీజేఐ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో వచ్చిన వక్రీకరణే అని సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్సీబీఏ) పేర్కొంది.

ఈ ఘటన కోర్టు భద్రతా వైఫల్యాన్ని స్పష్టం చేసింది. న్యాయవాది ఐడీ కార్డుతో లేదా తాత్కాలిక ప్రవేశ అనుమతితో ఒక వ్యక్తి అత్యున్నత కోర్టు గదిలోకి ప్రవేశించి, ప్రధాన న్యాయమూర్తిపై దాడికి యత్నించడం భద్రతపై అనేక సందేహాలను లేవనెత్తింది. కోర్టులుబహిరంగ న్యాయం' ఓపెన్ జస్టిస్) సిద్ధాంతాన్ని అనుసరించి ప్రజలకు అందుబాటులో ఉండాలి. కానీ, ఇలాంటి దాడులు జరిగినప్పుడు, కోర్టు భద్రత మరియు ప్రవేశ స్వేచ్ఛ మధ్య సరైన సమతుల్యత ఎక్కడ ఉందనే ప్రశ్న తలెత్తుతోంది. భద్రతా తనిఖీలను మరింత కఠినతరం చేయాలా, లేదా న్యాయవాదులకు ప్రత్యేక తనిఖీ పద్ధతులను పాటించాలా అనే దానిపై చర్చ మొదలైంది. స్వేచ్ఛా న్యాయం అందించాలంటే న్యాయమూర్తి భద్రత కూడా ముఖ్యమని ఈ సంఘటన తేటతెల్లం చేసింది. ఒక పదవిలో ఉన్న ప్రధాన న్యాయమూర్తిపై దాడి యత్నం అనేది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన చర్యగా చూడకూడదు. ఇది భారత న్యాయవ్యవస్థపైనే జరిగిన వ్యవస్థాపరమైన దాడిగా పరిగణించబడింది. న్యాయవ్యవస్థ అనేది రాజ్యాంగానికి అత్యంత కీలకమైన స్తంభం. ఈ దాడి, దేశ ప్రజల్లో న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసం, గౌరవాన్ని కొంతవరకు దెబ్బతీసే అవకాశం ఉంది. అయితే, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు ఈ చర్యను ఏకగ్రీవంగా, తీవ్రంగా ఖండించాయి. ఇలాంటి ఐకమత్యంతో కూడిన స్పందన, న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని, సమగ్రతను కాపాడాలనే నిబద్ధతను బలోపేతం చేసిందనే వాదన కూడా ఉంది.

దాడికి యత్నించిన న్యాయవాది 'సనాతన ధర్మం' పేరును ఉచ్చరించడం, ఈ చర్య వెనుక ఉన్న ప్రేరణ, లక్ష్యాన్ని స్పష్టం చేసింది. ఖజురహో విగ్రహం కేసులో సీజేఐ చేసిన వ్యాఖ్యలను మతం పేరుతో వక్రీకరించి, ఉద్రిక్తత పెంచే రాజకీయ ప్రసంగాల ఫలితమే ఈ దాడి అనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఈ రకమైన రాడికలైజేషన్ ప్రక్రియ, మతపరమైన లేదా రాజకీయపరమైన కథనాలను ఆధారం చేసుకుని హింసాత్మక చర్యలకు పాల్పడే వ్యక్తులను సృష్టిస్తుంది. ఇటువంటి చర్యలకు రాజకీయ, మత నాయకులు మరియు వారి మీడియా ప్రసంగాలు ఎంతవరకు బాధ్యత వహించాలి అనే తీవ్రమైన ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నుండి స్ఫూర్తి పొందిన దళిత నేపథ్యం మరియు బౌద్ధ మతానికి చెందినవారు. ఆయన గతంలో కొన్ని సామాజిక, మతపరమైన అంశాలపై చేసిన వ్యాఖ్యలు ఈ దాడికి, ఆ తర్వాత మీడియా మరియు ప్రజల ప్రతిస్పందనకు కారణమయ్యాయని చెప్పవచ్చు. మతపరమైన ఆరోపణలను ముందుకు తెచ్చి ఒక దళిత నేపథ్య న్యాయమూర్తిపై దాడి చేయడం అనేది, దేశంలోని సామాజిక విభేదాలు (కుల, మత) న్యాయవ్యవస్థపై కూడా తమ ప్రభావాన్ని చూపే ప్రయత్నాన్ని ఈ సంఘటన బహిర్గతం చేసిందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కోణంలో సంఘటనను చూడటం, కేవలం చట్టపరమైన అంశం కాకుండా, సామాజిక న్యాయం కోణం నుండి కూడా పరిశీలించడానికి అవకాశం ఇచ్చింది. ఈ సంఘటనపై న్యాయవాదుల బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) తక్షణమే స్పందించింది. సీజేఐపై దాడికి యత్నించిన రాకేష్ కిషోర్ లైసెన్సును వెంటనే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది కోర్టు ధిక్కారంగా, న్యాయవాదుల వృత్తి నియమావళికి విరుద్ధంగా భావించబడింది. అయితే, నేరపూరిత చర్యలకు సంబంధించి, ఢిల్లీ పోలీసులు కోర్టు నుండి ఎటువంటి అధికారిక ఫిర్యాదు అందకపోవడంతో, ఆ న్యాయవాదిని ప్రాథమిక విచారణ తర్వాత విడుదల చేశారు. ఈ విషయంలో, క్రమశిక్షణా ప్రక్రియ (బీసీఐ సస్పెన్షన్) మరియు నేర విచారణ ప్రక్రియ (పోలీస్ చర్య)ల మధ్య సమన్వయం, స్థిరత్వం ఉందా లేదా అనేది ఇప్పుడు న్యాయ నిపుణుల్లో చర్చనీయాంశమైంది.

ఈ దాడి జరిగినప్పుడు సీజేఐ జస్టిస్ గవాయ్ చూపిన శాంతం, సంయమనం అత్యంత ప్రశంసనీయం. దాడి యత్నం జరుగుతున్నా, ఆయన ప్రశాంతంగా ఉండి, "ఎవరూ దృష్టి మరల్చకండి" అంటూ విచారణను కొనసాగించాల్సిందిగా ఆదేశించారు. అయితే, కోర్టులో జరిగిన ఇటువంటి తీవ్రమైన సంఘటనలను న్యాయమూర్తుల విచక్షణకే వదిలివేయాలా లేదా స్వతంత్ర నేర విచారణ సంస్థలు జోక్యం చేసుకునేలా ఒక వ్యవస్థను రూపొందించాలా అనే చర్చ మొదలైంది. న్యాయమూర్తులు వ్యక్తిగతంగా దాడులపై స్పందించడం కంటే, వ్యవస్థాపరమైన చట్టపరమైన చర్యలను మాత్రమే అనుసరించడం న్యాయం యొక్క నిష్పక్షపాతాన్ని పెంచుతుందనే వాదన ఉంది. ఈ ఘటనపై మీడియాలో కథనాలు ప్రధానంగా ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూనే వచ్చాయి. మొదటి 24 గంటల్లో, ఈ దాడి న్యాయవ్యవస్థపై దాడి అనే కథనం ఆధిపత్యం చెలాయించింది. రాజకీయ పార్టీలన్నీ ఈ చర్యను ఖండిస్తూ ప్రకటనలు విడుదల చేశాయి. దాదాపుగా ఏకాభిప్రాయం వ్యక్తమైనప్పటికీ, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి వంటి కొందరు నాయకులు ఈ దాడి వెనుక మత సంస్థల ఉగ్రవాద భావజాలం ఉందని ఆరోపిస్తూ, ఈ అంశాన్ని రాజకీయాకరించే ప్రయత్నం చేశారు. ఇటువంటి సున్నితమైన అంశాలలో సమగ్రతతో కూడిన కథనాలు ఇవ్వడం మరియు తప్పుడు సమాచారం ప్రచారాన్ని నివారించడం మీడియాకు అత్యవసరం. ప్రపంచంలోని ఇతర దేశాల్లో కూడా కోర్టుల్లో ఇలాంటి దాడులు జరిగాయి. అమెరికా, పాకిస్తాన్ వంటి దేశాలలో న్యాయమూర్తులపై బెదిరింపులు, భౌతిక దాడులు నమోదయ్యాయి. ఈ అంతర్జాతీయ అనుభవాల నుండి నేర్చుకోవలసింది ఏమిటంటే, న్యాయమూర్తులకు ప్రత్యేక రక్షణ వ్యవస్థలు, కోర్టుల లోపల కట్టుదిట్టమైన తనిఖీ వ్యవస్థలు మరియు కోర్టు భద్రతా ఉల్లంఘనలకు కఠినమైన చట్టపరమైన శిక్షలు అమలు చేయడం. న్యాయం అందించడంలో పారదర్శకతను కాపాడుతూనే, న్యాయమూర్తుల భద్రతను పెంచడానికి విదేశాల్లో అనుసరిస్తున్న పద్ధతులను అధ్యయనం చేయాలి.

ప్రజాస్వామ్యంలో న్యాయస్థానాలు బహిరంగంగా ఉండటం చాలా ముఖ్యం. ప్రజలు, న్యాయవాదులు స్వేచ్ఛగా ప్రవేశించే అవకాశం ఉండాలి. అయితే, ఈ సంఘటన ద్వారా స్పష్టమైన విషయం ఏమిటంటే, కొందరు న్యాయమూర్తులు, ముఖ్యంగా సున్నితమైన తీర్పులు ఇచ్చేటప్పుడు, లక్షిత బెదిరింపులను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, కోర్టు ప్రవేశ మార్గాలను పూర్తిగా సైనికీకరించిన భద్రతా వ్యవస్థగా మార్చకుండా, న్యాయవాదులు, కక్షిదారుల కోసం మెరుగైన స్క్రీనింగ్ పద్ధతులు మరియు న్యాయమూర్తులకు పటిష్టమైన వ్యక్తిగత భద్రత కల్పించడంపై దృష్టి పెట్టాలి. ప్రజా ప్రవేశాన్ని తగ్గించకుండానే, ప్రమాదాల స్థాయిని తగ్గించడంపై ఆలోచించాలి. ఈ ఘటన నేపథ్యంలో, న్యాయవ్యవస్థ అనేది సమాజంలో ఆదర్శంగా, స్థిరత్వానికి చిహ్నంగా నిలవాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది. న్యాయమూర్తులు మరియు న్యాయవాదులు ఇద్దరూ, రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య మర్యాదను కాపాడడంలో ముందుండాలి. చట్టాన్ని అమలు చేసేవారే ఇలా హింసాత్మక చర్యలకు పాల్పడటం అత్యంత ప్రజాస్వామ్య వ్యతిరేకమైన మరియు వ్యవస్థపై మచ్చ (కళంకం) వేసే చర్య. న్యాయస్థానంలో జరిగిన ఈ దాడి, కేవలం భద్రతా లోపం మాత్రమే కాక, న్యాయ వృత్తి యొక్క పవిత్రత పట్ల ఉన్న గౌరవం తగ్గిపోతున్న విషయాన్ని సూచిస్తుంది. భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే, న్యాయవ్యవస్థ అత్యంత జాగ్రత్తగా, నిష్పక్షపాతంగా మరియు ధైర్యంగా వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ వ్యవస్థ కేవలం చట్టాలను అమలు చేయడమే కాకుండా, సమాజంలో శాంతి, సమగ్రత మరియు న్యాయానికి నిదర్శనంగా నిలవాలి.

## గుజరాత్ ప్రగతి రథసారథి

# వికాస్ పురుష్ 'నరేంద్ర మోదీ'!

- గుజరాత్ సర్కార్ 'వికాస్ సప్తాహ్' (అభివృద్ధి వారం) ఉత్సవాలు
- మోడీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి 24 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భం
- అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు చేరుతూ లో భాగస్వాములయ్యేలా కార్యక్రమాల రూపకల్పన
- గుజరాత్ రాజకీయాల్లో ఒక తిరుగులేని నాయకుడిగా ఎదిగిన వైనం
- రాష్ట్ర రాజకీయాల నుంచి జాతీయ రాజకీయాలకేసి విశ్వ వ్యాప్తంగా ప్రసిద్ధి కెక్కిన తీరు హర్షణీయం




తేజస్విని
హైదరాబాద్


నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా 2001, అక్టోబర్ 7న ప్రమాణ స్వీకారం చేసి, సరిగ్గా 24 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, గుజరాత్ ప్రభుత్వం 'వికాస్ సప్తాహ్' (అభివృద్ధి వారం) ఉత్సవాలకు సిద్ధమైంది. అక్టోబర్ 7 నుంచి 15 వరకు తొమ్మిది రోజుల పాటు ఈ వేడుకలు రాష్ట్రమంతా అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా, రాష్ట్ర సుపరిపాలనా సంప్రదాయాన్ని, అద్భుతమైన అభివృద్ధి ప్రయాణాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు భారీ కార్యక్రమాలను రూపొందించారు.ప్రభుత్వ అధికార ప్రతినిధి మంత్రి శ్రీ ఋషికేష్ పటేల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈ ఉత్సవాల్లో 10 రాష్ట్ర విభాగాలు పాల్గొంటాయని, ప్రతి రోజు ఒక ప్రత్యేక థీమ్ను పాటిస్తూ మొత్తం 13 కీలక అంశాలపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. యువత, మహిళలు, రైతులు సహా సమాజంలోని అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు చేరేలా, వారు ఈ ప్రయాణంలో భాగస్వాములయ్యేలా కార్యక్రమాలు రూపొందించామని ఆయన స్పష్టం చేశారు. ఈ వికాస్ సప్తాహ్ వేడుకలను ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా, శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి, మంత్రులు, సీనియర్ అధికారులు పాల్గొనే 'భారత్ వికాస్ ప్రతిజ్ఞ' కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. అంతేకాకుండా, 34 జిల్లాల్లోని కలెక్టరేట్ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో కూడా ఈ ప్రతిజ్ఞ చేయనున్నారు. సాధారణ ప్రజలు సైతం %వీఎ.+శీజ% పోర్టల్ ద్వారా ఆన్లైన్లో ప్రతిజ్ఞ చేసేందుకు అవకాశం కల్పించారు.

**నరేంద్ర మోడీ: గుజరీత్ విజయ యాత్ర (2001-2014) :** %భారత రాజకీయాల్లో నరేంద్ర మోడీ ప్రయాణం గుజరాత్లో 2001లో ప్రారంభమైంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రచారక్గా, ఆపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేసిన ఆయన, అనూహ్యంగా గుజరాత్ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టారు. 2014లో భారత ప్రధాని అయ్యే వరకు, ఆయన గుజరాత్లో మూడు వరుస అసెంబ్లీ ఎన్నికల్లో (2002, 2007, 2012) బీజేపీని తిరుగులేని విజయపథంలో నడిపించారు. మోడీ రాజకీయంగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించడం పూర్తిగా ఊహించని పరిణామం. 2001లో, గుజరాత్ రాష్ట్రం భుజ్ భూకంపం అనంతర పరిస్థితుల కారణంగా మరియు వరుస ఉప ఎన్నికల్లో బీజేపీ పరాజయాల కారణంగా తీవ్ర సంక్షోభంలో ఉంది. అప్పటి ముఖ్యమంత్రి కేశుభాయ్ పటేల్ నాయకత్వంపై ప్రజల్లో, పార్టీలో అసంతృప్తి పెరిగింది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి, 2001 అక్టోబర్ 7న బీజేపీ కేంద్ర నాయకత్వం అనూహ్యంగా నరేంద్ర మోడీని గుజరాత్ ముఖ్యమంత్రిగా నియమించింది. ఇది ఆయనకు రాజకీయంగా పెద్ద సవాలుగా మారింది.

ముఖ్యమంత్రిగా మోడీకి ఎదురైన తొలి అతిపెద్ద పరీక్ష 2002 అసెంబ్లీ ఎన్నికలు. ఈ ఎన్నికలకు ముందు జరిగిన గోద్రా రైలు దహనం మరియు అనంతర మత ఘర్షణల కారణంగా రాష్ట్ర రాజకీయ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. ఈ ఎన్నికలు పూర్తిగా భద్రత, స్థిరత్వం, మరియు మతపరమైన అంశాల చుట్టూ తిరిగాయి. బీజేపీ రాష్ట్రంలో హిందూత్వ సిద్ధాంతాన్ని బలంగా ప్రచారం చేసింది. క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా మోడీ నాయకత్వంలో బీజేపీ భారీ విజయాన్ని నమోదు చేసింది. 182 అసెంబ్లీ సీట్లలో 127 సీట్లు గెలుచుకుంది. ఈ విజయం నరేంద్ర మోడీని గుజరాత్ రాజకీయాల్లో ఒక తిరుగులేని నాయకుడిగా నిలబెట్టింది. ప్రజలు, ముఖ్యంగా హిందూ మెజారిటీ ఓటర్లు, సంక్షోభ సమయంలో ఆయన తీసుకున్న కఠిన నిర్ణయాలను సమర్థించారని ఈ ఫలితాలు చూపించాయి.

తన మొదటి టర్మ్ విజయంతో స్థిరపడిన తర్వాత, 2007 ఎన్నికల నాటికి నరేంద్ర మోడీ తన రాజకీయ ప్రణాళికను 'వికాస్' (అభివృద్ధి) చుట్టూ కేంద్రీకరించారు.'వైబ్రంట్ గుజరాత్' వంటి గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్లు, మౌలిక సదుపాయాల కల్పన మరియు పారిశ్రామిక వృద్ధిని ప్రధానంగా ప్రచారం చేశారు. 'అభివృద్ధి పురుషుడు'గా తన ఇమేజ్ను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సమయంలో ఆయన 'గుజరాత్ గర్వం' అనే నినాదాన్ని బలంగా వినిపించారు, దీని ద్వారా గుజరాతీ అస్తిత్వాన్ని, అభివృద్ధిని కలిపి చూపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ తన అధికారాన్ని సునాయాసంగా నిలబెట్టుకుంది, ఇది మోడీ విధానాలకు ప్రజల ఆమోదాన్ని సూచించింది. మొత్తం 182 సీట్లలో 117 సీట్లు దక్కించుకుంది. ఈ విజయంతో, మత రాజకీయాలకు మించి, 'గుజరాత్ మోడల్ ఆఫ్ డెవలప్మెంట్'ను ఆయన దేశ రాజకీయాల్లో బలంగా స్థిరపరిచారు. 2012 ఎన్నికలు నరేంద్ర మోడీకి కేవలం గుజరాత్ ముఖ్యమంత్రిగా మూడోసారి అధికారంలోకి రావడానికి మాత్రమే కాకుండా, జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించ డానికి ఒక వేదికగా పనిచేశాయి. ఈ ఎన్నికల్లో ఆయన ప్రచారంలో గుజరాత్ అభివృద్ధి గురించి చెబుతూనే, కేంద్రంలోని కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు. తనను తాను భారత ప్రధాని అభ్యర్థిగా పరోక్షంగా ప్రజలకు సంకేతాలు పంపారు. స్థానిక, జాతీయ అంశాలను మిళితం చేస్తూ, "మిషన్ 2012: వికసిత్ గుజరాత్ నుండి వికసిత్ భారత్ వైపు" అనే ప్రచా రాన్ని నడిపారు. వరుసగా మూడోసారి కూడా బీజేపీ స్పష్టమైన మెజారిటీని సాధిం చింది. 182 సీట్లలో 115 సీట్లు గెలుచుకుంది. హ్యాట్రిక్ విజయం సాధించడం ద్వారా, గుజరాత్ రాజకీయాలపై తన పట్టును నిరూపించుకున్నారు మరియు 2014 లోక్సభ ఎన్నికలకు ప్రధాని అభ్యర్థిగా బీజేపీలో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకున్నారు. నరేంద్ర మోడీ గుజరాత్లో ముఖ్యమంత్రిగా ఉన్న 12 సంవత్సరాల కాలం, ఆ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక మైలురాయి. మూడు వరుస అసెంబ్లీ ఎన్నికల విజయాలు ఆయన నాయకత్వ పటిమను, కేంద్రీకృత అధికారాన్ని మరియు అభివృద్ధి కేంద్రిత పాలన అనే భావనను రాష్ట్ర ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ఆయన విజయాన్ని సూచిస్తాయి. ఆయన నాయకత్వంలో గుజ రాత్ మెరుగైన మౌలిక సదుపాయాలు, వేగవంతమైన పారిశ్రామికీకరణ మరియు నిలకడైన ఆర్థిక వృద్ధిని సాధించింది. 2014లో ప్రధానమంత్రి పదవిని చేపట్టడా నికి ముందు, ఈ విజయాలు ఆయనకు 'వికాస్ పురుష్' (అభివృద్ధి మనిషి) అనే ఇమేజ్ను ఇచ్చాయి, అది ఆయన జాతీయ రాజకీయ ప్రస్థానానికి బలమైన పునాది వేసింది. నరేంద్ర మోడీ 2001లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, గుజరాత్ రాష్ట్ర పాలనా విధానంలో గణనీయమైన మార్పులు తీసుకొచ్చా రు. ఆయన దృష్టి కేంద్రీకృతం ఎక్కువగా పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ మరియు మౌలిక సదుపాయాల కల్పనపై ఉంది. ఈ విధానాల ఫలి తంగానే గుజరాత్ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం గా, 'గుజరాత్ మోడల్'గా ప్రసిద్ధి చెందింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడం లో, పాలనా సామర్థ్యాన్ని పెంచడంలో ఆయన తీసుకున్న ప్రధాన చర్యలు క్రింద వివరించబడ్డాయి.

**పారిశ్రామిక, పెట్టుబడుల ఆకర్షణ: వైబ్రంట్ గుజరీత్:** గుజరాత్ను గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ డెస్టినేషన్గా మార్చడంలో మోడీ ప్రభుత్వం చేపట్టిన అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమం 'వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్'. ఈ ద్వివార్షిక సదస్సు ద్వారా దేశీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలను ఆకర్షించి, రాష్ట్రంలో భారీ పెట్టు బడులకు మార్గం సుగమం చేశారు. ఈ సమ్మిట్లు గుజరాత్ గురించి ప్రపంచ స్థాయిలో సానుకూల ప్రచారాన్ని పెంచాయి. అంతేకాకుండా, వేగవం తమైన అనుమతులు, సింగిల్ విండో విధానం మరియు స్థిరమైన విధానాల ద్వారా వ్యాపారం నిర్వహించడానికి (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) అనువైన వాతావర ణాన్ని సృష్టించారు. ముఖ్యంగా, టాటా నానో ప్లాంట్ను బెంగాల్ నుండి గుజరాత్కు విజయ వంతంగా మార్చడంలో ఆయన చూపిన చొరవ, పారిశ్రామిక అనుకూల విధానాలకు నిదర్శనంగా నిలిచింది.

**గ్రామీణ విద్యుదీకరణ: జ్యోతిగ్రామ్ యోజన :** గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, గృహ అవసరాల కోసం విద్యుత్ సరఫరాలో ఉన్న తీవ్రమైన అంతరాయాలను, కోతలను పరిష్కరించడానికి 'జ్యోతిగ్రామ్ యోజన' పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ వినూత్న విధానంలో, వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్ లైన్లను, గ్రామీణ గృహావసరాలకు సరఫరా చేసే లైన్ల నుంచి పూర్తిగా వేరు చేశారు. దీని ఫలితంగా, గుజరాత్లోని 18,000 గ్రామాలకు ఎలాంటి కోతలు లేకుండా 24 గంటలూ విద్యుత్ సరఫరా అందించడం సాధ్యమైంది. ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లో రాత్రిపూట వ్యవసాయ పనులు, పరిశ్రమల నిర్వహణ, పిల్లల విద్యతో సహా అనేక రంగాలపై సానుకూల ప్రభావం చూపింది.

**వ్యవసాయ సంస్కరణలు: కృషి మహోత్సవ్ :** పారిశ్రామికీకరణకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో, వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడానికి కూడా అంతే కృషి చేశారు. దీనిలో భాగంగా, 'కృషి మహోత్సవ్' అనే భారీ రాష్ట్రవ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ మహోత్సవంలో, వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు రాష్ట్రంలోని గ్రామాలన్నింటినీ సందర్శించి, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మెరుగైన విత్తనాలు, సమర్థవంతమైన నీటి నిర్వహణ, మరియు వివిధ ప్రభుత్వ సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పించారు. దీనికి అదనంగా, రైతులు తమ భూమి స్వభావం, పోషకాలను తెలుసుకునేందుకు సాయిల్ హెల్త్ కార్డులు (నేల ఆరోగ్య కార్డులు) ఇచ్చే విధానాన్ని అమలు చేశారు. ఈ చర్యల వలన గుజరాత్లో వ్యవసాయాభివృద్ధి రేటు గణనీయంగా పెరిగింది.

**సామాజిక, ఆరోగ్య కార్యక్రమాలు :** మోడీ పాలనలో సామాజిక రంగంలో ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించారు. పేదరిక రేఖకు దిగువన ఉన్న గర్భిణీ స్త్రీలు సురక్షితమైన, సంస్థాగత ప్రసవ సేవలను పొందేందుకు 'చిరంజీవి యోజన'ను ప్రవేశపెట్టారు. ఈ పథకంలో, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రైవేట్ ఆసుపత్రులలో ఉచితంగా ప్రసవ సేవలను అందించడం జరిగింది. దీంతో తల్లి, శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గింది. అలాగే, బాలికా విద్యను ప్రోత్సహించడానికి, పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచడానికి 'కన్యా కేలవాని' వంటి కార్యక్రమాలను చేపట్టారు, దీనిలో భాగంగా బాలికలను పాఠశాలల్లో చేర్చడానికి ముఖ్యమంత్రి స్వయంగా కృషి చేశారు.

**మౌలిక సదుపాయాలు, ఈ-గవర్నెన్స్ :** పాలనలో పారదర్శకత, వేగాన్ని పెంచడానికి ఈ-గవర్నెన్స్కు మోడీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పౌరులకు సేవలను అందించడంలో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించారు. అంతేకాకుండా, రోడ్లు, పోర్టులు మరియు ఇరిగేషన్ వంటి కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టారు. గుజరాత్లోని తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి, సాగరమాల (అప్పటి ముందస్తు ఆలోచన) వంటి పథకాలకు రూపకల్పన చేశారు. ఈ ప్రయత్నాలన్నీ గుజరాత్లో ఆర్థిక కార్యకలాపాలను పెంచడానికి, పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి దోహదపడ్డాయి.

**ప్రధానిగా జాతీయ ప్రస్థానం: :** నరేంద్ర మోడీ ప్రధానిగా మారడానికి గుజరాత్ విజయాలు ఒక బలమైన పునాది వేయగా, 2014 లోక్సభ ఎన్నికల్లో ఆయన భారతీయ జనతా పార్టీని తిరుగులేని విజయపథంలో నడిపించి చరిత్ర సృష్టించారు. అప్పటి కేంద్ర ప్రభుత్వంలో నెలకొన్న పాలనా స్తంభన, అవినీతి ఆరోపణలు, ఆర్థిక మందగమనం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ, 'అచ్చే దిన్' (మంచి రోజులు) మరియు 'వికాస్' (అభివృద్ధి) నినాదాలతో దేశ ప్రజల్లో సరికొత్త ఆశలను రేకెత్తించారు. తొలిసారిగా బీజేపీ సొంతంగా మెజారిటీ (282 సీట్లు) సాధించి, మూడు దశాబ్దాల తర్వాత కేంద్రంలో సంపూర్ణ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ విజయం కేవలం బీజేపీ విజయంగానే కాక, మోడీ వ్యక్తిగత నాయకత్వం మరియు గుజరాత్ అభివృద్ధి నమూనాపై దేశవ్యాప్తంగా ఉన్న విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ఈ మొదటి టర్మ్లో ఆయన ఆర్థిక సమ్మిళితం కోసం జన్ ధన్ యోజన, పారిశుద్ధ్యం కోసం స్వచ్ఛ భారత్ మిషన్, మరియు ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం ఆయుష్మాన్ భారత్ వంటి విప్లవాత్మక కార్యక్రమాలను ప్రారంభించి, సంక్షేమాన్ని నేరుగా లబ్ధిదారులకు అందించడంపై దృష్టి సారించారు. 2019 సార్వత్రిక ఎన్నికలకు వచ్చేసరికి, నరేంద్ర మోడీ ప్రభుత్వం తన పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల విస్తృతి, దేశ భద్రత మరియు బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్ వంటి అంశాలను ప్రధానంగా ప్రచారం చేసింది. ఈ ఎన్నికల్లో ప్రతిపక్షాలన్నీ ఏకమైనా, 'ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్' (మరోసారి మోడీ ప్రభుత్వం) నినాదం, మరియు బలమైన జాతీయవాద భావన ప్రజలను బలంగా ప్రభావితం చేసింది. 2014 కంటే మెరుగైన ఫలితాలను సాధిస్తూ, బీజేపీ సొంతంగా 303 సీట్లు గెలుచుకుని, ఎన్డీఏ కూటమికి 350కి పైగా సీట్లను అందించింది. ఈ భారీ విజయం ఆయన నాయకత్వ పటిమకు, అలాగే హిందూత్వ అజెండా మరియు జాతీయ భద్రతకు ప్రజల నుంచి లభించిన అపారమైన మద్దతుకు నిదర్శనంగా నిలిచింది. రెండవ టర్మ్లో ప్రభుత్వం జమ్మూ %ఏ% కశ్మీర్కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేయడం, ట్రిపుల్ తలాక్ను రద్దు చేయడం, మరియు పౌరసత్వ సవరణ చట్టం (%జూూూ%) వంటి కీలకమైన, చిరకాలంగా పెండింగ్లో ఉన్న నిర్ణయాలను అమలు చేసింది, దీని ద్వారా తన నిర్ణయాత్మక శక్తిని ప్రపంచానికి చాటింది. 2024 లోక్సభ ఎన్నికలు నరేంద్ర మోడీ ప్రస్థానంలో ఒక కొత్త మలుపును సూచించాయి. బీజేపీ 'అబ్ కీ బార్, 400 పార్' నినాదంతో ప్రచారం చేసినా, ఈసారి ఎన్నికల ఫలితాలు ఆశించినంత సంపూర్ణ మెజారిటీని ఇవ్వలేకపోయాయి. బీజేపీ 240 సీట్లకే పరిమితమై, సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేని స్థితి ఏర్పడింది. అయినప్పటికీ, ఎన్డీఏ కూటమి భాగస్వాములైన తెలుగుదేశం పార్టీ (టీడీపీ), జనతాదళ్ (యునైటెడ్) (జేడీయూ) వంటి మిత్రపక్షాల సహకారంతో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ హ్యాట్రిక్ విజయం, పండిట్ జవహర్లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడుసార్లు ఈ పదవిని చేపట్టిన రెండో నేతగా ఆయనకు అరుదైన గౌరవాన్ని దక్కించింది. ఈ మూడో టర్మ్ పాలన సంకీర్ణ రాజకీయాలకు, మిత్రపక్షాలను కలుపుకొనిపోయే నాయకత్వ దక్షతకు పరీక్షగా నిలవగా, 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి మోడీ నిరంతర కృషి చేస్తున్నారు, ప్రపంచంలో అత్యధిక కాలం పనిచేసిన కాంగ్రెసేతర ప్రధానిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు.

నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గుజరాత్లో అమలు చేసిన విధానాలు కేవలం పాలనా సంస్కరణలు మాత్రమే కాదు, అవి రాష్ట్రం యొక్క ఆర్థిక రూపురేఖలను మార్చిన నిర్ణయాత్మక చర్యలు. జ్యోతిగ్రామ్ యోజన ద్వారా గ్రామీణ ప్రాంతాలకు 24 గంటల విద్యుత్ను అందించడం, 'వైబ్రంట్ గుజరాత్' సమ్మిట్ల ద్వారా ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడం, మరియు కృషి మహోత్సవ్ల ద్వారా వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరించడం ు ఈ మూడు ప్రధాన స్తంభాలు గుజరాత్ అభివృద్ధి నమూనాకు వెన్నెముకగా నిలిచాయి. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని 'అభివృద్ధి కేంద్రంగా' మార్చడంలో ఈ విధానాలు కీలకపాత్ర పోషించాయి. ఈ విజయవంతమైన గుజరాత్ నమూనానే ఆయనను భారత ప్రధాని పీఠం వైపు నడిపించింది అనడంలో సందేహం లేదు.

# -హిందుత్వ రాజకీయం పోకడలు - ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు




డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్
9849328496


ఆధునిక భారత చరిత్రలో 1925 ఒక కీలక మలుపు. ఆ సంవత్సరం సెప్టెంబర్ 27న నాగపూర్లో కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ స్థాపించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) హిందూ సమాజంలో ఏకత్వాన్ని ప్రోత్సహించాలని ప్రకటించుకుంది. అదే సమయంలో డిసెంబర్ 26న కాన్పూర్లో స్థాపితమైన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా కూడా (సీపీఐ) ప్రగతిశీల సమాజ నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రెండు సంస్థలు భిన్నమైన రాజకీయ మార్గాలను ఎన్నుకున్నాయి: ఒకటి గతకాల సాంప్రదాయిక వ్యవస్థల పునరుద్ధరణకు అంకితం కాగా, మరొకటి భవిష్యత్ సమానత్వ సమాజానికి పూనుకుంది. ఆర్ఎస్ఎస్ శతాబ్ది సందర్భంగా దాని చరిత్రను పరిశీలిస్తే, ఇది కేవలం స్వచ్ఛంద సంస్థ మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద హిందుత్వ ఫాసిస్టు లక్షణాలు కలిగిన సంస్థగా ఉద్భవించింది. దాని వ్యాప్తి ఇప్పుడు 84,000కి పైగా శాఖలు కలిగి, సుమారు 4 మిలియన్లకు పైగా స్వయంసేవకులతో విస్తరించింది. కానీ దాని మూలాలు మాత్రం యూరోపియన్ ఫాసిజం, బ్రిటిష్ సహకారం, సాంప్రదాయిక హింసల్లో ముడిపడి ఉన్నాయి.

ఆర్ఎస్ఎస్ ఆవిర్భావం బ్రిటిష్ వలస పాలన నేపథ్యంలో జరిగింది. 1757లో ప్లాసీ యుద్ధం నుంచి 1857 స్వాతంత్ర్య పోరాటం వరకు ఈస్ట్ ఇండియా కంపెనీ, ఆ తర్వాత బ్రిటిష్ రాజ్, భారతీయ సమాజంలో మత, కుల విభేదాలను వినియోగించుకున్నాయి. ముస్లిం లీగ్, హిందూ మహాసభ వంటి సంస్థలు ఈ విధానాల ఫలితాలే. ఆర్ఎస్ఎస్ కూడా ఇందులో భాగమే. హెడ్గేవార్ మార్గదర్శ కుడు బీఎస్ మూంజే 1931లో ఇటలీలో బెనిటో ముస్సోలినిని కలిసి, అక్కడి మిలిటరీ శిక్షణ కేంద్రాలను సందర్శించాడు. ఈ సందర్శన ప్రభావంతో ఆ తర్వాత మూంజే భారత్లో ఇలాంటి సంస్థాగత నిర్మాణాన్ని సూచించారు. ఇది ఆర్ఎస్ఎస్ పారామిలిటరీ స్టైల్ శాఖలకు ప్రేరణగా నిలిచింది. ఫాసిస్టు ఇటలీ, నాజీ జర్మనీల నుంచి ప్రభావితమైన ఆర్ఎస్ఎస్ రెండో సర్సంఘ్చాలక్ ఎమ్ఎస్ గోల్వాల్కర్ 'వీ.ఆర్. సావర్కర్ నేషన్ హుడ్ డిఫైన్డ్'లో హిట్లర్ జాతి శుద్ధి భావనలను ప్రశంసించాడు.ప్రధానంగా భారత్ లో మైనారిటీలు అయిన ముస్లింలు , క్రైస్తవులను, 'శత్రువులు'గా చిత్రీకరించాడు.

వినాయక్ దామోదర్ సావర్కర్ హిందుత్వ భావజాలానికి పితామహుడిగా పేరొందాడు. 1910లో బ్రిటిష్ అరెస్ట్ తర్వాత సావర్కర్ అండమాన్ జైలులో డబుల్ జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తూ ఏడు క్షమాభిక్ష (మెర్సీ) పిటిషన్లు దాఖలు చేశాడు. బ్రిటిష్ ప్రభుత్వానికి సహకరిస్తానని వాగ్దానం చేశాడు. 1923లో రత్నగిరి జైలులో 'హిందుత్వ: హూ ఈజ్ ఎ హిందూ?' రాశాడు, ఇది ఆర్ఎస్ఎస్ భావ జాలా నికి పునాది. సావర్కర్ విడుదల తర్వాత హిందూ మహాసభ అధ్యక్షుడిగా, మత విద్వేషాన్ని ప్రోత్సహించాడు. బ్రిటిష్ పాలకులు అతడిని తమ వ్యూహాలకు కీలుబొమ్మ (పపెట్ )గా వినియోగించు కున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎందుకంటే అతడు స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొనలేదు.

ఆర్ఎస్ఎస్ చరిత్రలో మూడు బ్యాన్లు కీలకం. 1948లో మహాత్మా గాంధీ హత్య తర్వాత మొదటి బ్యాన్ విధించారు. హంతకుడు నాథూరాం గాడ్సే ఆర్ఎస్ఎస్, హిందూ మహాసభతో సంబంధాలు కలిగి ఉన్నాడు. సర్దార్ పటేల్ 'ద్వేష శక్తులను నిర్మూలించడానికి' ఈ బ్యాన్ ను విధించారు. 1975-77 ఎమర్జెన్సీ సమయంలో రెండో బ్యాన్, 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత మూడోది. ఈ ఘటనలు ఆర్ఎస్ఎస్ను సాంప్రదాయిక హింసతో ముడిపడిన సంస్థగా చూపాయి. 2002 గుజరాత్ అల్లర్లలో దాని పాత్రపై హ్యూమన్ రైట్స్ వాచ్ ఆరోపణలు చేసింది, అప్పుడు 2,000 మందికి పైగా మరణించారు,వారిలో చాలామంది ముస్లింలు.

రాజకీయంగా, ఆర్ఎస్ఎస్ 1951లో భారతీయ జనసంఘ్ను స్థాపించింది, ఇది 1980లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)గా మారింది. బీజేపీ ఎన్నికల పనితీరుపై ఆర్ఎస్ఎస్ ప్రభావాన్ని చూపుతుంది. 1984లో 2 సీట్లు, 2019లో 303 సీట్లు, 2024లో 240 సీట్లతో బీజేపీ తనసత్తా చాటింది. మోడీ, వాజ్పేయి వంటి నాయకు లు ఆర్ఎస్ఎస్ ప్రచారకులు. దాని వ్యాప్తి ఉత్తరాది నుంచి దక్షిణానికి విస్తరించిం ది. కేరళలో 6,845 శాఖలు, ఉత్తరప్రదేశ్లో 8,000కి పైగా పనిచేస్తున్నాయి. ఆర్ఎస్ఎస్ను ఫాసిస్టుగా వర్ణించడంలో యూరోపియన్ ఫాసిజంతో సమాంతరాలు ఉన్నాయి. గోల్వాల్కర్ హిట్లర్ రేస్ థియరీలను ప్రభావితం చేశాడు. మూంజే ముస్సోలిని నుంచి ప్రేరణ పొందాడు. దాని పారామిలిటరీ నిర్మాణం, మైనారిటీల పట్ల అసహనం (ద్వేషం) ఫాసిస్టు ప్రాథమిక లక్షణాలు. ఇటీవలి "డీప్ స్టేట్ " థియరీలు ఆర్ఎస్ఎస్ను ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, సీఐఏతో ముడిపడినట్లు ఆరోపిస్తాయి. మాలేగావ్ బాంబు పేలుళ్లు (2008), ముంబై దాడులు (2008) వంటి ఘటనల్లో 'స్టేజ్డ్' కుట్రలు ఉన్నాయని చెబుతాయి. హేమంత్ కర్కరే హత్య (2008) ఇందులో భాగమనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈ థియరీలు వివాదాస్పదమైనా, ఆర్ఎస్ఎస్ బడా కార్పొరేట్లు, అమెరికా ప్రభావంతో లింకులు కలిగి ఉందని సూచిస్తాయి.

ఆర్ఎస్ఎస్ శతాబ్ది సందర్భంగా దాని ప్రభావాన్ని గుర్తుచేసుకోవాలి. ఇది భారత్ లో అనేక,కులాలు, మతాలు, జాతులు, సంస్కృతులు గల బాహుళ్యానికి భిన్నంగా హిందూ ఏకత్వవాదాన్ని ప్రోత్సహిస్తూ, మత విద్వేషాన్ని పెంచుతుంది. 2014-2019 మధ్య దాడులు, 2019 తర్వాత పాలనలో ఈ ఫాసిస్టు లక్షణాలు పెరిగాయి. ఫలితంగా 2024 ఎన్నికల్లో బీజేపీ 240 సీట్లకు పరిమితమైంది. ఇది స్పష్టంగా బీజేపీ విధానాల పై ప్రజల అసంతృప్తిని చూపుతుంది. ఆర్ఎస్ఎస్ అంతిమ లక్ష్యం హిందూ రాష్ట్ర నిర్మాణం. కానీ, దాని మూలాలు ఫ్యూడల్, మనువాద భావనల్లో ఉన్నాయి. ఇవి ఆధునిక సమానత్వ భావనలకు వ్యతిరేకం. దాన్ని ఎన్నికల్లో ఓడించడమే కాదు, దాని తాత్విక చింతనను, సాంఘిక, ఆర్థిక విధానాలను వ్యతిరేకించి, డాక్టర్ .బీ.ఆర్. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగ స్ఫూర్తిని, లౌకిక, ప్రజాస్వామ్య దేశంగా భారత్ ను కాపాడు కోవటమే ఈ శతాబ్ది సందర్భంలో విజ్ఞులైన భారత ప్రజలు ముఖ్యంగా నేటి యువత దీక్ష చేపట్టాలి. .


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి

మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# భారత్ ఫిన్‌టెక్ సిరీస్‌లో ట్రాన్స్‌యూనియన్ సిబిల్ కథనం

భారత్ ఫిన్‌టెక్ సిరీస్‌లో ట్రాన్స్‌యూనియన్ సిబిల్ కథనం జియోహాట్‌స్టార్‌లో స్ట్రీమ్ అవుతున్న "భారత్ ఫిన్‌టెక్ స్టోరీ" సీజన్ 2లో భారతదేశపు ప్రముఖ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సంస్థ ట్రాన్స్‌యూనియన్ సిబిల్ పాత్రను ప్రాధాన్యతనిస్తూ డాక్యుమెంటరీ రూపొందించబడింది. ఈ సిరీస్‌లో భారత ఆర్థిక వ్యవస్థ, రుణ లభ్యత పరిణామాలను వివరిస్తూ, ట్రాన్స్‌యూనియన్ సిబిల్ 25 సంవత్సరాల సాంఘిక, ఆర్థిక ప్రయాణాన్ని వివరిస్తుంది. ఇది ఆర్థిక సేవల పునస్సృష్టి, పారదర్శకత, మరియు ఆర్థిక సమ్మిళితత్వానికి మద్దతుగా నిలుస్తుంది. 2000లో ప్రారంభమైన ట్రాన్స్‌యూనియన్ సిబిల్, సిబిల్ స్కోర్, సిబిల్ ర్యాంక్ వంటి సాధనాలతో భారత రుణ వ్యవస్థను పారదర్శకంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సంస్థ 700 మిలియన్లకు పైగా వ్యక్తులు, మిలియన్లకు పైగా వ్యాపార సంస్థలకు మద్దతు ఇస్తూ, భారతీయుల ఆర్థిక సాక్షరతను పెంచుతోంది. ఈ డాక్యుమెంటరీలో సిబిల్ ద్వారా సాధారణ వ్యక్తులు, వ్యాపారాలు ఎలా ప్రభావితమయ్యాయో వివరంగా చూపించబడింది. డాక్యుమెంటరీలో రిటైల్ రుణగ్రహీతలు, కొత్త ఎంటర్‌ప్రెన్యూర్లు, మరియు ఆర్థిక సమ్మిళితత్వంపై సిబిల్ విధిస్తున్న పాత్రను చర్చిస్తుంది. మెట్రో నగరాల నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు రుణ విధానాలు ఎలా సానుకూలంగా మారుతున్నాయో, మహిళల ఆర్థిక భాగస్వామ్యం పెరుగుతున్నదో వివరంగా చూపించబడింది. బాధ్యతాయుతమైన రుణ విధానాల ప్రాముఖ్యతను కూడా ఈ డాక్యుమెంటరీ హైలైట్ చేస్తుంది. ట్రాన్స్‌యూనియన్ సిబిల్ ఎండీ భావేష్ జైన్ మరియు చైర్మన్ వి. అనంత రామన్ అభిప్రాయాలు ఈ ఫిలిం ద్వారా వ్యక్తుల ఆర్థిక నవ్యతాన్ని పెంచడంలో, దేశవ్యాప్తంగా రుణ సమ్మేళనాన్ని సుస్థిరంగా మార్చడంలో సిబిల్ చేసిన కృషిని ప్రదర్శిస్తున్నాయని చెప్పారు. ఈ డాక్యుమెంటరీ ద్వారా రుణయోగ్యత మరియు ఆర్థిక అవకాశాలపై ఒక శక్తివంతమైన సందేశం వినియోగదారులకు అందుతుంది.




## వివో వి60ఇ: 200ఎంపీ కెమెరాతో శక్తివంతమైన ఫోన్




వివో వి60ఇ ఫోన్‌ను కంపెనీ కొత్తగా విడుదల చేసింది, ఇందులో 200ఎంపీ అల్ట్రా క్లియర్ ప్రధాన కెమెరా ఉంది. ఈ ఫోన్ ద్వారా 85మిమీ క్లోజప్ పోర్ట్రెయిట్లు తీసుకోవచ్చు. ఇది ఇండియాలో మొదటిసారిగా ప్రవేశపెట్టిన ఏఐ ఫెస్టివల్ పోర్ట్రెయిట్, ఫోర్ సీజన్ పోర్ట్రెయిట్, వెడ్డింగ్ స్టైల్ స్టూడియో వంటి ప్రత్యేక ఫీచర్లతో అందుబాటులోకి వచ్చింది. 50ఎంపీ సెల్ఫీ కెమెరా, 4 కె వీడియో రికార్డింగ్, 6500ఎమ్ఏహెచ్ బ్యాటరీ, 90వా ఫ్లాష్ చార్జ్, డైమండ్ షీల్డ్ గ్లాస్ ప్రొటెక్షన్ వంటి ఫీచర్లు దీన్ని శక్తివంతమైన ఫోన్‌గా నిలబెడుతున్నాయి. ఈ ఫోన్ ఎలైట్ పర్పుల్, నోబుల్ గోల్డ్ రంగుల్లో రూ. 29,999 ప్రారంభ ధరకు లభించనుంది. ఇది అక్టోబర్ 10 నుండి విక్రయానికి వస్తుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7360 ప్రాసెసర్, 12జిబి వరకు ర్యామ్, 256జిబి స్టోరేజ్ వంటి ఫీచర్లతో ఈ ఫోన్ పనితీరు ఆకట్టుకుంటుంది. ఐపీ68, ఐపీ69 ధృవీకరణలతో నీరు, ధూళి నుండి రక్షణ లభిస్తుంది. ఫన్‌టచ్ ఓఎస్ 15 ఆధారంగా ఆండ్రాయిడ్ 15 పై రన్ అవుతుంది, 3 సంవత్సరాల సాఫ్ట్‌వేర్ అప్‌డేట్లు, 5 సంవత్సరాల సెక్యూరిటీ అప్‌డేట్లు అందిస్తుంది.

## హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్‌తో మదనపల్లె వ్యక్తికి కొత్త జీవితం



మదనపల్లెకు చెందిన 63 ఏళ్ల వ్యక్తికి తీవ్రమైన గుండె సమస్యల వల్ల జీవితం సంకటంలో పడింది. గుండెపోటుతో గుండె తీవ్రంగా దెబ్బతిని ఇంట్లోనే మెడిసిన్ సహాయంతో ప్రాణాలు నిలుపుకుంటున్నారు. అయితే, అదే పట్టణానికి చెందిన ఒక బ్రెయిన్ డెడ్ దాత నుంచి గుండె దొరకడంతో శస్త్రచికిత్సకు అవకాశం కలిగింది. రెండు ఆపరేషన్ థియేటర్లను ఒకేసారి సిద్ధం చేసి, దాత గుండెను త్వరగా తీసుకువచ్చి, రోగిలో అమర్చారు. తక్షణ టైంలో జరిగిన ఈ హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ విజయవంతమైంది. శస్త్రచికిత్స అనంతరం కొన్ని రోజులు అత్యవసర నిఘాలో ఉంచి, గుండె తిరస్కరణ నివారణ, ఇన్ఫెక్షన్లపై జాగ్రత్తలతో చికిత్స అందించారు. వైద్యుల కృషితో రోగి స్వస్థత పొందాడు. తిరస్కరణ సంకేతాలను తొందరగా గుర్తించి చికిత్స జరపడంతో రోగి తిరిగి నడిచి వెళ్లగలిగాడు. ఈ సంఘటన జీవదానానికి ప్రాధాన్యతను తెలియజేస్తున్నే, నూతన వైద్య సాంకేతికత, ముందస్తు గుర్తింపుతో ఎలా ప్రాణాలు నిలుపుకోవచ్చో చూపిస్తుంది. ఏఐ, రోబోటిక్స్, వర్చువల్ మానిటరింగ్ లాంటి ఆధునిక సాంకేతికతల వల్ల హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ విజయాలు మరింత పెరుగుతున్నాయని వైద్యులు చెప్పారు.

## ఐబిస్ హోటల్స్‌కు గ్రీన్ కీ గుర్తింపు లభించింది

భారతదేశంలోని 22 ఐబిస్ హోటల్స్‌కు గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిన గ్రీన్ కీ సర్టిఫికేషన్ లభించడం గర్వకారణమైన విషయం. పర్యావరణ పరిరక్షణ, శుద్ధమైన నీటి వినియోగం, ఎనర్జీ సేవింగ్ టెక్నాలజీలు, ప్లాస్టిక్ తగ్గింపు వంటి అంశాల్లో ఈ హోటల్స్ పాటిస్తున్న ప్రమాణాల ఈ గుర్తింపుని తీసుకువచ్చాయి. ముఖ్యంగా ఐబిస్ కొచ్చి సిటీ సెంటర్ హోటల్‌కు గ్రీన్ కీ సర్టిఫికేషన్ లభించడం ద్వారా కేరళ రాష్ట్రానికి ఇది తొలి గౌరవంగా నిలిచింది. ఐబిస్ సస్టైన్ అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ, గెస్ట్‌లు మరియు సిబ్బందిలో పర్యావరణ శ్రద్ధ పెంచే ప్రయత్నాల్లో ఉంది. హోటల్స్‌లో నీటి శుద్ధి ప్లాంట్లు, విద్యుత్ పొదుపు పరికరాలు, నీటి మళ్లింపు వనరుల ఉపయోగం లాంటి చర్యలతో అపరేషనల్ సామర్థ్యాన్ని పెంచుతూ, పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తోంది. భవిష్యత్తులో పూర్తి ప్లాస్టిక్ వాడకాన్ని తొలగించడం, రిన్యూవబుల్ ఎనర్జీ వినియోగం పెంపుదల వంటి లక్ష్యాలతో ఐబిస్ ముందుకు సాగుతోంది.

## శంకేష్ జువెలర్స్ ఐపిఓ కోసం డిఆర్‌హెచ్‌పి దాఖలు

హస్తకళా బంగారు ఆభరణాల తయారీలో నిపుణత కలిగిన శంకేష్ జువెలర్స్ లిమిటెడ్, ప్రాథమిక పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ) ద్వారా నిధులు సమీకరించేందుకు సెబీ వద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది. 2005లో స్థాపితమైన ఈ సంస్థ, డిజైన్ నుంచి ఫినిషింగ్ జువెలరీ తయారీ వరకు పూర్తి ప్రక్రియను నిర్వహిస్తూ, కార్పొరేట్ బ్రాండ్లకు కూడా సేవలందిస్తోంది. ఆసెట్ లైట్ మోడల్‌ను అనుసరించే ఈ సంస్థ 21 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో తన ఉనికిని విస్తరించుకుంది. ఈ ఐపిఓలో 3 కోట్ల షేర్ల తాజా జారీతో పాటు, ప్రమోటర్లు కాంతిలాల్ భీమ్‌రాజ్ జైన్, మనోజ్ కాంతిలాల్ జైన్ కలిసి 1 కోట్ల షేర్ల విక్రయం చేయనున్నారు. సమీకరించే నిధులలో రూ. 158 కోట్లను రుణాల చెల్లింపుకు, రూ. 38 కోట్లను వర్కింగ్ క్యాపిటల్‌కు, మిగతా మొత్తాన్ని సాధారణ సంస్థ అవసరాలకు వినియోగించనున్నారు. 2025 ఆర్థిక సంవత్సరం లో రూ. 1,403.83 కోట్ల ఆదాయం, రూ. 40.31 కోట్ల లాభం, 40.07% రో నమోదు చేశారు. ఈ ఆఫర్‌కు ఆర్యమాన్ ఫైనాన్షియల్ మరియు స్మార్ట్ హొరైజన్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు.

## మెర్సిడెస్ బెంజ్‌కు భారత్‌లో అత్యధిక విక్రయాలు




మెర్సిడెస్ బెంజ్ ఇండియా 2025 సెప్టెంబర్ నెలలో తన చరిత్రలోనే అత్యధిక నెలవారీ కార్ల విక్రయాలను నమోదుచేసింది. జీఎస్టీ 2.0 పరిష్కారాల వల్ల కస్టమర్ ధోరణి మెరుగుపడటంతో విక్రయాలు 36% పెరిగాయి. శరన్నవరాత్రుల తొమ్మిది రోజుల్లో 2500 కంటే ఎక్కువ కార్లు విక్రయమవడం రికార్డుగా నిలిచింది. మొత్తం క్యూ2 ఆర్థిక సంవత్సరం 25–26లో 5119 యూనిట్ల విక్రయాలతో మెర్సిడెస్ బెంజ్ తన శ్రేష్ఠమైన త్రైమాసికం నమోదు చేసింది. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య 9357 కార్లు అమ్ముడవడం ద్వారా 4% వృద్ధి సాధించింది. జీఎల్ఎస్, ఎస్‌క్లాస్, ఎమ్‌జి జీ63, ఈక్యూఎస్ ఎస్‌యూవీ వంటి టాప్ ఎండ్ లగ్జరీ కార్లు అత్యధిక నెలవారీ విక్రయాలను సాధించాయి. ఎల్ డబ్ల్యుబి ఇ-క్లాస్, జీఎల్‌సి, జీఎల్ఏ వంటి కోర్ మోడల్స్‌కు కూడా బెస్ట్ ఎవరూ సేల్స్ వచ్చాయి. టాప్ ఎండ్ సెగ్మెంట్‌లో 25% పెనెట్రేషన్ ఉండగా, 75% కస్టమర్లు మెర్సిడెస్ 'మాన్యుఫాక్టర్' కస్టమైజేషన్ సేవలను ఎన్నుకున్నారు. ఇక బీఈవి సెగ్మెంట్ 8% దాటగా, ఈక్యూఎస్ ఎస్‌యూవీ, ఈ580 ఎడిషన్ 1 కు గొప్ప స్పందన లభించింది. కస్టమర్లలో వ్యక్తిగతీకరణ మరియు లగ్జరీకి డిమాండ్ పెరుగుతుండగా, మెర్సిడెస్ తమ పోర్ట్‌ఫోలియోను నూతన ఆఫర్లతో మరింత విస్తరిస్తోంది.

## అలెంబిక్, అమ్లాన్ కొత్త పౌల్ట్రీ ఉత్పత్తులు విడుదల

అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ మరియు అమెరికా ఆధారిత అమ్లాన్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా మినరెటాక్స్-జెడ్ మరియు మినరెటాక్స్-ఎ పేరుతో రెండు నూతన ఫీడ్ అడిటివ్ ఉత్పత్తులను భారత మార్కెట్లో విడుదల చేశాయి. ఈ ఉత్పత్తులు పౌల్ట్రీ పక్షులను మైకోటాక్సిన్ల మరియు బ్యాక్టీరియా నుంచి రక్షిస్తూ, పక్షుల ఆరోగ్యం, రోగనిరోధకత మరియు వ్యవసాయ ఆదాయాన్ని మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తాయని కంపెనీలు పేర్కొన్నాయి. మినరెటాక్స్-జెడ్ అనేది ఫంగల్ మరియు బ్యాక్టీరియల్ టాక్సిన్లపై వేగంగా ప్రభావం చూపించే బ్రాడ్-స్పెక్ట్రమ్ టాక్సిన్ బైండర్ కాగా, మినరెటాక్స్-ఎ దీర్ఘకాలిక ఫలితాల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన మైకోటాక్సిన్ బైండర్. ఇవి కేవలం టాక్సిన్ బైండింగ్‌కే పరిమితం కాకుండా పక్షుల ఇమ్యూనిటీని పెంచుతూ, పనితీరు మెరుగుపరచడం ద్వారా రైతుల ఆర్థిక నష్టాలను తగ్గించడంలో సహాయపడతాయి. భారతీయ పౌల్ట్రీ వ్యవసాయాన్ని శాస్త్రీయంగా పటిష్ఠపరచడంలో ఈ ఉత్పత్తులు కీలకంగా నిలవనున్నాయని అలెంబిక్ సంస్థ తెలిపింది. అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్, నిలువుగా ఇంటిగ్రేటెడ్ పరిశోధన మరియు అభివృద్ధి ఔషధ సంస్థ, 1907 నుండి ఆరోగ్య సంరక్షణలో ముందంజలో ఉంది. భారతదేశంలో ప్రధాన కార్యాలయం కలిగిన అలెంబిక్, ప్రపంచవ్యాప్తంగా జెనరిక్ ఔషధ ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్ చేసే పబ్లిక్‌గా లిస్టెడ్ కంపెనీ. భారతదేశంలో బ్రాండెడ్ జెనరిక్స్‌లో అలెంబిక్ అగ్రగామిగా ఉంది. అలెంబిక్ బ్రాండ్‌లు వైద్యులు మరియు రోగులచే బాగా గుర్తించబడ్డాయి.

## నాలుగో రోజూ లాభాల్లో ముగిసిన సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతి ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. క్యూ2 ఫలితాల సీజన్ ప్రారంభం వేళ ప్రాఫిట్ బుకింగ్ కనిపించింది. ఈ కారణంగా సూచీలు స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 81,883.95 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,790.12) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,309.56 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. ఆఖర్లో లాభాల స్వీకరణతో 136.63 పాయింట్ల లాభంతో 81,926.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 30.65 పాయింట్ల లాభపడి 25,108.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.78గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్, ట్రెంట్, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.34 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3957 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## బీవీజీ ఇండియా ఐపీఓకు డీఆర్‌హెచ్‌పీ దాఖలు




దేశంలోని అతి పెద్ద సమగ్ర సౌకర్య నిర్వహణ సంస్థ బీవీజీ ఇండియా లిమిటెడ్ తన ప్రారంభ ప్రజా ఆఫర్ (ఐపీఓ) కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) దాఖలు చేసింది. ఈ ఐపీఓలో రూ. 300 కోట్ల విలువైన తాజా షేర్ల జారీతో పాటు, 2.85 కోట్ల షేర్ల అమ్మకాన్ని షేర్‌హోల్డర్లు చేపట్టనున్నారు. తాజా జారీ ద్వారా వచ్చే నిధుల్లో రూ. 250 కోట్లను రుణాల చెల్లింపుకు ఉపయోగించనుండగా, మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు. బీవీజీ ఇండియా మూడు ప్రధాన విభాగాల్లో సేవలు అందిస్తోంది – సమగ్ర సౌకర్య నిర్వహణ (ఐఎఫ్ఎమ్), అత్యవసర ప్రతిస్పందన సేవలు (ఇఆర్ఎస్) మరియు పర్యావరణ, స్థిరత్వ సేవలు (ఈఎస్ఎస్). ఇందులో పారిశ్రామిక, వాణిజ్య, ఆరోగ్య, విద్య, ప్రభుత్వ, రవాణా వంటి రంగాలకు సేవలందిస్తున్నది. కంపెనీ భారత రైల్వేలకు కూడా సేవలందిస్తోంది – స్టేషన్ నిర్వహణ, ట్రాక్ మెయింటెనెన్స్, రోలింగ్ స్టాక్ నిర్వహణతో పాటు రైళ్లలో హౌస్‌కీపింగ్ బాధ్యతలు చేపడుతోంది. అత్యవసర సేవల విభాగంలో బీవీజీ ఇండియా ముందుగా పోలీసు అత్యవసర స్పందన సేవలను ప్రారంభించింది. వైద్య పరికరాలతో సజ్జమైన అంబులెన్సులలో వైద్యులను నియమించడం ద్వారా, అత్యవసర వైద్య సేవల రంగంలో నూతన ప్రమాణాలను నెలకొల్పింది. పర్యావరణ సేవల విభాగంలో వ్యర్థ నిర్వహణ, వనసంపద సంరక్షణ, సహజ పునరుద్ధరణ, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు నిర్వహిస్తోంది. వీటితో పాటు సౌర ప్యానెల్ల ఉత్పత్తి, స్థాపన మరియు నిర్వహణ కూడా చేస్తోంది. 2025 మార్చి 31 నాటికి బీవీజీ ఇండియాలో 85,000 మందికి పైగా ఉద్యోగులు దేశవ్యాప్తంగా 2,218 ప్రాజెక్టు ప్రదేశాల్లో పనిచేస్తున్నారు. ఆర్థిక సంవత్సరం 2024–25లో సంస్థ ₹3,301.8 కోట్ల ఆదాయం, ₹207.2 కోట్ల నికర లాభం నమోదు చేసి, 17.44 శాతం ఈక్విటీపై ఆదాయం (ఆర్ఓఈ) సాధించింది. సంస్థ యొక్క బలమైన ఆర్థిక స్థితి, విస్తృత సేవల శ్రేణి, స్థిరత్వంపై నిబద్ధతతో, దేశీయంగా మరియు అంతర్జాతీయంగా అభివృద్ధి చెందుతున్న సౌకర్య నిర్వహణ మార్కెట్‌లో గణనీయంగా లాభపడేందుకు అవకాశాలు ఉంది.

## మహీంద్రా కొత్త థార్: సరికొత్త డిజైన్, సాంకేతికతతో వచ్చింది అడ్వెంచర్ ఎస్‌యూవీ



మహీంద్రా కంపెనీ అత్యంత ప్రజాదరణ పొందిన ఎస్‌యూవీ అయిన థార్‌ను అక్టోబర్ 3న సరికొత్త రూపంలో విడుదల చేసింది. దీని ధరలు ₹9.99 లక్షల నుండి ప్రారంభమవుతున్నాయి. కొత్త థార్‌లో ప్రత్యేకమైన ఫ్రంట్ గ్రిల్, ద్వితీయ రంగు బంపర్, నల్ల థీమ్ డ్యాష్‌బోర్డ్, కొత్త స్టీరింగ్ వీల్‌తోపాటు టాంగో రెడ్, బ్యాటిల్‌షిప్ గ్రే వంటి రెండు కొత్త రంగులు కలిపి మొత్తం ఆరు కలర్ వేరియంట్లు ఉన్నాయి. భౌతిక సౌలభ్యం, ప్రయాణానికి నూతన సౌకర్యం కారులో వెనుక వైపు ఏసి వెంట్స్, స్లైడింగ్ ఆర్మ్‌రెస్ట్, డెడ్ పెడల్ (ఆటోమేటిక్ వేరియంట్లకు) వంటి ఫీచర్లు ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చాయి. డోర్ మౌంటెడ్ పవర్ విండోలు, ఇంటిగ్రల్ ఫ్యూయల్ లిడ్ ఓపెనింగ్, రియర్ కెమెరా, వాషర్, వైపర్ వంటివి డ్రైవర్‌కు మెరుగైన అనుభవాన్ని ఇస్తాయి. ఎ-పిల్లర్ ఎంట్రీ అసిస్ట్ హ్యాండిల్ కారులో ప్రవేశం సులభతరం చేస్తుంది.

**స్మార్ట్ టెక్నాలజీతో అనుసంధానం**

థార్‌లో 26.03 సెంటీమీటర్ల హెచ్‌డి టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టం ఉంది, ఇది ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లేకు మద్దతు ఇస్తుంది. టైర్-%ఇ% యూఎస్బీ పోర్ట్లు ముందూ వెనుకా అందుబాటులో ఉన్నాయి. టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టం, అడ్వెంచర్ స్టాటిస్టిక్స్ జనరేషన్ %××% వంటి ఫీచర్లు డ్రైవింగ్‌ను మరింత స్మార్ట్‌గా, రెస్పాన్స్-ఓరియెంటెడ్‌గా చేస్తాయి.

**ఇంజిన్ ఎంపికలు, ధరలు విభజన**

థార్ మూడు ఇంజిన్ వేరియంట్లలో లభిస్తుంది – 2.0 లీటర్ పెట్రోల్ (ఎంస్టాలియన్), 2.2 లీటర్ డీజిల్ (ఎంహాక్), 1.5 లీటర్ డీజిల్ (డి117 సిఆర్‌డిఇ). ఇది 6-స్పీడ్ మాన్యువల్, టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో, ఆర్‌డబ్ల్యూడీ, 4డబ్ల్యూడీ రెండింటిలో అందుబాటులో ఉంది. ఎల్ఎక్స్ టి వేరియంట్లు ఎక్కువ ఫీచర్లు కలిగి ఉంటే, యాక్స్ వేరియంట్లు ప్రాథమిక అవసరాలకు సరిపోతాయి. ధరలు ₹9.99 లక్షల నుండి ₹16.99 లక్షల వరకు ఉన్నాయి (ఎక్స్-షోరూమ్).

## సాంప్రే న్యూట్రిషన్స్ ₹355 కోట్ల విలువైన ఎఫ్‌సిసిబి ను ఆమోదించింది




ప్రముఖ మిఠాయి తయారీదారు అయిన సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్ (బిఎస్ఇ: 530617) డైరెక్టర్ల బోర్డు, అక్టోబర్ 3, 2025న దాదాపు 4 కోట్ల డాలర్ల విలువైన విదేశీ కరెన్సీ కన్వర్టిబుల్ బాండ్లు (ఎఫ్‌సిసిబి) జారీని పరిశీలించి ఆమోదించింది – ఇది రూ. 355.06 కోట్లకు సమానం. సబ్‌స్క్రిప్షన్ ప్రాతిపదికన ఎఫ్‌సిసిబి యొక్క సబ్‌స్క్రిప్షన్ మొత్తంగా కంపెనీ ఒక్కొక్కటి దాదాపు 1 లక్ష విలువైన 400 ఎఫ్‌సిసిబిలను జారీ చేస్తుంది. ఈక్విటీ మరియు లైబిలిటీ (మనోవియాలో) గుర్తించబడిన అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు పెట్టుబడిదారుల కోసం ప్రత్యేక ప్రయోజనాలను పొందే ఉద్దేశంతో ఎఫ్‌సిసిబి నిధులు ఉపయోగించబడతాయి. అధిక-వృద్ధి చెందుతున్న ప్రాంతాలలో కంపెనీ ఉనికిని బలోపేతం చేయడానికి, ఆదాయ మార్గాలను వైవిధ్యపరచడానికి మరియు అంతర్జాతీయ ఎఫ్‌ఎంసిజి రంగాలలో ఉద్భవిస్తున్న అవకాశాలను సంగ్రహించడానికి ఈ విస్తరణ బాగా రూపొందించబడింది. ఈ ఇష్యూను లిస్టింగ్ చేయడానికి మరియు అండర్ రైటింగ్ చేయడానికి నియమించబడిన పెట్టుబడి నిర్వహణ సంస్థ అయిన లీడ్ అరేంజర్ – ఎవిఎస్ క్యాపిటల్ లిమిటెడ్‌తో కంపెనీ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఇష్యూ కంపెనీల చట్టం, 2013 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇష్యూ ఆఫ్ క్యాపిటల్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) నిబంధనలు, 2018 ప్రకారం ఉంది. ఎఫ్‌సిసిబి స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆథరైజ్డ్ ఎక్స్ఛేంజ్ మారకంతో 10 అక్టోబర్ 2025 నుండి 15 అక్టోబర్ 2025 వరకు అందుబాటులో ఉంటాయి. సెప్టెంబర్ 19న జరిగిన బోర్డు సమావేశంలో బోనస్ ఇష్యూ మరియు స్టాక్ విభజనకు ఆమోదం లభించింది. కంపెనీ బోర్డు రూ. 10 ముఖ విలువ కలిగిన ఒక ఈక్విటీ షేరును రూ. 5 ముఖ విలువ కలిగిన రెండు ఈక్విటీ షేరులుగా విభజించడానికి / ఉప-విభజించడానికి ప్రతిపాదనను ఆమోదించింది. బోర్డు 1:1 నిష్పత్తిలో బోనస్‌ను ఆమోదించింది – రూ. 5 పూర్తిగా చెల్లించిన ప్రతి ఈక్విటీ షేరుకు రూ. 5 ముఖ విలువ కలిగిన ఒక బోనస్ ఈక్విటీ షేరును ఆమోదించింది. కంపెనీ బోర్డు కూడా ఆమోదించింది. మార్చి 31, 2025తో ముగిసిన సంవత్సరానికి ఆడిట్ చేయబడిన ఆర్థిక నివేదికల ప్రకారం సెక్యూరిటీస్ ప్రీమియం ఖాతా నుండి బోనస్ ఈక్విటీ షేర్లు జారీ చేయబడతాయి. కంపెనీ వద్ద రూ. ఉచిత నిల్వల బ్యాలెన్స్ ఉంది. మార్చి 31, 2025 నాటికి సెక్యూరిటీ ప్రీమియం ఖాతాలో 59.86 కోట్లు ఉన్నాయి. బోనస్ షేర్లు 2025 డిసెంబర్ 19న లేదా అంతకు ముందు జమ చేయబడతాయి.

## ఆరమ్ హైదరాబాద్‌లో ప్రవేశం - ప్రైవేట్ సేఫ్ లాకర్లకు కొత్త నిర్వచనం




ప్రముఖ ప్రైవేట్ సేఫ్ డిపాజిట్ లాకర్ సంస్థ ఆరమ్ తాజాగా హైదరాబాద్ నగరంలోకి ప్రవేశించి, ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీలైన సత్వ మార్క్విస్ మరియు అపర్ణ సరోవర్ గ్రాండ్‌లో తమ టెక్ ఎనేబుల్డ్ లాకర్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. 24/7 యాక్సెస్, బయోమెట్రిక్ ప్రవేశం, ప్రైవసీ స్థాయి భద్రత వంటి అత్యాధునిక సదుపాయాలు ఉండటం ఇది ప్రత్యేకత. గేటెడ్ కమ్యూనిటీలలో లాకర్లు %-% భద్రతకూ పెట్టిన్లకూ పునర్నిర్వచనము. ఇప్పటికే బెంగళూరు, విశాఖలో విజయవంతంగా సేవలు అందించిన ఆరమ్, హైదరాబాద్‌లో కూడా భారీ వ్యాపన లక్ష్యాలతో ముందుకెళ్తోంది. 2026 నాటికి 50 కమ్యూనిటీలు, 10,000 లాకర్లు ఏర్పాటే లక్ష్యం. ఇప్పటికే ఈ సంస్థ దేశవ్యాప్తంగా 20, 21వ కమ్యూనిటీలలో సేవలు ప్రారంభించింది. భవిష్యత్ డిమాండ్ %-% శక్తివంతమైన అవకాశాలు: హైదరాబాద్‌లో రూ. కోటి దాటిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు గత సంవత్సరం 8% కాగా, ఈసారి అవి 14%కు పెరగడం, గేటెడ్ ప్లాట్లు డిమాండ్ 20% పెరగడం వంటి గణాంకాలు లాకర్ సేవలకు భవిష్యత్‌లో భారీ అవకాశాలున్నాయని సూచిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలోని ప్రభావవంతమైన కుటుంబాల్లో కేవలం 10%కే బ్యాంక్ లాకర్లు అందుబాటులో ఉన్నాయి. భాగస్వామ్యాలు, అభిప్రాయాలు: ఆరమ్ సీఈఓ విజయ్ అరిశెట్టి మాట్లాడుతూ, "హైదరాబాద్ ప్రీమియం నివాసదారులకు ప్రపంచ స్థాయి భద్రతను, సౌకర్యాన్ని అందించేందుకు మా భాగస్వామ్యాలను జాగ్రత్తగా ఎంచుకుంటున్నాం" అన్నారు. అపర్ణ సరోవర్ గ్రాండ్ ఆర్‌డబ్ల్యూఏ సెక్రటరీ రామ మోహన్ రావు మాట్లాడుతూ, "ఇది కేవలం లాకర్ సేవ కాదు, మా నివాసదారుల భద్రతకు ఇచ్చే హామీ" అని పేర్కొన్నారు.

## మలేషియాలో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన 23 మంది విద్యార్థులు



లార్డ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన 23 మంది విద్యార్థులు మలేషియాలోని అంతర్జాతీయ ఇస్లామిక్ యూనివర్సిటీలో అంతర్జాతీయ ఇంటర్న్‌షిప్‌లో పాల్గొన్నారు. 15 రోజుల పాటు సాగిన ఈ శిక్షణలో విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్, రియల్ టైమ్ సిస్టమ్స్ వంటి అంశాల్లో ప్రాక్టికల్ అనుభవం పొందారు. వారు ప్రత్యక్ష ప్రాజెక్టులపై పని చేశారు. ముఖ్యంగా ఆబ్జెక్ట్ డిటెక్షన్, వాహన ట్రాకింగ్, ఆటోమేషన్ సిస్టమ్స్ వంటి లైవ్ ప్రాజెక్టులపై నైపుణ్యం పొందారు. ఈ కార్యక్రమం ద్వారా లార్డ్స్ ఇన్‌స్టిట్యూట్ మరియు మలేషియా యూనివర్సిటీ సంయుక్త పాఠ్య కార్యక్రమాలు, అధ్యాపకుల మార్పిడి, పరిశోధనలలో భాగస్వామ్యం వంటి అంశాలపై ముందడుగు వేశారు. ఈ సందర్భంగా ఇరు సంస్థల మధ్య లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్పిడి జరిగింది. లార్డ్స్ జాయింట్ సెక్రటరీ శ్రీ సయ్యద్ తన్వీర్ అహ్మద్ ఈ కార్యక్రమానికి హాజరై, ఐఐయూఎమ్ ఇంజినీరింగ్ డీన్ మరియు రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్‌లతో భవిష్యత్తు అవకాశాలపై చర్చించారు. డా. అబ్దుల్ రహమ్ (సిఎస్‌ఇ ఏఐ %ఎంఎల్ విభాగం) మరియు మిసెస్ ఇఫ్తానా ఫాతిమా ఈ ఇంటర్న్‌షిప్ సమయంలో విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉన్నారు. విద్యార్థి సఫీ ఉర్ రెహ్మాన్ మాట్లాడుతూ, "ఈ ఇంటర్న్‌షిప్ మాకు అంతర్జాతీయ స్థాయిలో విశ్వాసాన్ని, పరిజ్ఞానాన్ని కలిగించింది" అన్నారు. విద్యార్థులందరికీ ఇది ఒక గొప్ప అనుభవంగా నిలిచింది.

## రాయదుర్గం భూమికి రూ.177 కోట్లు ఎకరా ధర



హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఓ భారీ మైలురాయిని సాధించింది. రాయదుర్గం భూముల వేలంలో ఎకరానికి రూ.177 కోట్లు పలకడం ద్వారా దేశంలోనే కాకుండా ఆసియా స్థాయిలో రికార్డు సృష్టించింది. ఇది ప్రముఖ ఐటీ కారిడార్‌కు గేట్వేగా ఉన్న రాయదుర్గం ప్రాధాన్యతను మరింతగా హైలైట్ చేస్తోంది. ఈ భారీ వేలం విజయంతో హైదరాబాద్‌లో ఉన్న పెట్టుబడిదారుల విశ్వాసం, ఐటీ రంగ విస్తరణ, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల డిమాండ్ వంటి అంశాలు మరింత బలంగా వెలుగులోకి వచ్చాయి. 2017లో రూ.42.59 కోట్లుగా ఉన్న రాయదుర్గం భూమి ధరలు ఇప్పుడు నాలుగు రెట్లు పెరిగి రూ.177 కోట్లకు చేరడం గమనార్హం. ప్రముఖ డెవలపర్లు రూ.140 కోట్ల నుండి రూ.170 కోట్ల మధ్య భూములు కొనుగోలు చేయడం ద్వారా దీన్ని ప్రూవ్‌ఫాత్మక పెట్టుబడి అని నిరూపిస్తున్నారు. పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, పెట్టుబడికి అనుకూల వాతావరణంతో హైదరాబాద్ దేశంలో అత్యంత ఆకర్షణీయమైన ప్రాపర్టీ మార్కెట్‌గా నిలుస్తోంది.

## ఎస్‌బీఐ జనరల్ హెల్త్ ఆల్ఫా ఉత్పత్తిని ప్రారంభించింది




ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ "హెల్త్ ఆల్ఫా" పేరుతో ఒక విప్లవాత్మక ఆరోగ్య బీమా ఉత్పత్తిని ప్రారంభించింది. జీఎస్టీ 2.0 సంతర భారత బీమా రంగంలో ఇదొక తొలి ప్రయోగంగా నిలిచింది. ఈ పాలసీ వినియోగదారుడి అవసరాలకు అనుగుణంగా పూర్తిగా కస్టమైజ్ చేసుకోవచ్చు. ఇందులో 5కిపైగా కవరేజ్ ఎంపికలు, 10 రెట్లు క్యుమ్యులేటివ్ బోనస్, జిమ్ – స్పోర్ట్స్ గాయాలకు కవరేజ్, ఎండ్లెస్ సమ్ ఇన్సూర్డ్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయి. రూ. 5 లక్షల నుంచి అన్‌లిమిటెడ్ సమ్ ఇన్సూర్డ్ వరకు ఎంపికలు ఉన్నాయి, ఇంకా 5 ఏళ్ల పాటు లాంగ్‌టర్మ్ పాలసీ ఎంపికతో మెడికల్ ఇన్ఫ్లేషన్ నుండి రక్షణ కల్పించవచ్చు. హెల్త్ ఆల్ఫా అనేది సంపూర్ణ డిజైన్ (డిజైన్ – మీరే చేయండి) మోడల్‌పై రూపొందించబడినది. పాలసీదారులు తాము కోరిన అనేక ఆప్షన్లను ఎంచుకుని, వారి అవసరాల ప్రకారం సబ్ లిమిట్లు, వెయిటింగ్ పీరియడ్లు సైతం మార్చుకునే వెసులుబాటు ఉంది. ప్రీ, పోస్ట్ హాస్పిటలైజేషన్, డే కేర్, ఆయుష్, క్రిటికల్ ఇల్నెస్, గ్లోబల్ కవర్ వంటి మౌలిక ప్రయోజనాలతో పాటు స్పోర్ట్స్ గాయాల కవరేజ్, ఎండ్లెస్ సమ్ ఇన్సూర్డ్ వంటి ఆధునిక ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉన్నాయి. పెరుగుతున్న వైద్య ఖర్చులు నేపథ్యంలో వినియోగదారులకు సరసమైన ధరలకు, పూర్తి స్వేచ్ఛతో ఆరోగ్య బీమా అందించడమే లక్ష్యంగా ఈ ఉత్పత్తిని ప్రవేశపెట్టినట్లు డిప్యూటీ సీఈఓ, మొహమ్మద్ ఆరిఫ్ ఖాన్ తెలిపారు.

## గౌడియం ఐవిఎఫ్ కంపెనీ డిఆర్‌హెచ్‌పి మళ్లీ దాఖలు చేసింది




గౌడియం ఐవిఎఫ్ అండ్ ఉమెన్ హెల్త్ లిమిటెడ్ సంస్థ మళ్లీ తన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి) ను సెబీ కి సమర్పించింది. 7 హబ్‌లు మరియు 28 స్పోక్‌లతో కూడిన దేశవ్యాప్తంగా విస్తరించిన ఐవిఎఫ్ నెట్‌వర్క్ కలిగి ఉండే ఈ సంస్థ, డాక్టర్ మనికా ఖన్నా స్థాపనలో సహాయక ఉత్పత్తి సాంకేతికతల్లో కీలక పాత్ర పోషిస్తోంది. కొత్త ఫైలింగ్ ప్రకారం, కంపెనీ రూ.5 ముఖ విలువ కలిగిన మొత్తం 2,08,86,200 ఈక్విటీ షేర్లను ఇష్యూ చేయనుంది, ఇందులో 1,13,92,500 ఫ్రెష్ ఈష్యూ కాగా, 94,93,700 షేర్లు ప్రమోటర్ ఆఫ్ ద్వారా అమ్మనుంది. మునుపటి ఫైలింగ్‌తో పోలిస్తే, మొత్తం షేర్ల సంఖ్యలో మార్పు లేకపోయినా, ప్రమోటర్ షేర్ల విక్రయం (ఆఫ్) భాగంగా పెరిగింది. ఫ్రెష్ ఈష్యూను ఉపయోగించి సంస్థ రూ.50 కోట్ల విలువైన 19 కొత్త ఐవిఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు, రూ.20 కోట్లు అప్పుల చెల్లింపుకు, మిగిలిన భాగాన్ని జనరల్ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనుంది. దశలవారీగా దేశంలోని సేవలు తక్కిన ప్రాంతాలలో లభ్యమైన ఐవిఎఫ్ చికిత్సలను అందించాలన్న లక్ష్యంతో గౌడియం సంస్థ విస్తరణపై దృష్టి సారించింది. 2024–2034 మధ్యకాలంలో భారత ఐవిఎఫ్ మార్కెట్ వార్షిక 13.1% వృద్ధి రేటుతో దాదాపు 4.54 బిలియన్ వరకు పెరిగే అవకాశముంది. 2025 ఆర్థిక సంవత్సరానికి గౌడియం ₹70.72 కోట్లు రెవెన్యూ, ₹28.63 కోట్లు ఇబిఐటిడిఎ మరియు ₹19.13 కోట్లు పిఎటి ప్రకటించింది. ఈ ఇష్యూకు సార్థి క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ లీడ్ మేనేజర్ కాగా, బిగ్‌షేర్ సర్వీసెస్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తుంది.

## మహీంద్రా కొత్త బొలెరో శ్రేణి విడుదల చేసింది

మహీంద్రా & మహీంద్రా కొత్త బొలెరో మరియు బొలెరో నియో శ్రేణులను 2025 అక్టోబర్ 7న విడుదల చేసింది. బొలెరో కొత్త ధరలు ₹7.99 లక్షల నుండి ₹9.69 లక్షల వరకు, మరియు బొలెరో నియో ధరలు ₹8.49 లక్షల నుండి ₹9.99 లక్షల వరకు ఉన్నాయి (ఎక్స్-షోరూమ్). కొత్త B8 మరియు ఎన్11 టాప్-ఎండ్ వేరియంట్లు గరిష్ఠ ఫీచర్లతో అందుబాటులోకి వచ్చాయి. కొత్త బొలెరో స్ట్రీట్ ఆధునిక డిజైన్, మెరుగైన ఇంటీరియర్లు, రైడ్‌ఫ్లో టెక్నాలజీ వంటి ఆధునిక ఫీచర్లతో విడుదలైంది. 25 ఏళ్ల వారసత్వాన్ని కలిగిన బొలెరో శ్రేణి, భారతదేశంలో అత్యంత నమ్మకమైన ఎస్‌యూవీగా నిలిచింది. కొత్త బొలెరోలో స్టైలిష్ గ్రిల్, డైమండ్ కట్ అల్లాయ్ వీల్స్, లెదరెట్ సీట్లు, టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ వంటి మెరుగైన ఫీచర్లు ఉన్నాయి. బొలెరో నియో ఆధునిక లైటింగ్, కొత్త రంగులు, ఇంటీరియర్ థీమ్‌లు మరియు మల్టీ టెర్రైన్ టెక్నాలజీ వంటి ప్రత్యేకతలతో అందుబాటులో ఉంది. రెండు వాహనాల్లోనూ రైడ్ ఫ్లో టెక్నాలజీ ద్వారా మెరుగైన డ్రైవింగ్ అనుభవాన్ని అందించనున్నారు. ఈ అప్‌డేట్లతో మహీంద్రా బొలెరో ప్రస్తుత మార్కెట్ డిమాండ్‌ను చేరుకునేలా లక్ష్యంగా పెట్టుకుంది.

## ఐసిఐసిఐ బ్యాంక్ - వీసా కార్పొరేట్ సఫైరో కార్డు ప్రారంభం

ఐసీఐసీఐ బ్యాంక్ మరియు వీసా సంయుక్తంగా వ్యాపార ప్రయాణికుల కోసం కార్పొరేట్ సఫైరో ఫారెక్స్ కార్డును 2025 అక్టోబర్ 7న ప్రారంభించాయి. ఇది ఆసియాలో మొదటిసారిగా వీసా ఇన్ఫినైట్ ప్లాట్‌ఫారంపై ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డుగా పరిచయమైంది. ప్రీమియం ప్రయాణ ప్రయోజనాలు, లైఫ్‌స్టైల్ డిస్కౌంట్లు, 15 కరెన్సీల్లో ట్రాన్సాక్షన్ చేయగలగడం వంటి ప్రత్యేకతలతో వస్తుంది. ఈ కార్డును ఐసీఐసీఐ బ్యాంక్ కరెంట్ అకౌంట్ కలిగిన వ్యాపార యజమానులు ఇన్‌స్టాబిజ్ యాప్ ద్వారా తక్షణమే డిజిటల్‌గా అప్లై చేసుకోవచ్చు. కార్డుతో అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ లౌంజ్‌లకు రెండు ఉచిత ప్రవేశాలు, మీట్ – అసిస్ట్ సేవలు, ఇంటర్నేషనల్ ఇసిమ్, మాసానికి మూడు ఏటిఎం విత్‌డ్రాయల్ ఫీ మాఫీ వంటి ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. క్రాస్-కరెన్సీ మార్కప్ ఫీజ్ లేకపోవడం దీనిని మరింత సౌకర్యవంతంగా చేస్తుంది. ఈ కార్డుతో ప్రధాన కార్డు మరియు ఒక రిప్లేస్‌మెంట్ కార్డు వస్తుంది. ప్రారంభ ఫీజు ₹2,999 + జీఎస్టీ. ఈ వినూత్న కార్డు ఐసీఐసీఐ ఇన్‌స్టాబిజ్ యాప్‌లో అందుబాటులో ఉంది, తద్వారా వ్యాపార యజమానులు తమ ప్రయాణ ఖర్చులను సులభంగా మరియు ఆర్థికంగా నిర్వహించగలరు.

## ఓస్వాల్ కేబుల్స్ లిమిటెడ్ డిఆర్‌హెచ్‌పి ఫైల్ చేసింది

జైపూర్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న హై వోల్టేజ్ కండక్టివిటీ ఉత్పత్తుల తయారీదారు ఓస్వాల్ కేబుల్స్ లిమిటెడ్, భారత మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ వద్ద తన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి) ను ఫైల్ చేసింది. కంపెనీ రూ. 500 కోట్ల సమీకరించడానికి ప్రణాళికలు రూపొందించింది, ఇందులో రూ. 300 కోట్ల ఫ్రెష్ ఇష్యూ ద్వారా, అలాగే 22,200,000 ఈక్విటీ షేర్లకు ఆఫ్ చేయనుంది. కంపెనీ 765 కేవీ వరకు వోల్టేజ్ స్పెక్ట్రమ్‌లో ఉత్పత్తులు తయారు చేస్తుంది, ఇవి విద్యుత్ ప్రసార మరియు పంపిణీ, రెన్యూవబుల్ ఎనర్జీ, రైల్వేలు మరియు పారిశ్రామిక అవసరాల కోసం ఉపయోగించబడుతాయి. ఓస్వాల్ కేబుల్స్ విస్తృత ఉత్పత్తుల శ్రేణిని కలిగి ఉంది, వీటిలో స్టాండర్డ్ కండక్టర్లు, ఏరియల్ బంచ్ కేబుల్స్, రైల్వే సిగ్నలింగ్ కేబుల్స్, లో-వోల్టేజ్ ఎనర్జీ కేబుల్స్ మొదలైనవి ఉన్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ 27.42% రో మరియు 30.10% రోసీతో అత్యుత్తమ ఆర్థిక పనితీరును కనబరిచింది. 1992లో బంగ్లాదేశ్‌కు ఎగుమతులతో ప్రారంభించిన కంపెనీ, ఇప్పటికే 28 దేశాలకు ఉత్పత్తులు ఎగుమతి చేసింది. ఐపీఓ ద్వారా పొందిన నిధులను కొత్త యూనిట్ ఏర్పాటు, అప్పుల చెల్లింపు మరియు కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనుంది. పాంటోమాత్ క్యాపిటల్ అడ్వైజర్స్ ఈ ఐపిఓకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్.

## లీగల్లీ వీర్: అక్టోబర్ 10న థ్రిల్లింగ్ కోర్ట్ డ్రామా



రవి గోగుల దర్శకత్వం వహించిన "లీగల్లీ వీర్", ఒక ఉత్కంఠ రేకెత్తించే కోర్ట్‌రూమ్ థ్రిల్లర్‌గా అక్టోబర్ 10న లయన్స్‌గేట్ ప్లే ఓటీటీలో ప్రసారం కానుంది. ఈ చిత్రంలో న్యాయవాదిగా మలిక రామిరెడ్డి వీర్ రెడ్డి ప్రధాన పాత్ర పోషించగా, అతని పాత్ర న్యాయం, అధికారం, నైతికతల మధ్య ఘర్షణను ఆధారంగా తీసుకుని సాగుతుంది. హత్య కేసు పరిధిలోకి అడుగుపెట్టిన వీర్, అన్యాయాన్ని వెలికితీసేందుకు తన వ్యక్తిగత ధైర్యంతో వ్యవస్థను ఎదుర్కొంటాడు. ఈ చిత్రం కోర్టు గదిని యుద్ధభూమిగా చూపుతూ, న్యాయం వాస్తవం అయినా అందరికీ అందుబాటులో లేకపోవడాన్ని ప్రశ్నిస్తుంది. మోసం, కక్ష చూపులు, అన్యాయ ద్వారా భావోద్వేగాలను వ్యక్తీకరించే విధానం ఈ నాటకానికి ఇంటెన్సిటీని అందిస్తుంది. తనూజ పుట్టస్వామి, ప్రియాంక రేవ్రి, ఢిల్లీ గణేష్, లీలా సామ్సన్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపిస్తారు. దర్శకుడు రవి గోగుల ఈ సినిమాను విచారణను ఇంజిన్‌గా తీసుకొని నిర్మాణాత్మకంగా తెరకెక్కించారని, హీరో వీర్ పాత్ర ద్వారా న్యాయ వ్యవస్థపై స్పందన రేకెత్తించాలన్న ఉద్దేశంతో చూపించారని కథనంతో, నెలాఖరులో విడుదలైన కొత్త హత్యలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి తరఫున కేసు వాదించేందుకు అంగీకరించిన న్యాయవాది వీర్ ముందుకు వస్తాడు. కోర్టు గది కేసులోని చిక్కుముడులు విడదీస్తున్నప్పుడు, వీర్ నైతిక సందిగ్ధతతో, న్యాయం కోసం వెతుకులాడటం మొదలుపెడతాడు. ఈ చిత్రం చట్టపరమైన డ్రామా, మానసిక థ్రిల్లర్ అంశాలను మిళితం చేస్తుంది. ఇది ఒక ఉత్కంఠభరితమైన క్లైమాక్స్‌కు దారితీస్తుంది. దానిని మొదటి నుండి చివరి వరకు అనుభవించేలా మేము సినిమాను నిలబెట్టాము. మెలోడ్రామాను నివారించాము" అని వివరించారు.



‘మీరు ఒకరి జీవితాన్ని మార్చే సామర్థ్యంతో జన్మించారు - దానిని ఎప్పుడూ వృధా చేయకండి.” - డేల్ పార్ట్రిడ్జ్



“మీరు తిన్నప్పుడు లేదా త్రాగిన ప్రతిసారీ, మీరు వ్యాధికి ఆహారం ఇస్తున్నారు లేదా దానితో పోరాడుతున్నారు.” - హీథర్ మోర్గాన్



“ఆరోగ్యం అంటే శరీరం, మనస్సు మరియు ఆత్మ యొక్క పూర్తి ఏకీకరణ.” గ్రెగ్ ఆండర్సన్

# బీజేపీ ముందు 3 సవాళ్లు

● బీహార్ ఎన్నికలలో తేడా వస్తే మోడీ ఔట్? ● నితీశ్ అధికార పార్టీ ఓడిపోతే కేంద్రంలో బీజేపీకి పెద్ద దెబ్బే
● ఏకంగా కేంద్ర ప్రభుత్వమే కూలిపోయే పరిస్థితి ఏర్పడవచ్చంటున్న రాజకీయ విశ్లేషకులు

న్యూఢిల్లీ: బీహార్ అసెంబ్లీ ఎన్నికలు పార్లమెంట్కు పరీక్షే. కొంచెం అటూ ఇటూ అయితే ప్రధాని పదవి నుంచి మోదీ పక్కకే. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు గెలవడం జేడీయూ కంటే కేంద్రంలో బీజేపీకి చాలా ముఖ్యం. 243 నియోజకవర్గాలు ఉన్న బీహార్ రాష్ట్రంలో రాజకీయాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేయనున్నాయి. కేంద్రంలో బీజేపీ నిలబడాలంటే మెయిన్ పిల్లర్ బిహార్లో నితీశ్ కుమార్(జేడీయూ). బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీశ్ అధికార పార్టీ ఓడిపోతే కేంద్రంలో బీజేపీకి పెద్ద దెబ్బే అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏకంగా కేంద్ర ప్రభుత్వమే కూలిపోయే పరిస్థితి ఏర్పడవచ్చని అంటున్నారు. అదెలాగో ఇప్పుడు చూద్దాం..
2024 లోక్ సభ ఎన్నికల్లో బిహార్లో జేడీయూ 12 సీట్లు గెలిచింది. అయితే బీజేపీ 240 %వీూ% సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో జేడీయూ, తెలుగుదేశం పార్టీలు కీలకం అయ్యాయి. ఎన్డీయే కూటమిలో బిహార్ నుంచి జేడీయూ నితీశ్ కుమార్, జనశక్తి పార్టీ చిరాగ్ పాశ్వాన్లు భాగం. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నితీశ్ కుమార్ జేడీయూ పార్టీకి బీజేపీతో కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేన్ని సీట్లు రాకపోతే.. నితీశ్ కుమార్ కూటమి వీడే అవకాశం ఉంది. గతంలో ముఖ్యమంత్రి పదవి కోసం నితీశ్ కుమార్ కుటమినే మార్చేశారు. ప్రాంతీయ పార్టీలు లేదా ఇండియా కూటమితో కలిసే ఛాన్స్ కూడా ఉంది. అలా జరిగితే కేంద్రంలో ఎంపీల మద్దతు కూడా బీజేపీ నుంచి కాంగ్రెస్ సారథ్యంలోని షిఫ్ట్ అవుతుంది. కావున బిహార్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకోవడం నితీశ్ కుమార్ కంటే బీజేపీ పార్టీకే చాలా ముఖ్యం. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎక్కువ మంది గెలిచినా ముఖ్యమంత్రిగా మాత్రం నితీశ్ కుమారే అయ్యే ఛాన్స్ ఎక్కువగా ఉన్నాయని నిపుణులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు మంత్రి వర్గం ఏర్పాటులో కూడా బీజేపీ, జేడీయూ నాయకుల మధ్య విభేదాలు తలెత్తవచ్చు. ఎందుకంటే కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటానికి కావాల్సిన ఎంపీ స్థానాలు జేడీయూకు ఉన్నాయి. కానీ స్థానికంగా మొదటి నుంచి బీజేపీలో ఉన్న పెద్ద పెద్ద నాయకులకు అవకాశంలో రాకపోవడంతో వారి అసంతృప్తి వ్యక్తం చేయవచ్చు. బీజేపీకి ఇప్పుడు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు పెద్ద సవాలు అనే చెప్పవచ్చు. అటు కూటమి గెలుపు కోసం ప్రయత్నించాలి. అలాగే ఆ



రాష్ట్రంలో సొంత పార్టీ నాయకులను సంతృప్తి పరచాలి. ఈ బిహార్ అసెంబ్లీ ఎన్నికలు 2025లో ఎన్డీయే కూటమి సత్తా చాటకుంటే.. నితీశ్ కుమార్ కూటమి మారే అవకాశం ఉంది.పార్లమెంట్ ఎన్నికల సమయంలో చిరాగ్ పాశ్వాన్, నితీశ్ కుమార్ పార్టీలు కలిసి పని చేసినా.. అసెంబ్లీ ఎన్నికలు వచ్చే సరికీ వారి మధ్య సయోధ్య కుదరడం లేదు. దానికి మంచి ఉదాహరణ ఇటీవల కేంద్ర మంత్రి, జనశక్తి పార్టీ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ అధికార పార్టీపై చేసిన ఆరోపణలే. బిహార్లో శాంతిభద్రతలు నెలకొల్పడంలో అధికార పార్టీ ఫెయిల్ అయ్యిందని ఆయన అన్నారు. అంతే కాదు రాష్ట్ర మంత్రి వర్గంపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ వస్తున్నారు.



# 17- 22 వరకు తెరవనున్న శబరిమల ఆలయం

● ఐదు రోజుల పాటు అయ్యప్పదర్శనానికి సన్నాహాలు
● బంగారు పూత వివాదంపై సిట్ దర్యాప్తునకు ఆదేశించిన హైకోర్టు

తిరువనంతపురం : శబరిమల అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్. కేరళ పతనంతిట్ట జిల్లాలోని శబరిమల అయ్యప్ప ఆలయాన్ని తులం మాస పూజల కోసం అక్టోబర్ 17- 22 వరకు తెరవనున్నారు. అక్టోబరు 17న సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరవనున్నట్లు ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు (టీడీబీ) ప్రకటించింది. ఉదయాస్తమాన పూజ, పడిపూజ, కలశాభిషేకం, పుష్పాభిషేకం వంటి ఐదు రోజుల ప్రత్యేక ఆచారాల తర్వాత అక్టోబర్ 22న రాత్రి 10 గంటలకు మూసివేస్తామని తెలిపింది. ఈ మేరకు ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు ప్రకటన విడుదల చేసింది.
‘పారదర్శకతతో అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం’: మరోవైపు, శబరిమల గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలకు బంగారు పూతపూసిన రాగి తాపడాలను ఆలయం తెరిచిన వెంటనే అంటే అక్టోబర్ 17న ఏర్పాటు చేస్తామని ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు స్పష్టం చేసింది. కేరళ హైకోర్టు, ఆలయ ప్రధాన పూజారి నుంచి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువు తగ్గడంపై జరుగుతున్న వివాదంపై కేరళ దేవస్వమ్ మంత్రి కె. రాధాకృష్ణన్ స్పందించారు. శబరిమల వద్ద అన్ని కార్యకలాపాలు పూర్తి పారదర్శకతతో జరుగుతున్నాయని చెప్పారు. ఈ అంశంపై హైకోర్టు పూర్తి విచారణకు ఆదేశించిందని, నివేదికను అందిన తర్వాత నిందితులపై తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇలా టికెట్లు బుక్ చేసుకోవచ్చు శబరిమల అయ్యప్పను దర్శించుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా వర్చువల్ క్యూ విధానంలో దర్శన టికెట్లు పొందొచ్చు. తులం మాస దర్శనం కోసం బుకింగ్లు సోమవారం సాయంత్రం 5 గంటలకు అధికారిక వెబ్ సైట్ ద్వారా ప్రారంభమయ్యాయి. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలకు ఆన్లైన్ బుకింగ్ నుంచి మినహాయింపును ఇచ్చారు. ప్రస్తుతం వర్చువల్ క్యూ వ్యవస్థను నిర్వహిస్తున్న కేరళ పోలీసులు భక్తుల భద్రత గురించి చర్యలు తీసుకుంటున్నారు. సజావుగా తీర్థయాత్ర అనుభవాన్ని పొందడానికి భక్తుల సహకారం కూడా తమకు అవసరమని తేల్చిచెప్పారు. రోజువారీ యాత్రికుల సంఖ్యను పరిమితం చేసే వర్చువల్ క్యూ వ్యవస్థను, అంచనా వేసిన రద్దీని నిర్వహించడానికి అమలు చేస్తున్నారు.సిట్ దర్యాప్తునకు ఆదేశించిన హైకోర్టుకేరళలోని శబరిమల ఆలయంలోని స్వర్ణతాపడం వివాదం విషయంలో కేరళ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివాదాన్ని పరిశీలించడానికి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దర్యాప్తు నివేదికను ఒక నెలలోపు సమర్పించాలని, దానిని బహిర్గతం చేయకూడదని నొక్కి చెప్పింది. ఐదుగురు సభ్యులతో కూడిన ఈ సిట్కు ఏడీజీపీ హెచ్ వెంకటేశ్ నేతృత్వం వహిస్తారు. స్వర్ణతాపడంపై ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు విజిలెన్స్ టీమ్ జరిపిన ప్రాథమిక విచారణ నివేదికను పరిశీలించిన అంతరం కేరళ హైకోర్టు కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ప్రముఖ శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువు తగ్గడంపై కోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటన భారత శిక్షాస్మృతి (ఐపీసీ) ప్రకారం తీవ్రమైన నేరంగా పరిగణిస్తామని పేర్కొంది.
అసెంబ్లీలో గందరగోళం మరోవైపు, శబరిమల ఆలయంలోని గర్భగుడిలో ఉపయోగించిన స్వర్ణ తాపడాలు అదృశ్యమయ్యాయనే ఆరోపణలపై కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కేరళ అసెంబ్లీలో నిరసన చేపట్టింది. ఆలయంలో జరిగిన తీవ్రమైన ప్రజా విశ్వాస ఉల్లంఘనపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అలాగే బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేస్తూ స్పీకర్ వెల్లోకి దూసుకెళ్లారు. దీంతో సభలో కాసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. స్పీకర్ ఏఎన్ షంషేర్ ప్రశ్నోత్తరాలను నిలిపివేసి, సభను కాసేపు తాత్కాలికంగా వాయిదా వేశారు.

**అసలేం జరిగిందంటే?**

2019లో చెన్నై వర్క్ షాపుకు గోల్డ్ ప్లేటింగ్ కోసం అయ్యప్ప ఆలయంలోని స్వర్ణ తాపడాలను పంపారు. అయితే వీటి నిర్వహణలో అవకతవకలు జరిగాయని ఇటీవల టీడీబీ విజిలెన్స్ నివేదికలో వెల్లడైంది. బంగారం బరువులో వ్యత్యాసాలు కనిపించాయి. ఇక 2019లో ఆలయానికి తాను విరాళంగా ఇచ్చిన రెండు బంగారు తాపడాలు కనిపించడం లేదని ఉన్నికృష్ణన్ పొట్టి ఆరోపించిన తర్వాత వివాదం మరింత తీవ్ర రూపం దాల్చింది. ఈ క్రమంలో కేరళ హైకోర్టు ఈ అంశంపై సిట్ విచారణకు ఆదేశించింది.

# నేడు భారత్‌కు బ్రిటన్ ప్రధాని రాక

● భారత్ - యుకెల నడుమఉచిత వాణిజ్య ఒప్పందం జరిగే అవకాశం ● పెట్టుబడి, సాంకేతిక సహకారం పైనా ఒప్పందాలు
● యుకె టెక్నాలజీ సెక్యూరిటీ ఇనిషియేటివ్ పైనా చర్చలు ● 90% కంటే ఎక్కువ వస్తువులపై సుంకాలు తొలగే ఛాన్స్
● రాబోయే 10 ఏళ్లలో అన్ని రంగాలలో సహకారాన్ని విస్తరించాలని లక్ష్యం

న్యూఢిల్లీ : బ్రిటిన్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ ప్రధానమంత్రి అయిన తర్వాత మొదటిసారి భారతదేశ పర్యటనకు రానున్నారు. ఇంతకీ ఆయన దేశంలో ఎప్పుడు పర్యటించనున్నారో తెలుసా.. రేపటి నుంచే. ఆయన అక్టోబర్ 8 నుంచి 9 వరకు దేశంలో . ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి కీర్ స్టార్మర్ భారత్ పర్యటనకు వస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ పర్యటన సందర్భంగా వాణిజ్యం, పెట్టుబడి, సాంకేతిక సహకారంతో సహా రెండు దేశాల మధ్య కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. భారతదేశం-యుకె ఉచిత వాణిజ్య ఒప్పందం అని కూడా పిలువబడే.. భారతదేశం-యుకె సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం గురించి కూడా ఇరుదేశాధినేత సమావేశంలో చర్చించనున్నారు.
ఆమోదం వస్తే.. సుంకాలు తొలిగిపోనున్నాయి : ఈ ఒప్పందం బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదం పొందితే రెండు దేశాల మధ్య 90% కంటే ఎక్కువ వస్తువులపై సుంకాలను తొలగిస్తుంది. స్టార్మర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గురువారం ముంబైలో జరిగే గ్లోబల్ ఫిన్టెక్ ఫెస్ట్కి హాజరుకానున్నారు. అక్కడ వారు భారతదేశం-యుకె టెక్నాలజీ సెక్యూరిటీ ఇనిషియేటివ్ గురించి చర్చిస్తారు. ఈ చొరవ టెలికాంలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్నాలజీ వంటి కీలకమైన ఖనిజాల రంగాలలో సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ పర్యటనలో బ్రిటిష్ ప్రధానమంత్రితో పాటు 100 మందికి పైగా వ్యాపార నాయకులు, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్లు, సాంస్కృతిక ప్రముఖులు రానున్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 23 %-% 24 తేదీలలో అధికారిక పర్యటన కోసం %ఖఖ%ని సందర్శించారు.భారతదేశం -యుకె మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం విజన్ 2025 రోడ్మ్యాప్ను ముందుకు తీసుకెళ్లడంపై ఇరుదేశాలు దృష్టి పెడుతున్నాయి. ఈ దార్శనికత ప్రకారం.. రెండు దేశాలు రాబోయే 10 ఏళ్లలో అన్ని రంగాలలో సహకారాన్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. యుకె -ఇండియా బిజినెస్ కౌన్సిల్ ఛైర్మన్ రిచర్డ్ హీల్డ్ మాట్లాడుతూ.. ఈ పర్యటన రెండు దేశాల మధ్య



భాగస్వామ్య శ్రేయస్సుపై ఆధారపడి ఉందని అన్నారు. యుకె ప్రభుత్వ డేటా ప్రకారం.. భారతదేశం %-% యుకె మధ్య మొత్తం వాణిజ్యం ఇప్పుడు దాదాపు 44.1 బిలియన్ యూరోలు (సుమారు ?4.5 లక్షల కోట్లు) ఉంది. తాజా బ్రిటన్ ప్రధాని పర్యాటన ఉద్దేశం ఏమిటంటే 2030 నాటికి ఈ వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే బ్రిటిష్ ఎయిర్వేస్ సీఈఓ సీన్ డోయల్ కూడా భారతదేశానికి విమానాలను విస్తరించే ప్రణాళికలను ప్రకటించారు. ప్రస్తుతం ఈ ఎయిర్లైన్ ఐదు ప్రధాన భారతీయ నగరాల (ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై) నుంచి వారానికి 56 విమానాలను నడుపుతోంది.



# సాంకేతిక ఆధారంగానే ఆధునిక యుద్ధాలు

● ఆయుధ కొనుగోళ్లలో స్వావలంబనకు పెద్దపీట
● ఢిల్లీలో జరిగిన రక్షా నవాచార్ సంవాద్ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్నాథ సింగ్

న్యూఢిల్లీ : జాతీయ భద్రత సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆయుధ కొనుగోళ్లలో స్వావలంబనకు పెద్దపీట వేస్తున్నట్లు రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశీయ సంస్థల నుంచి రూ.1.20లక్షల కోట్లు విలువ చేసే ఆయుధాలు కొనుగోలు చేసినట్లు చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన మూడు ప్రధాన లక్ష్యాల ప్రాధాన్యత గురించి వివరించారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్నాథ్ సింగ్ మాట్లాడుతూ కీలకమైన రక్షణ సామర్థ్యాల్లో స్వావలంబన సాధించాలని పేర్కొన్నారు. యుద్ధరంగంలో మారుతున్న పరిస్థితుల పట్ల ప్రభుత్వం పూర్తి అవగాహనతో ఉందన్నారు.’భారత్ ఇప్పటికే ఆధునిక సాంకేతిక రంగాలలో ముందంజలో ఉంది. కానీ దేశాన్ని అగ్రగామిగా మార్చడానికి కొత్త, ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానాల్లో మరింత అభివృద్ధి సాధించాలి. 2047 నాటికి వికసిత్ భారత్ మారాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నప్పుడు మూడు ప్రధాన అంశాలను గుర్తుంచుకోవాలి. మొదటిగా కీలక రక్షణ సామర్థ్యాలలో ఉన్నత స్థాయి స్వావలంబన సాధించాలి. రెండవది, రక్షణ రంగంలో ప్రపంచ ఎగుమతిదారుగా మారాలి. మూడవది, ఆధునిక సాంకేతిక రంగాలలో భారత్ను ముందుకు తీసుకెళ్లేందుకు, కొత్త, ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానాల్లో పురోగతి సాధించాలి. ఈ మూడు లక్ష్యాలను చేరుకోగలిగితే, భారత్ను 2047 నాటికి వికసిత దేశంగా మాత్రమే కాకుండా, రక్షణ ఆవిష్కరణలో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా మార్చవచ్చు’ అని రాజ్నాథ్ సింగ్ అన్నారు.ఆధునిక యుద్ధాలు సాంకేతికత ఆధారంగా మారిపోయాయని మంత్రి రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఈ మార్పును స్పష్టంగా చూశామని చెప్పారు. డ్రోన్లు, యాంటీ-డ్రోన్ వ్యవస్థలు, వైమానిక రక్షణ వ్యవస్థలు వంటి నాన్-కాంటాక్ట్ వార్ఫేర్ ప్రాముఖ్యత గణనీయంగా పెరిగిందని తెలిపారు. ఫలితంగా సవాళ్లు, బాధ్యతలు రెండు కూడా పెరిగాయని చెప్పారు. మనం ప్రస్తుత అత్యాధునిక సాంకేతికతలు ఏఐ, క్వాంటం టెక్నాలజీ వంటి వాటిని నేర్చుకోవాలని చెప్పారు. వాటినే కాకుండా ప్రపంచంలో ఇంకా ఆవిష్కరించని భవిష్యత్ సాంకేతికతలపైనా కూడా దృష్టి పెట్టాలని రాజనాథ్ సింగ్ పేర్కొన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశీయ సంస్థల నుంచి రూ.1.20లక్షల కోట్లు విలువ చేసే ఆయుధాలు కొనుగోలు చేసినట్లు రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. ‘2021-22లో దేశీయంగా ఆయుధాల కొనుగోళ్లు దాదాపు రూ.74వేల కోట్లు ఉండేవి. కానీ 2024-25లో దేశీయంగా ఆయుధాల కొనుగోళ్లు రూ.1.20లక్షల కోట్లకు చేరాయి. ఈ మార్పు కేవలం డేటా మాత్రమే కాదు ప్రభుత్వ ఆలోచన విధానం కూడా. ఏటా రక్షణ శాఖ చేసే ఆయుధ కొనుగోళ్లలో 25శాతం సూక్ష్మ, చిన్న సంస్థల నుంచి సేకరించాలని విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం 350కిపైగా రక్షణ పరికరాలను సూక్ష్మ, చిన్న సంస్థల నుంచే కొనుగోలు చేస్తున్నాం. విధానపరమైన సంస్కరణల ద్వారా రక్షణ శాఖ ఆయుధ సరఫరా చైన్లో అన్నిసంస్థలను భాగస్వాములను చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం’ అని రాజ్నాథ్ సింగ్ వివరించారు.

# చైనాకు పాకిస్తాన్ నమ్మకద్రోహం

● అమెరికాతో కలిసి “పస్నీ” ఓడరేవు నిర్మాణం
● చైనా గ్వాదర్, భారత్ చాబహార్ పోర్టులకు సమీపంలోనే పస్నీ

న్యూఢిల్లీ : ద్రోహం, వంచనకు మారుపేరు “పాకిస్తాన్”. ఇన్నాళ్లు కష్టకాలంలో ఆర్థికంగా, సైనికంగా రక్షిస్తూ వస్తున్న డ్రాగన్ కంట్రీ చైనాకు పాకిస్తాన్ నమ్మకద్రోహం చేస్తోంది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్లు అమెరికా పంచన చేరి, చైనా ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు. రెండు దేశాల మధ్య పాకిస్తాన్ డేంజరస్ గేమ్ ఆడుతోంది. ఇటీవల, పాకిస్తాన్ ట్రంప్తో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతోంది. ముఖ్యంగా, ఇరు దేశాల మధ్య “ఖనిజ ఒప్పందం” కుదిరింది. దీంతో బలూచిస్తాన్ ప్రాంతంలోని రేర్ ఎర్త్ మినరల్స్, రాగి వంటి లోహాలను అమెరికా కొల్లగొట్టడానికి చూస్తోంది. దీనికి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రత్యక్షంగా సహకరిస్తోంది.“పస్నీ”తో చైనాకు వెన్నుపోటు:పాకిస్తాన్ ద్వారా అరేబియా సముద్రానికి మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని 60 బిలియన్ డాలర్లతో చైనా “చైనా-పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్(%జుజుజు%)”ను ప్రారంభించింది. బలూచిస్తాన్లో గ్వాదర్ పోర్టును నిర్మించింది. అయితే, ఇప్పుడు ఈ గ్వాదర్ పోర్టుకు కేవలం 70 మైళ్ల దూరంలో అమెరికాతో కలిసి “పస్నీ” ఓడరేవును నిర్మించేందుకు పాకిస్తాన్ సిద్ధమైంది. ఇది భారత్ ఇరాన్లో నిర్మిస్తున్న చాబహార్ పోర్టుకు కేవలం 178 మైళ్ల దూరంలోనే ఉంది.చైనా, భారత్, ఇరాన్, ఇరాన్, సౌదీ అరేబియా వంటి దేశాలకు కీలమైన ఈ వ్యూహాత్మక స్థానాన్ని పాకిస్తాన్ అమెరికాకు స్థానం కల్పిస్తోంది. ఈ ఓడరేవు అరేబియా, హిందూ మహాసముద్రంలోని సముద్ర భద్రతకు కూడా చిక్కులు కల్పిస్తుంది. ఈ పస్నీ ఓడరేవు ద్వారా బలూచిస్తాన్లోని ఖనిజ సంపదను అమెరికాకు తరలించవచ్చని పాకిస్తాన్ భావిస్తోంది. అయితే, ఇప్పటి వరకు దీనిపై రెండు దేశాలు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఒక వేళ కార్యరూపం దాల్చితే, చైనాతో పాటు భారత్ ప్రయోజనాలకు కూడా తీవ్ర భంగం కలిగించవచ్చు. దీని నిర్మాణానికి 1.2 బిలియన్ డాలర్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు.ఈ ఓడరేవు బ్యాటరీ టెక్నాలజీ, క్షిపణుల తయారీ, అధునాతన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల్లో ఉపయోగించే రాగి, యాంటిమోనీ, నియోడైమియం వంటి ఖనిజాల ఎగుమతులకు గేట్-వేగా మారుతుంది. సెప్టెంబర్ 8, 2025న, పాకిస్తాన్ మిలిటరీ ఇంజనీరింగ్ కార్ప్స్ %వి%500 మిలియన్ల అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. పాకిస్తాన్ ఈ ఖనిజాల షిప్మెంట్ను మిస్సోరీకి చెందిన %ఖూ% స్ట్రాటజిక్ మెటల్స్ (%ఖూావీ%)కి ఎగుమతి చేసింది.భారత్కు ఇబ్బందులే:అమెరికా, పాకిస్తాన్ స్నేహం భారత్కు ఇబ్బందులు తెచ్చిపెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే అమెరికా మద్దతుతో పాక్ బలుపు మాటలు మాట్లాడుతోంది. ఇక పస్నీ ద్వారా భారత వ్యూహాత్మక ఓడరేవు



చాబహార్ని కౌంటర్ చేయవచ్చు. అమెరికా స్నేహం పాకిస్తాన్కు మిలిటరీ, ఇంటెలిజెన్స్ వంటి వ్యూహాత్మక సహకారాన్ని అందించవచ్చు. ఈ చర్యల ద్వారా పాకిస్తాన్ రక్షణ ఒప్పందాలను మెరుగుపరుచుకోవచ్చు.మెటల్స్ (%ఖూావీ%)కి ఎగుమతి చేసింది.భారత్కు ఇబ్బందులే:అమెరికా, పాకిస్తాన్ స్నేహం భారత్కు ఇబ్బందులు తెచ్చిపెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే అమెరికా మద్దతుతో పాక్ బలుపు మాటలు మాట్లాడుతోంది. పాకిస్తాన్ భౌగోళిక రాజకీయ విశ్వాసాన్ని పెంచుతుంది. భారత్తో పోలిస్తే తన స్థానాన్ని బలోపేతం చేస్తుంది. ఈ చర్యలు ఇరాన్కు కూడా ప్రమాదకరమై. ఇరాన్ షిప్పింగ్ లైన్లపై అమెరికా నిఘా పెరుగుతుంది.

# ఓటర్ గందరగోళం దేనికి?

● బీహార్‌లో తొలగించిన ఓట్లు ఎన్ని? ● అక్టోబర్ 9 నాటికి పూర్తి వివరాలను సమర్పించండి ● సర్‌పై ఈసీకి సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు




న్యూఢిల్లీ : బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా తొలగించిన 3.66 లక్షల ఓట్ల వివరాలను వెల్లడించాలని ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించింది. అక్టోబర్ 9 నాటికి పూర్తి వివరాలను కోర్టుకు సమర్పించాలని ఎన్నికల సంఘానికి స్పష్టం చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమల్యా బాగ్చితో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. దీనిపై స్పందించిన ఈసీ, %వా×=%లో భాగంగా విడుదల చేసిన తుది జాబితాలో చాలా మంది కొత్త ఓటర్లు ఉన్నారని సుప్రీంకోర్టుకు చెప్పింది. ఓటరు జాబితా నుంచి తొలగించిన వారి నుంచి ఇప్పటి వరకు ఫిర్యాదు, అప్పీల్ రాలేదని కోర్టుకు తెలిపింది.”కోర్టు ఆదేశాలు ఎన్నికల ప్రక్రియకు మరింత పారదర్శకతను కల్పిస్తాయి. ముసాయిదాలో 65 లక్షల ఓట్లను తొలగించినట్లుగా కనిపిస్తోంది. ఎవరు చనిపోయినా, వలస వెళ్లినా తొలగించండి. దానికి ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ ఎవరినైనా ఓటరుగా తొలగిస్తుంటే అందుకు సంబంధించిన రూల్ 21 ప్రకారం అనుసరించండి. ఎవరినైనా తొలగిస్తే వారి వివరాలను ఎన్నికల కార్యాలయాల్లో పెట్టాలని కూడా చెప్పాం. తాజాగా విడుదల చేసిన తుది జాబితాతో ముసాయిదాను పోల్చి చూస్తే ఓటర్ల సంఖ్యలో తేడాలు ఉన్నాయి. ఈ గందరగోళాన్ని నివారించడానికి ఈ వివరాలను బహిర్గతం చేయండి.” అని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది 3.66 లక్షల మంది పేర్లను తొలగించామన్న ఈసీ : అంతకుముందు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ 3.66 లక్షల మంది పేర్లను తొలగించామని తెలిపారు. భారతీయులు కానివారు, మరణించినవారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోయినవారు, ఓటరుగా ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేరు నమోదు చేసుకున్నవారి పేర్లనే తొలగించామని చెప్పారు. “ఆగస్టులో ముసాయిదా ప్రచురణకు ముందే బిహార్ ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది పేర్లను తొలగించాం. నెల రోజుల పాటు సాగిన ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియతో మరో 3.66 లక్షల మంది పేర్లను తొలగించాం. తమ పేరును తప్పుగా తొలగించినట్లు ఎవరైనా భావిస్తే సంబంధిత జిల్లా ఎన్నికల కార్యాలయాల్లో దరఖాస్తు సమర్పించుకోవచ్చు” అని జ్ఞానేశ్కుమార్ తెలిపారు. రెండు దశల్లో బిహార్ ఎన్నికలు కాగా, ఇప్పటికే బిహార్లో ఎన్నికల నగారా మోగింది. రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. నవంబర్ 6, నవంబర్ 11న ఓటింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామని, 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని తెలిపారు. ఓటర్లలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారు.

# నాలుగు రైల్వే ప్రాజెక్టులకు కేబినెట్ అమోదం

●దేశంలో రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయటమే లక్ష్యం
● ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ ● కీలకమైన మల్టీ-ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్



న్యూఢిల్లీ: దేశంలో రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ నాలుగు కీలకమైన మల్టీ-ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల అంచనా వ్యయం సుమారు రూ.24,634 కోట్లు. ఈ భారీ పెట్టుబడితో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లోని 18 జిల్లాల్లో రైల్వే నెట్వర్క్ సామర్థ్యం పెరగనుంది.
మొత్తం 894 కిలోమీటర్ల మేర విస్తరించనున్న ఈ నాలుగు ప్రాజెక్టుల వివరాలు..
వర్ధా - భూసావాల్: 3వ, 4వ లైన్ (మహారాష్ట్ర) - 314 కి.మీ.
గోండియా - డొంగార్గఢ్: 4వ లైన్ (మహారాష్ట్ర ఛత్తీస్గఢ్) - 84 కి.మీ.
వడోదర - రాత్లాం: 3వ, 4వ లైన్ (గుజరాత్ మధ్యప్రదేశ్) - 259 కి.మీ.ఇటార్సీ - భోపాల్ - బీనా: 4వ లైన్ (మధ్యప్రదేశ్) - 237 కి.మీ.
ఈ కొత్త లైన్ల నిర్మాణంతో రైల్వే నెట్వర్క్పై రద్దీ తగ్గి, ప్రయాణికుల, సరుకు రవాణా వేగం, సామర్థ్యం మెరుగుపడుతుంది. ఈ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రాజెక్టులు బొగ్గు, కంటైనర్లు, సిమెంట్, ఉక్కు వంటి ఉత్పత్తుల రవాణాకు అత్యంత కీలకమైన మార్గాలు. ఈ లైన్ల విస్తరణ ద్వారా ఏటా అదనంగా 78 మిలియన్ టన్నుల సరుకు రవాణా సామర్థ్యం పెరుగుతుందని అంచనా. అలాగే, ‘పీఎం-గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్’ కు అనుగుణంగా ఈ ప్రాజెక్టులను రూపొందించారు. పర్యావరణ అనుకూలమైన రైల్వే రవాణా ద్వారా ఇంధన దిగుమతులు తగ్గి, కర్బన ఉద్గారాలు తగ్గుతాయని రైల్వే శాఖ తెలిపింది. మొత్తం మీద ఈ అభివృద్ధి పనులు ఆయా రాష్ట్రాల ప్రజలకు మెరుగైన కనెక్టివిటీ, ఆర్థిక ప్రయోజనాలను అందించనున్నాయి.

# అది సిరప్ కాదు.. ప్రాణాలు తీసిన విషం.. పాపం చిన్నారులు




న్యూఢిల్లీ : చూస్తూ చూస్తూ విషాన్ని ఎవరూ తాగరు. ఎదుటివారు తాగాలని కూడా కోరుకోరు. కానీ మన ప్రభుత్వాలు అలా చూస్తూ ఇక ఉండిపోయాయి. సిరప్ రూపంలో ఉన్న విషం తాగుతుంటే నిశ్శబ్దాన్ని నటించాయి. ఫలితంగా చాలా మంది పిల్లల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ వ్యవహారంలో ప్రభుత్వానిది సింహభాగం తప్పుంటే.. తయారుచేసిన కంపెనీ, రాసిన వైద్యులు ఈ దారుణంలో పాలుపంచుకున్నారు.ప్రస్తామన దేశ వ్యాప్తంగా ఇప్పుడు కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గురించి విపరీతమైన చర్చ నడుస్తోంది. ఎందుకంటే ఈ సిరప్ తాగి మన దేశ వ్యాప్తంగా 15 మంది చిన్నారులు బలయ్యారు. వీరంతా కూడా ఐదు సంవత్సరాలలోపు వారే. కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లో ప్రమాదకరమైన రసాయనాలు ఉన్నాయి. వాస్తవానికి దగ్గు మందులు రసాయనాలు కలపడం నిషేధం. కానీ ఆ కంపెనీ ఆ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కింది. అంతేకాదు అడ్డగోలుగా కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లు విక్రయించింది. వైద్యులకు తాయిలాలు ఎర వేసి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ ను పిల్లలు తాగేలా చేసింది.మొదట్లో కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ తాగిన పిల్లలు బాగానే ఉన్నారు. ఆ తర్వాత అందులో ఉన్న రసాయనాలు వారి శరీరాల మీద ప్రభావం చూపించడం మొదలుపెట్టాయి. దగ్గు తగ్గడం మాట అటు వంచితే.. చివరికి వారి ప్రాణాలు పోయాయి. 2022లో మన దేశం నుంచి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గాంబియా దేశానికి ఎగుమతి అయ్యాయి. అక్కడ దాదాపు డజన్ మంది పిల్లలు చనిపోయారు. అయినప్పటికీ ఆ దారుణం నుంచి మన దేశం పాఠాలు నేర్చుకోలేదు.

# న్యాయ పోరాటం చేస్తాం

● మేము అగ్రకుల రిజర్వేషన్లు అడ్డుకోలే ● పట్టుమని పది శాతం లేని మీకు 10 శాతం రిజర్వుషన్లు
● 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వుషన్లు ఇవ్వొద్దా ● రిజర్వేషన్లపై 30 బీసీ సంఘాల కేసులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు 42 శాతం రిజర్వేషన్ల కేసులో 30 కి పైగా బీసీ సంఘాలు నేడు హైకోర్టులో ఇంప్లీడ్ కేసులు వేశారు. రోజురోజు బీసీల కేసులకు బలం పెరిగింది..కేసులో ఇంప్లీడ్ అయిన వారిలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య.., గుజ్జ కృష్ణ - కన్వీనర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, గుజ్జ సత్యం - ఉపాధ్యకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, పగడాల శ్రావణి ప్రధాన కార్యదర్శి, తెలంగాణా బి.సి మహిళా సంఘం రామ్మూర్తి గౌడ్ అధ్యకులు- బీసీ విద్యార్థి యువజన సంఘం, రాజేందర్ - అధ్యక్షులు, తెలంగాణా బి.సి సంఘం, అనంతయ్య అధ్యక్షులు, తెలంగాణా బి.సి ఐఖ్యవేదిక, అల్లంపల్లి రామకోటి - అధ్యక్షులు, తెలంగాణా బి.సి సంక్షేమ సంఘం, చెరుకు మణికంఠ తెలంగాణా బి.సి. కార్మిక సంఘం, నీల వెంకటేష్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణా బి.సి సంక్షేమ సంఘం, భుప్రీష్ సాగర్ అధ్యక్షులు, గ్రేటర్ హైదరాబాద్, పగిళ్ళ సతీష్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ బి.సి విద్యార్థి సంఘం, భాస్కర్ ప్రజాపతి - కన్వీనర్, తెలంగాణా బి,సి యువజన సంఘంతో0దితర : తదితర సంఘ నాయకులూ పెద్ద ఎత్తున కేసులు వేశారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి 6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని



కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోదాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారు.బీసీ ల రిజర్వుషన్లు అడ్డుకుంటే సహించేది లేదని బీసీ లు హెచ్చరించారు.

## బీసీ రిజర్వేషన్ల జీవోను హైకోర్టు కొట్టేస్తే దానికి బీజేపీ పార్టీ బాధ్యత వహించాలి

● బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చకుండా మోసం చేసింది కూడ బీజేపీనే ● రాష్ట్ర గవర్నర్‌ను కేంద్ర మంత్రులు కలిస్తే గంటలో బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం పొందేది ● ఈరోజు రాష్ట్రంలో జరిగిన బీసీల ఆందోళనలు ఆరంభం మాత్రమే..
● బీసీ రిజర్వేషన్‌లు ఒక్క శాతం తగ్గిన రాష్ట్రం అగ్నిగుండమే ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్
● రేపు హైకోర్టులో బీసీలకు న్యాయం జరుగుతుందని పూర్తి విశ్వాసంతో ఉన్నాం మాజీ ఎంపీ వీహెచ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని గత ఇరవై నెలలుగా బీసీ సమాజం ముక్తకంఠంతో కోరుతుంటే బిజెపి ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని, దీనితో రిజర్వేషన్ వ్యతిరేకులు న్యాయస్థానాలను వేదికగా చేసుకొని బీసీల రిజర్వేషన్ల లకు గండి కొట్టాలని చూస్తున్నారని బీసీ రిజర్వేషన్లు ఒక్క శాతం దగ్గర రాష్ట్రం అగ్నిగుండగా మారుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు నేడు బీసీ సంక్షేమ సంఘం ఇచ్చిన పిలుపుమేరకు బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని రెడ్డి జాగృతి చేస్తున్న కుట్రలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పూలే అంబేద్కర్ విగ్రహాల ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు అందులో భాగంగా హైదరాబాదులోని అంబర్పేటలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ముందు బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ వి హనుమంతరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి రెండు నాలుకల విధానం వల్ల బీసీ రిజర్వేషన్లకు పై తమకున్న వ్యతిరేక భావనతోనే ఢిల్లీలో రాష్ట్రపతి గల్లీలో గవర్నర్ బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపడం లేదని రాష్ట్రపతి భవన్ ను రాజభవన్ ను ప్రభావితం చేస్తున్న అదృశ్య శక్తి బిజెపి అని ఆయన ఆరోపించారు బిజెపికి చిత్తశుద్ధి ఉంటే కనీసం గవర్నర్ కలిసి బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదముద్ర వేయించేవారని కానీ ఆ పని బిజెపి చేయడం లేదని ఆయన అన్నారు బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ లేదని రెడ్డి జాగృతి కి చెందిన రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టుల ను వేదికగా చేసుకుని బీసీలను రాజకీయంగా అణచివేయాలని కుట్రలకు పాల్పడుతున్నారని వారి కుట్రలను ఎండగట్టి బీసీ రిజర్వేషన్లను రక్షించుకుంటామని ఆయన తెలిపారు బీసీ రిజర్వేషన్ల పై ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పూలే అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలకు నిర్వహించామని ఇది బీసీ ఉద్యమానికి ఆరంభం మాత్రమేనని, రాష్ట్రంలో ఒక్క శాతం తగ్గిన భవిష్యత్తులో రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంతరావు మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లు కాపాడుకోవాలని న్యాయస్థానాలు బీసీలకు న్యాయం చేస్తాయని తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని రేపు హైకోర్టులో జరిగే విచారణ కోసం తాము ఎదురు చూస్తున్నామని ఆయన అన్నారు బీసీల కు న్యాయం జరిగే వరకూ బీసీలంతా పార్టీలకతీతంగా ఏకమై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దిడ్డి రాంబాబు, మాజీ కార్పొరేటర్ గరిగంటి రమేష్, శ్రీకాంతు గౌడ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందరం గణేష్ చారి,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు మురళీకృష్ణ,గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దిటి మల్లయ్య, బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగి శ్రీనివాస్ గౌడ్ ,విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కౌల్లె జగన్నాథం, భూదాని సదానందం, మాదేశి రాజేందర్, పానుగంటి విజయ్ గౌడ్ , బూడిద మల్లికార్జున యాదవ్, గూడూరు భాస్కర్ మేరు, సమత యాదవ్, సంధ్యారాణి, జిల్లెల నరసింహ, ఏం అశోక్, బాబూరావు, శైలజ, విజయలక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## హేతుబద్ధ వినియోగంతోనే రక్త సరఫరా కొరతను అధిగమించవచ్చు

● రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
● 85 శాతం యువత రక్తదానం చేయడానికి ఆసక్తి చూపకపోవటం విచారం, ముందుకు రావాలని పిలుపు
● డబ్ల్యు.హెచ్.వో. ప్రమాణాలకు అనుగుణంగా రక్త సరఫరాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందంజలో ఉందని వెల్లడి




సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : సుమారు 140 కోట్లకు పైగా జనాభా ఉన్న మన దేశంలో రక్త అవసరాన్ని తీర్చడం అంత సులభం కాదని, ఇలాంటి పరిస్థితుల్లో "హేతుబద్ధ వినియోగం" అనేది ఒక జీవన విధానంగా మారాలని, తద్వారా రక్త సరఫరా కొరతను అధిగమించవచ్చని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మన దేశంలో ఏటా అవసరమైన రక్త పరిమాణం సుమారు 1.5 కోట్ల యూనిట్లు అంచనా కాగా, దేశవ్యాప్తంగా 10 నుంచి 40 లక్షల యూనిట్ల కొరత ఉందని నివేదికలు చెబుతున్నాయని వివరించారు. డబ్ల్యు.హెచ్.వో. ప్రమాణాలకు అనుగుణంగా జనాభాలో కనీసం 1 శాతం మంది రక్తదాతలుగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందని, దాని ప్రకారం, ఆంధ్రప్రదేశ్లో 5.3 లక్షల యూనిట్లు అవసరం కాగా, గత ఆర్థిక సంవత్సరంలో 7 లక్షల యూనిట్లకు పైగా సేకరించగలిగామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రక్త మార్పిడి సేవల విభాగం, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాడిసన్ బ్లూ రిసార్ట్ లో "రక్తం, రక్త ఉత్పత్తుల హేతుబద్ధ వినియోగం" అనే అంశంపై ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ వర్క్షాప్ ప్రారంభోత్సవంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ వర్క్షాప్ ద్వారా రక్త వినియోగంలో శాస్త్రీయ దృక్పథం, మానవతా దృక్పథం రెండింటినీ సమన్వయం చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. రక్తం జీవానికి ఆధారం, మన ఉనికికి ప్రాణాధారం అని అభివర్ణించారు. రక్తం, దాని ఉత్పత్తులను హేతుబద్ధంగా వినియోగించడం అంటే సరైన సమయంలో, సరైన వ్యక్తికి, సరైన రక్త భాగాన్ని అందించడమని స్పష్టం చేశారు. ఎర్ర రక్త కణాలు, ప్లేట్లెట్లు, ప్లాస్మా వంటి భాగాలుగా విభజించి, అవసరానుసారం మాత్రమే ఉపయోగించడం ద్వారా ఫలితాలను మెరుగు పరచవచ్చని హితవు పలికారు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, క్లినికల్ అవసరాలు వంటి సందర్భాల్లో అవసరమైన ప్రతి ఒక్కరికీ రక్తం, రక్త ఉత్పత్తులను సమయానుకూలంగా అందించటం, సమర్థవంతంగా వినియోగించడం మన ముందున్న లక్ష్యాలని నొక్కి వక్కాణించారు. శస్త్రచికిత్సల ముందు రక్తహీనతను తగ్గించే చర్యలుగా ఐరన్ సప్లిమెంట్లు, ఎరిథ్రోప్రొటీన్ వంటివి రక్త మార్పిడికి ప్రత్యామ్నాయాలుగా ప్రోత్సహించాలని హితవు పలికారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే రక్త మార్పిడి జరగాలని సూచించారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నివేదికల ప్రకారం దేశవ్యాప్తంగా సురక్షితమైన, సమయానుకూలమైన రక్త సరఫరాలో ఇంకా సవాళ్లు ఉన్నాయని, రక్తదాతల అవగాహన, నిల్వ, పంపిణీ, హేతుబద్ధ వినియోగం ద్వారా సమగ్ర రక్త నిర్వహణను సాధించవచ్చని పేర్కొన్నారు. మన రాష్ట్రం ఈ దిశగా ఇప్పటికే ముందంజలో ఉందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. 394 రక్త నిల్వ కేంద్రాలు ఉన్నాయని, ఈ-రక్త కోష్, ఇతర ఆధునిక విధానాల ద్వారా సమర్థ వినియోగం పెరుగుతోందని వివరించారు. స్వచ్ఛంద రక్తదాతల సంఖ్య పెరుగుతోందని, రక్త బ్యాంకుల మౌలిక సదుపాయాలు పెరుగుతున్నాయని, డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థలు పారదర్శకతను తీసుకువస్తున్నాయని ఉద్ఘాటించారు. రక్త నిల్వలు, ఇతర వివరాలతో కూడిన జాబితాలను ఆయా కేంద్రాల వద్ద ఉంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సమష్టి కృషితో, రక్తదానం, రక్త వినియోగం, నిర్వహణలో భారతదేశం ఆదర్శంగా నిలిచేందుకు మనమంతా సమష్టి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. వివిధ రకాల అపోహలు కారణంగా 85 శాతం యువత రక్తదానం చేయడానికి ఆసక్తి చూపటం లేదు.. దీన్ని అధిగమించి వారంతా స్వచ్ఛందంగా ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఒకరు రక్తదానం చేయటం ద్వారా ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చని హితవు పలికారు.

**ఏజెన్సీ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తాం...**

ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు బదులుగా ఏజెన్సీ ప్రాంతాల్లో మరింత మెరుగైన రీతిలో వైద్య సేవలను అందిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. నీటి కాలుష్యం ద్వారా వ్యాపి చెందే వ్యాధుల పట్ల ఇప్పటికే అవగాహన కల్పిస్తున్నామని, డ్రైడేలు నిర్వహిస్తున్నామని వివరించారు. కురుపాం ఘటనపై అధికారులను అప్రమత్తం చేశామని చెప్పారు. బాధితులకు అండగా ఉంటామని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని పేర్కొన్నారు.జాతీయ వర్క్ షాప్ లో భాగంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జెనరల్ డా. సునీత శర్మ, డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ డా. మేగా ప్రవీణ్ ఖోబ్రగడే, NBTC డైరెక్టర్ డా. కృషన్ కుమార్, ఏపీ స్టేట్ బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. కె. నీలకంఠ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ డా. బి. ప్రసన్నవివిధ అంశాలపై మాట్లాడారు. రక్త, రక్త ఉత్పత్తుల వినియోగం సమర్ధంగా సాగాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. అనంతరం NBTC (National Blood Transfusion Council) త్రైమాసిక న్యూస్ లెటర్ ను అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. డబ్ల్యు.హెచ్.వో. ప్రతినిధి డా. మాధుర్ గుప్తా, ఆర్. గణపతిరావు, డా. శాంతా సింగ్, వివిధ రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల వైద్యాధికారులు, ఇతర అధికారులు, వైద్య రంగ నిపుణులు పాల్గొన్నారు.

# నెల్లూరుకు ఆర్సీఎంఎస్ ఆధ్వర్యంలో రూపాంతరణ యాత్ర

నెల్లూరు : సేవ భావన, ఆరోగ్య అవగాహన మరియు జీవన విలువలను ప్రోత్సహిస్తూ ఆర్సీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రూపాంతరణ యాత్ర" నెల్లూరుకు చేరుకోనుంది. ఈ సందర్భంగా ఆర్సీఎం అధినేత మనోజ్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ ఛాబ్రా, ప్రియంకా అగర్వాల్ మాట్లాడుతూ ఆర్సీఎంలు తమ 25వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా రూపాంతరణ యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్ 7న ఈ యాత్ర నెల్లూరులో జరగనుందని,స్థానిక సముదాయాలకు కొత్త జీవనోపాధి అవకాశాలను అందించడంతో పాటు, స్వయంప్రతిపత్తిని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు. అలాగే, మహిళా పారిశ్రామికవేత్తలు, యువ నాయకులు మరియు సమాజ మార్పు దారుల నిజజీవిత కథలను ప్రదర్శించనుందన్నారు.100 రోజుల పాటు కొనసాగనున్న, 17,000 కిలోమీటర్ల దేశవ్యాప్త యాత్ర 75 నగరాలను సందర్శించి, 25 గ్రాండ్ వేడుకలను నిర్వహించనుందన్నారు. ఈ యాత్ర "స్వస్థ" (ఆరోగ్యం), "సేవ" (సేవా భావన), మరియు "సంస్కార" (జీవన విలువలు) అనే సందేశాన్ని వ్యాప్తి చేస్తోందని, ఈ ప్రచారం ద్వారా ఆర్సీఎంలు కేవలం డైరెక్ట్ సెల్లింగ్ సంస్థ మాత్రమే కాకుండా, ప్రజలపై దృష్టి పెట్టిన, విలువల ఆధారిత ఉద్యమంగా ఎదుగుతున్నదని నిరూపిస్తోందన్నారు.నెల్లూరు నివాసితులు ఈ ప్రజా కేంద్రిత ఉద్యమం భారతదేశవ్యాప్తంగా జీవితాలను ఎలా సానుకూలంగా మారుస్తుందో ప్రత్యక్షంగా చూచి, ప్రత్యేకమైన అవకాశాలను అన్వేషించగలుగుతారన్నారు. 2000లో ప్రారంభమైనప్పటి నుండి, ఆర్సీఎంలు వేలాది విజయ కథలను నిర్మించిందని, గృహిణులు, పదవీ విరమణ పొందిన వృత్తిపరులు, యువత, మరియు మద్యం వ్యసనాన్ని జయించిన వ్యక్తులు సైతం సమగ్ర విజయాన్ని సాధించి, గౌరవంగా తమ జీవితాలను తిరిగి నిర్మించుకునేలా శక్తి కలిగించిందన్నారు.ఆర్సీఎంలు 25 ఏళ్ల ప్రయాణానికి అంకితంగా నెల్లూరులో నిర్వహించబడుతున్న ఈ మహా కార్యక్రమంలో శతాధికుల సంఖ్యలో పాల్గొనేవారు ఉండనున్నారని చెప్పారు.ఈ కార్యక్రమం ఉదయం 7 గంటలకు ఆర్సీఎం ప్రాంగీత్తో ప్రారంభమవుతుందని, ఇది ఆర్సీఎంలు ప్రాతిపదికా సిద్ధాంతాలను వ్యక్తపరుస్తుంది. అనంతరం శారీరక ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు యోగా సెషన్ జరుగుతుంది. 'స్వస్థ క్రాంతి'తో పాటు, ఆర్సీఎంలు చేపట్టిన అనేక ఆరోగ్య సంబంధిత చర్యలను పరిచయం చేస్తారు. పాల్గొనేవారు సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతారు, అలాగే ఆర్సీఎంలు జరిపిన ప్రభావవంతమైన ప్రయాణాన్ని వివరించే డాక్యుమెంటరీను ప్రదర్శించనున్నారని చెప్పారు.

# ఈ-క్రాప్ నమోదు గడువు అక్టోబర్ 25 వరకు పొడిగింపు

● రైతులకు ఊరటనిచ్చిన ప్రభుత్వ చర్య ● సామాజిక తనిఖీ, సవరింపులు అక్టోబర్ 30 వరకు
● తుది జాబితా ఈ నెల 31న ప్రదర్శన

వి.యవాడ బ్యూరో ప్రతినిధి : ఈ ఖరీఫ్ సీజన్కు సంబంధించి ఈ-క్రాప్ నమోదు గడువును ప్రభుత్వం ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించింది. సామాజిక తనిఖీ, సవరింపులు, మార్పుచేర్పులకు ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ-క్రాప్ తుది జాబితాను ఈ నెల 31న రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించనున్నట్లు వివరించారు. గతంలో ఈ-క్రాప్ నమోదుకు వెళ్తే సాంకేతిక సమస్య వల్ల నమోదు చేయలేదని, ఇప్పుడు అటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రభుత్వం గడువు పెంచినందుకు తమకు మంచి జరుగుతుందని రైతులు చెబుతున్నారు.రైతులు పండించిన పంటల సేకరణ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లింపునకు ప్రభుత్వం ఈ-క్రాప్ను ప్రామాణికంగా తీసుకుంటోంది. పంటల సాగు ప్రారంభమై రెండు నెలలు దాటినా కూడా కృష్ణా జిల్లాలో ఈ-క్రాప్ నమోదు అనుకున్న స్థాయిలో జరగడం లేదని రైతులు చెబుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వ్యవసాయశాఖ సహాయకుల బదిలీలు రైతులకు శాపంగా మారాయి. ప్రభుత్వం తొలుత సెప్టెంబర్ నెలాఖరుకు గడువు తేదీని నిర్దేశించింది. జిల్లాలో ఈ-క్రాప్ నమోదులో ఇబ్బందులు తలెత్తడం వల్ల పంట నమోదు ముందుకు సాగలేదు.ప్రారంభం నుంచి కూడా పంట నమోదు ప్రక్రియ రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. నమోదుకు రైతు సేవా కేంద్రాల చుట్టూ అన్నదాతలు ప్రదక్షణలు చేస్తున్నారు. రైతులు క్షేత్రస్థాయిలో సాగు చేసిన పంటలను పరిశీలించి వాటి వివరాలను వీఏఏలు ఈ-క్రాప్ నమోదు చేయాల్సి ఉంది. ఈ సీజన్ ప్రారంభంలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో 475 మంది వీఏఏలను బదిలీ చేశారు. జిల్లాలో 3,55,824 హెక్టార్లలో రైతులు ఖరీఫ్ను సాగు చేస్తున్నారు. ఈసారి ఈ-కేవైసీని నోటిఫైడ్ పంటలకు మాత్రమే పరిమితం చేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా వ్యవసాయ, ఉద్యాన, పట్టు, సామాజిక అడవులు, సాగు చేయని బీడు భూములను ఈ-పంటలో నమోదు చేయాల్సి ఉంది. సచివాలయ ఉద్యోగులు బదిలీ కావడం, కొత్త ప్రాంతాల్లో సిబ్బంది భూ సర్వే నంబర్లు గుర్తించలేకపోవడం, గత రెండు నెలలు అధికారులు యూరియా సరఫరాపైనే పూర్తిస్థాయిలో దృష్టి పెట్టడం, సాంకేతిక సమస్యలు వంటి కారణాలతో ఈ-క్రాప్ నమోదులో ఇబ్బందులు తలెత్తాయని రైతులు చెబుతున్నారు.పంట నమోదులో జాప్యం జరిగి తాము పంటను ఈ-క్రాప్ చేయించుకోలేకపోతే తర్వాత ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుందని గతంలో జరిగిన ఘటనలను గుర్తుకు తెచ్చుకుని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రకృత్తి విపత్తులు సంభవించిన సమయంలో తాము పెట్టిన పెట్టుబడి గంగలో కలిసిపోతుందన్నారు. తమకు ఆర్థికంగా భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం కొంత నష్టపరిహారం ఇస్తుందని అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే పరిహారం తమకు కొంత ఉపసమనంగా ఉంటుందన్నారు. ఈ-క్రాప్ నమోదు చేయకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ధి తమకు అందదని వాపోతున్నారు.కృష్ణా జిల్లాలో ఈ పంట నమోదు దాదాపు 90 శాతం వరకు పూర్తయిందని అధికారులు చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి పూర్తి భిన్నంగా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. పంట నమోదు కోసం రైతు సేవా కేంద్రాలకు వెళ్తే అక్కడ సిబ్బంది అందుబాటులో ఉండటం లేదంటున్నారు.



ఒకవేళ్ల సిబ్బంది ఉన్నా సర్వర్ సమస్య ఉండటూ పంట నమోదు చేయడంలో ఇబ్బందులు వస్తున్నాయని చెబుతున్నారు. ప్రభుత్వం చేపట్టిన మంచి ఆలోచనకు ఉద్యోగులు సహకారం అందిస్తేనే తమకు మంచి జరుగుతుందని అన్నదాతలు అంటున్నారు.ఈ-క్రాప్లో పంట నమోదుకు సమయం ఇవ్వడంతో అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే నమోదు కోసం రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని అందుబాటులో ఉంచి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పంట నమోదు జరిగితే అనుకోని ప్రకృత్తి విపత్తులు సంభవించిన సమయంలో తమకు ఆర్థికంగా కొంత వెసులుబాటు వస్తుందని చెబుతున్నారు.

## అక్టోబర్ 10 నుండి వేగా జ్యువెలర్స్

● ధంతేరాస్ వెడ్డింగ్ సీజన్ స్పెషల్ ఎగ్జిబిషన్
● తేదీలను ప్రకటించిన ' వేగా జ్యువెలర్స్ ' కళ్యాణ్ ప్రభృతులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి లగ్జరీ జ్యువెలరీ మ్యూజియం కలెక్షన్ కోసం వేగా జ్యువెలర్స్ తేదీలను ప్రకటించింది. 2025 అక్టోబర్ 10 నుండి 18 వరకు జూబ్లీ హిల్స్లోని రోడ్ నెంబర్ 36 వద్ద ఉన్న వేగా జ్యువెలర్స్ స్టోర్లో మంగళవారం జరిగిన గ్రాండ్ ఇన్-స్టోర్ ఎగ్జిబిషన్ లో ఈ మేరకు వేగా జ్యువెలర్స్లో ధంతేరాస్ వెడ్డింగ్ సీజన్ స్పెషల్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ను నిర్వహించింది. కాగా దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి లగ్జరీ జ్యువెలరీ మ్యూజియం కలెక్షన్ ఎగ్జిబిషన్ యొక్క గ్రాండ్ డేట్ అనౌన్స్మెంట్ ఈవెంట్లో నటి రాశి సింగ్, నటి కుషిత, జ్యువెలరీ లవర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేగా జ్యువెలర్స్ నుండి కళ్యాణ్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి లగ్జరీ జ్యువెలరీ మ్యూజియం కలెక్షన్ ఎగ్జిబిషన్ - ధన్తేరాస్ వెడ్డింగ్ సీజన్ లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ స్పెషల్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ యొక్క గ్రాండ్ డేట్ అనౌన్స్మెంట్ ఈవెంట్ కు నటి రాశి సింగ్, నటి కుషిత, జ్యువెలరీ లవర్స్ పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

సికింద్రాబాద్-కాజీపేట మధ్య

## నాలుగు లైన్ల రైల్వే కారిడార్

రైల్వే శాఖకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్రం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రైల్వే శాఖకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందా? అంటే ఔననే సమాధానం వస్తోంది. ఒకటి కాదు రెండు కాదు, సికింద్రాబాద్ నుంచి ఏకంగా రోజుకు కనీసం 150 అదనపు రైళ్లు నడిపేందుకు వీలు కలిగించే కీలక నిర్ణయం తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. సికింద్రాబాద్ నుంచి కాజీపేట వరకు ఉన్న రెండు వరుసల రైల్వే మార్గాన్ని నాలుగు లైన్లకు విస్తరించబోతోంది. ఉత్తం-దక్షిణ భారత్లను రైల్వే మార్గంతో జోడించే గ్రాండ్ ట్రంక్ రూట్తో ఇది అనుసంధానం కాబోతోంది. గ్రాండ్ ట్రంక్ రూట్లో మూడో లైన్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావచ్చినందున త్వరలో అందుబాటులోకి రానుంది. ఆ మార్గాన్ని నాలుగు లైన్ల రూట్గా మార్చాలని కేంద్రం ప్రయత్నిస్తున్న నేపథ్యంలో, దానికి అనుసంధానమయ్యే సికింద్రాబాద్%-%కాజీపేట మార్గాన్ని నాలుగు వరుసలకు విస్తరించాలని నిర్ణయించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఒకేసారి రెండు అదనపు లైన్లను నిర్మించేందుకు రూ.2,837 కోట్లు అవసరమవుతాయని దక్షిణ మధ్య రైల్వే రూపొందించిన డీపీఆర్లో పేర్కొంది. అదనంగా రెండు లైన్లను నిర్మించేందుకు దాదాపు నాలుగేళ్ల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రస్తుతం హైదరాబాద్ మీదుగా నిత్యం నడుస్తున్న 200 రైళ్లకు (గూడ్స్ సహా)అదనంగా మరో 150 రైళ్లను నడపొచ్చు. కాగా దేశంలో అతి కీలక లైన్లు అయిన హైలీ యుటిలైజ్డ్ నెట్వర్క్ (హెచ్యూఎన్)లలో సికింద్రాబాద్-కాజీపేట మార్గం ఒకటి. ఈ మార్గంలో సామర్థ్యానికి మించి రైళ్లు నడుస్తున్నాయి. ప్రస్తుతం ఆ సాంద్రత 150 శాతంగా ఉంది. ఇది ప్రమాదకర పరిస్థితిగా భావిస్తారు. సిగ్నలింగ్కు సంబంధించి ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా భారీ ప్రమాదాలకు ఆస్కారం ఉంటుంది. ఈ తరుణంలో కొత్త రైళ్లను ప్రవేశపెట్టడం దాదాపు అసాధ్యంగా మారింది. హైదరాబాద్ నుంచి బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్లకు రోజుకు అదనంగా 40కి పైగా రైళ్లు అవసరమున్నాయి.ఆయా ప్రాంతాలకు చెందిన వలస కూలీలు రాష్ట్రంలో అధికసంఖ్యలో పనిచేస్తుండటమే దీనికి కారణం, ఇక ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్, తదితర ప్రాంతాలకు కూడా అధికంగా రైళ్ల అవసరం ఉంది. తిరుపతి, విజయవాడలకు కూడా మరిన్ని రైళ్లు తిప్పాల్సి ఉంది. వెరసి కనీసం మరో వందకుపైగా రైళ్లు నడపాల్సిన డిమాండ్ ఉన్నా, ట్రాక్ సామర్థ్యం సరిపోక నడపటం లేదు. ఇప్పుడు మూడు, నాలుగు లైన్లు అందుబాటులోకి వస్తే ఆ కొరత తీరిపోతుంది.

**ఎంఎంటీఎస్-2కు వెసులుబాటు**

ప్రస్తుతం ఎంఎంటీఎస్ రెండో దశ పనులు జరుగుతున్నాయి. నగరం నుంచి ఘట్కేసర్కు వరకు రెండు మార్గాల్లో కలిపి నాలుగు లైన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రధాన మార్గంలో రెండు లైన్లు, అమ్ముగూడ మీదుగా నిర్మించిన బైపాస్ లైన్లో రెండు లైన్లు ఉన్నాయి. ఘట్కేసర్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ ప్రాజెక్టులో భాగంగా మూడో లైన్ నిర్మిస్తున్నారు. ఇప్పుడు కాజీపేట వరకు ప్రధాన లైన్ను నాలుగు వరుసలకు విస్తరించనున్నందున, ఎంఎంటీఎస్కు నాలుగో లైన్ కూడా అందుబాటులోకి వచ్చినట్టవుతుంది.

**అటు వాడీ ఇటు బల్లార్షా, విజయవాడ.. నాలుగు లైన్లతో..**

కాజీపేట నుంచి బల్లార్షా, కాజీపేట నుంచి విజయవాడ మధ్య మూడో లైన్ నిర్మాణం పూర్తి కావచ్చింది. ఇది గ్రాండ్ ట్రంక్ రూట్ అయినందున, ఈ మార్గంలో నాలుగో లైన్ కూడా నిర్మించాలని కేంద్రం నిర్ణయించింది. ఇక సికింద్రాబాద్-వాడీ మధ్య ఒకేసారి మూడో, నాలుగో లైన్లు మంజూరయ్యాయి. త్వరలో పనులు మొదలవుతాయి. వెరసి ఈ కీలక మార్గాల్లో నాలుగో లైన్ వస్తున్నందున, విరివిగా రైళ్లను పరిగెత్తించే వీలుంది. దానికి సమతూకం చేయాలంటే సికింద్రాబాద్ నుంచి కాజీపేట మధ్య కూడా నాలుగో లైన్ అవసరమవుతుంది. అప్పుడు హైదరాబాద్ మీదుగా అటు బల్లార్షా నుంచి ఢిల్లీ వైపు, విజయవాడ మీదుగా చెన్నై, ఒడిశా, బెంగాల్ వైపు, వాడీ మీదుగా ముంబై వైపు వీలైనన్ని రైళ్లను నడపొచ్చు.

**160 కి.మీ. వేగంతో...**

పస్తుతం ఉన్న రెండు లైన్ల మీద రైళ్ల గరిష్ట వేగం 130 కి.మీ. మాత్రమే. ఇప్పుడు కొత్తగా ప్రతిపాదించిన రెండు లైన్లను 160 కి.మీ. వేగ సామర్థ్యంతో నిర్మించనున్నారు. అప్పుడు ఈ మార్గంలో నడిచే వందేభారత్ రైళ్లు తమ గరిష్ట వేగాన్ని (160కి.మీ.) అందుకొని ప్రయాణిస్తాయి. దీంతో మరింత తొందరగా గమ్యం చేరుకుంటాయి.

**పచ్చజెండా ఊపేందుకు సిద్ధం**

రైళ్ల రద్దీ పెరిగి రూట్ ఇరుకుగా మారిన నేపథ్యంలో సికింద్రాబాద్-కాజీపేట మధ్య మూడో లైన్ నిర్మించాలని దాదాపు పదిహేనేళ్లుగా ప్రతిపాదనలు మూలుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 2023లో ప్రాజెక్టు మంజూరై సర్వేకు సూచించారు. ఆ సమయంలోనే ఒకేసారి మూడు, నాలుగు లైన్లను నిర్మించాలని కేంద్రం భావించి ఆ సంవత్సరం జూలైలో ఫైనల్ లొకేషన్ సర్వే మంజూరు చేసింది. సర్వే పూర్తి చేసి గత ఏప్రిల్లో రైల్వే బోర్డుకు డీపీఆర్ సమర్పించారు. దాన్ని పరిశీలించిన కేంద్రం ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపినట్టు తెలిసింది.

## ఓటర్ కార్డులు పంపిణీ

● నిబంధనలకు విరుద్ధంగా ఓటరు కార్డులు పంపిణీ చేయడమేమిటని ప్రశ్న ● ఉప ఎన్నికల్లో టిక్కెట్ ఆశిస్తున్న వ్యక్తి అలా చేయడమేమిటన్న కేటీఆర్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుడు ఓటరు కార్డులు పంపిణీ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు నవీన్ యాదవ్ కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా ఓటరు కార్డులను పంపిణీ చేయడంతో ఆయనపై క్రిమినల్ కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ను ఉల్లంఘించినందుకు గాను అతనిపై బీఎన్ఎస్ 170, 171, 174తో పాటు ప్రజాప్రాతినిధ్య చట్టం కింద కేసు నమోదు చేశారు.ఈ అంశంపై కేటీఆర్ స్పందిస్తూ, ఆయన కేవలం కాంగ్రెస్ నాయకుడే కాకుండా, ఉప ఎన్నికల్లో టిక్కెట్ను కూడా ఆశిస్తున్నారని, అలాంటి వ్యక్తి పంపిణీ చేయడమేమిటని ప్రశ్నించారు. గుర్తింపు కార్డులు, ఓటరు కార్డులు పంపిణీ చేయడానికి ఆయనకు అధికారం ఎవరిచ్చారని నిలదీశారు.కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి లేదా నవీన్ యాదవ్కు ఆ బాధ్యతలు అప్పగించిందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇటీవల ఓట్ చోరీ గురించి ఆరోపణలు చేస్తున్నారని, కానీ ఇది దాని కంటే పెద్ద నేరమని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## జపాన్ తొలి మహిళా ప్రధాని

# సనాయె టకయిచి

### మరో 'ఐరన్ లేడీ' అవుతారంటున్న సన్నిహితులు

**జపాన్ లో అధికారంలో ఉన్న కన్జర్వేటివ్ పార్టీ.. 64 ఏళ్ల సనాయె టకయిచీని తమ కొత్త నాయకురాలిగా ఎన్నుకుంది. దీంతో జపాన్ తొలి మహిళా ప్రధాన మంత్రిగా సనాయె టకయిచి నిలవనున్నారు. అధికార పార్టీ సంప్రదాయ విధానాలకు బలమైన మద్దతుదారుల్లో టకయిచి ఒకరు. ఆమె గతంలో మంత్రిగా కూడా పనిచేశారు. టీవీ హోస్ట్, హెవీ మెటల్ డ్రమ్మర్ (భారీ డ్రమ్ములు వాయించేవారు) కూడా. జపాన్ రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తి. వివాదస్పదురాలిగా కూడా పేరుంది. ఆర్థిక వ్యవస్థ మందగమనం, ద్రవ్యోల్బణం, చాలాకాలంగా పెరగని వేతనాల వంటి అనేక సవాళ్లను ఆమె ఎదుర్కోవాల్సి ఉంది. డోనల్డ్ ట్రంప్ ప్రభుత్వంతో గత ప్రభుత్వం కుదుర్చుకున్న టారిఫ్ ఒప్పందం సహా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న అమెరికా - జపాన్ సంబంధాలను కూడా గాడిన పెట్టాల్సి ఉంటుంది. ప్రధాన మంత్రిగా సనాయె టకయిచి పేరు ఆమోదం పొందితే.. కొన్నేళ్లుగా కుంభకోణాలు, అంతర్గత కుమ్ములాటలతో అల్లకల్లోలంగా తయారైన పార్టీని ఏకతాటిపై నడిపించడం కూడా ఆమెకు ప్రధాన సవాల్ కానుంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

జపాన్లో లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్డీపీ) నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం వరుస పరాజయాలతో పార్లమెంట్ ఉభయ సభల్లోనూ మెజార్టీ కోల్పోయింది. కేవలంఏడాదికి మించి కొద్దికాలమే ప్రధాన మంత్రిగా ఉన్న షిగెరు ఇషిబా గత నెలలో పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. "పార్టీ అంతర్గత కలహాలను చక్కదిద్దడంలో సనాయె టకయిచి న ష లీ కృ త మ యే్య అవకాశాలు చాలా తక్కువే"నని టోక్యోలోని టెంపుల్ యూనివర్సిటీలో ఏషియన్ స్టడీస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జెఫ్ కింగ్స్టన్ బీబీసీతో అన్నారు. "సనాయె టకయిచి ఎల్డీపీలో బలమైన వర్గానికి చెందినవారు. ఎల్డీపీకి మద్దతు తగ్గిపోవడానికి కారణం, ఈ బలమైన వర్గంతో సంబంధాలు దెబ్బతినడమేనని వారు భావిస్తున్నారు" అని కింగ్స్టన్ చెప్పారు. "ఒకవేళ ఆమె ఎన్నికలకు వెళ్తే.. సంప్రదాయ ఓటర్లను మళ్లీ ఆకర్షించగలరని భావిస్తున్నా. కానీ, ప్రజాదరణను కోల్పోయే అవకాశముంది" అని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో జపాన్ ఒకటి. అక్కడి రాజకీయాల్లో మాత్రం మహిళల పాత్ర చాలా తక్కువ. లింగ సమానత్వంలో ప్రపంచవ్యాప్తంగా ఆ దేశ ర్యాంకు ఏకంగా 100కు పైమాటే! అలాంటి దేశ పగ్గాలను అందుకోనున్నారో మహిళ. ఆమె పేరు... సనై తకాయిచి. శనివారం ఆమె అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్డీపీ) నాయకురాలిగా ఎన్నికయ్యారు. పార్లమెంటు లోనూ ఆమె ఎన్నిక ఖరారైతే.. ఆ దేశానికి తొలి మహిళా ప్రధానిగా చరిత్రనీ సృష్టిస్తారు.



సనై పుట్టింది జపాన్లోని నారాలో. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్లో డిగ్రీ చేశారు. మోటార్ సైకిళ్లంటే ప్రాణం. హెవీ మెటల్ డ్రమ్మర్ కూడా. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని కుటుంబం. అయినా అకస్మాత్తుగా రాజకీయాల మీద ఆసక్తి పెంచుకుని, పబ్లిక్ సర్వీస్లో కోర్సునీ చేశారు. 1993లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన సనై... ఎకనామిక్ సెక్యూరిటీ మినిస్టర్ సహా ఎన్నో కీలక పదవులను చేపట్టారు. బ్రిటన్ మాజీ ప్రధాని ఐరన్ లేడీగా పేరొందిన మార్గరెట్ థాచర్ ఆమెకు ఆదర్శం. ఆమెలాగే సనైది కూడా దృఢమైన నాయకత్వశైలి. పైగా సంప్రదాయవాది. జాతీయ రక్షణ విషయంలో కఠిన వైఖరి తప్పనిసరి అంటారు. అందుకే సనైనీ 'ఐరన్ లేడీ 2.0'గా పిలుస్తుంటారు.

**జపాన్ మార్గరెట్ థాచర్**

బ్రిటన్ తొలి మహిళా ప్రధాన మంత్రి మార్గరెట్ థాచర్ను సనాయె చాలా అభిమానిస్తారు. ఇప్పుడు, 'ఉక్కు మహిళ'గా నిలవాలనే తన ఆశయ సాధనకు మరింత చేరువయ్యారు. అయితే, చాలామంది మహిళా ఓటర్లు ఆమెను పురోగతి దిశగా నడిపించే నాయకురాలిగా భావించడం లేదు. ఆమె తనను తాను జపాన్ మార్గరెట్ థాచర్ అని చెప్పుకుంటారు. కానీ, ఆర్థిక క్రమశిక్షణ విషయంలో, థాచర్తో అసలు సంబంధమే లేదు" అని ప్రొఫెసర్ కింగ్స్టన్ అభిప్రాయపడ్డారు. టకయిచి బలమైన సంప్రదాయవాది. పెళ్లి తర్వాత మహిళలు తమ పుట్టింటి పేరును కొనసాగించేలా అనుమతించే చట్టాన్ని ఆమె చాలాకాలంగా వ్యతిరేకిస్తున్నారు. అలాగే స్వలింగ వివాహాలకూ ఆమె వ్యతిరేకం.



దివంగత నేత షింజో అబే శిష్యురాలైన టకయిచి, "అబెనామిక్స్"గా వ్యవహరించే ఆయన ఆర్థిక విధానాన్ని తిరిగి తీసుకొస్తానంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ ఎల్డీపీ సీనియర్ నాయకురాలు భద్రతాపరమైన విషయాల్లో కఠిన వైఖరి కలిగిన వ్యక్తి. అలాగే, జపాన్ శాంతికాముక రాజ్యాంగాన్ని సవరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. జపాన్ యుద్ధంలో మరణించిన వారితో పాటు యుద్ధ నేరస్థులుగా శిక్షలు పడినవారి స్మారక చిహ్నమైన, వివాదాస్పద యసుకుని మందిరాన్ని ఆమె తరచూ సందర్శిస్తుంటారు. టకయిచి నియామకానికి పార్లమెంట్ ఆమోదం లభించే అవకాశముంది, కాకపోతే అధికార పార్టీ ఇప్పుడు ఉభయ సభలలోనూ మెజారిటీ కోల్పోవడం వల్ల గత నాయకుల సమయంలో జరిగినంత సులభంగా ఈ ప్రక్రియ జరగకపోవచ్చు. ఎందుకంటే, ఆ పార్టీ ఇప్పుడు చాలా బలహీన స్థితిలో ఉంది.



**రాజకీయ ప్రస్తానం**

. 1993 సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారి ప్రతినిధుల సభకు ఎన్నికయ్యారు. 1996లో ఎల్డీపీలో చేరారు. ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాల మంత్రి సహా అనేక కీలక ప్రభుత్వ పదవులను నిర్వహించారు. మాజీ ప్రధాని షింజో అబెకు ఆమె ప్రధాన అనుచరురాలిగా గుర్తింపు పొందారు. ఆయన మంత్రివర్గంలో పనిచేశారు. 2019%-%20 మధ్య దేశ అంతర్గత వ్యవహారాలు, సమాచార శాఖ మంత్రిగా పనిచేశారు. ఫుమియో కిషిడా మంత్రివర్గంలో 2022%-%24 మధ్య ఆర్థిక భద్రత సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2024లో కూడా ఆమె పార్టీ అధ్యక్ష పదవికి పోటీ పడ్డారు. కానీ, ప్రస్తుత ప్రధాని షిగేరు ఇషిబా చేతిలో అతి తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయారు పార్టీలో తిరుగుబాటు నేపథ్యంలో ప్రధాని పదవి నుంచి తప్పుకోవాలని ప్రస్తుత ప్రధాని షిగెరు ఇషిబా నిర్ణయించుకోవటంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. గత ఏడాది జరిగిన పార్లమెంటు ఎగువ, దిగువ సభల ఎన్నికల్లో ఎల్డీపీ ఓటమి చవిచూడటంతో షిగెరు నాయకత్వంపై పార్టీ నేతలు విశ్వాసం కోల్పోయారు. అయితే ప్రధానిని ఎన్నుకునే దిగువ సభలో ఇప్పటికీ ఎల్డీపీనే అతిపెద్ద పార్టీగా ఉండటంతో తకైచి ప్రధాని కావటం ఖాయ-ంమైంది. . ముచ్చటగా మూడోసారి పట్టువదలక ప్రయత్నించి విజయం సాధించి ప్రధాని పదవి చేపట్టబోతున్నారు. ఆమె జపాన్ తొలి మహిళా ప్రధానిగానే కాకుండా నారా ప్రావిన్స్ నుంచి తొలి ప్రధానిగా కూడా రికార్డు సృష్టించబోతున్నారు.

**చైనాకు ప్రబల శత్రువు**

సనే తకైచికి జపాన్ రాజకీయాల్లో అత్యంత సంప్రదాయవాదిగా పేరుంది. ఆమె మాజీ ప్రధాని షింజో అబె విధానాలకు అతిపెద్ద మద్దతుదారు. చైనాను ప్రబల శత్రువుగా భావిస్తారు. జపాన్ సైనికీకరణకు గుర్తుగా భావించే యషుకుని ఆలయాన్ని ఆమె తరుచూ సందర్శిస్తుంటారు. పార్టీ అధ్యక్షురాలిగా ఎన్నికైన తర్వాత ఆమె



మాట్లాడుతూ.. ప్రధాని పదవి చేపట్టిన తర్వాత తాను మొదట చేయ-ంబోయే పని దేశంలో పెరిగిపోతున్న వస్తువుల ధరలను తగ్గించటమేనని తెలిపారు. అమెరికాతో దౌత్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు.

**ట్రంప్ వ్యవహారంలో**

ఇటీవల మిత్ర దేశాలపై కూడా ఎడాపెడా టారిఫ్లు విధిస్తున్న ట్రంప్.. జపాన్ను కూడా వదల్లేదు. మరోవైపు జపాన్ తన సైనిక వ్యయాన్ని పెంచాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అమెరికాతో దౌత్య సంబంధాలకు అధిక ప్రాధాన్యం ఇస్తానని తకైచి తెలిపారు. మ-రోవైపు దేశంలో సుదీర్ఘకాలంగా అధికారంలో ఉన్న ఎల్డీపీకి ఎదురుగాలి వీస్తోంది. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో పార్లమెంటులోని రెండు సభల్లోనూ ఆ పార్టీ మెజారిటీ కోల్పోయింది. ఇప్పుడు మళ్లీ తన పార్టీపై ప్రజలకు విశ్వాసం కల్పించటం తకైచి ముందున్న అతిపెద్ద సవాలు. దేశానికి కొత్తగా ఎదురవుతున్న భద్రత, దౌత్య సవాళ్లపై దృష్టిపెడుతానని వెల్లడించారు. అయితే, ఆమె పదవి చేపట్టిన వెంటనే అతిపెద్ద దౌత్య సవాలు ఎదురయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. దక్షిణకొరియాలో ఈ నెల 31 నుంచి ఆసియా పసిఫిక్ ఆర్థిక సహకార సమాఖ్య శిఖరాగ్ర సదస్సు ప్రారంభం కానుంది. ఆ సమావేశాల్లో అమెరికా అధ్యక్షుడితో ఆమె జపాన్ ప్రధాని హెూదాలో ముఖాముఖి సమావేశం కావాల్సి ఉంటుంది.

**పట్టువదలని సంకల్పం**

సనే తకైచి ఎల్డీపీ అధ్యక్ష పదవికి 2021లోనే పోటీ పడ్డారు. అయితే, నాడు ఆమె విపరీత సంప్రదాయ భావాలను వ్యతిరేకించిన పార్టీలోని మెజారిటీ సభ్యులు ఆమెను ఓడించారు. దీంతో నాడు ఆమె మూడో స్థానంలో నిలిచారు. తకైచి 1961 మార్చి 7న నారా ప్రావిన్స్లోని యమటోకొయిరామాలో జన్మించారు. ఆమె కోబె యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ చదివారు. అనంతరం బ్రాడ్కాస్టర్గా, రాజకీయ సలహాదారుగా పనిచేశారు. పలు రచనలు కూడా చేశారు. అనంతరం ఎల్డీపీలో చేరి 1993లో తొలిసారి పార్లమెంటుకు ఎన్నికయ్యారు.

**బలమైన జాతీయవాద భావాలు**

మాజీ అంతర్గత వ్యవహారాల మంత్రి కూడా అయిన తకైచి.. బలమైన జాతీయవాద భావాలకు ప్రసిద్ధి చెందారు. దివంగత మాజీ ప్రధాని షింజో అబే ఆర్థిక కార్యక్రమం 'అబెనోమిక్స్' (భారీ ప్రభుత్వ వ్యయం, సులభతర ద్రవ్య విధానం)కు ఆమె గట్టి మద్దతుదారు. ఇటీవల బ్యాంక్ ఆఫ్ జపాన్ వడ్డీ రేట్ల పెంపుదలపై కూడా ఆమె విమర్శలు చేశారు. అలాగే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తో కుదిరిన వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాన్ని సమీక్షించే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చారు. 1993లో నారాలోని తన స్వస్థలం నుంచి పార్లమెంటుకు తొలిసారి ఎన్నికైన ఆమె.. ఆర్థిక భద్రతా మంత్రి వంటి ఉన్నత పదవుల్లో పని చేశారు. యవ్వనంలో హెవీ మెటల్ బ్యాండ్లో డ్రమ్మర్గా, మోటార్ సైకిల్ ఔత్సాహికురాలిగా ఉన్న తకాయిచి.. సాంప్రదాయ పార్టీ అభిప్రాయాలను బలంగా సమర్థించడం ద్వారా రాజకీయ జీవితాన్ని నిర్మించుకున్నారు. రాజకుటుంబ వారసత్వం పురుషులకే పరిమితం చేయాలని ఆమె మద్దతిస్తారు. అలాగే సమలింగ వివాహాలను వ్యతిరేకిస్తారు. వివాహిత జంటలు వేర్వేరు ఇంటి పేర్లను ఉంచుకోవడానికి అనుమతించే చట్టపరమైన సంస్కరణలను కూడా ఆమె తిరస్కరిస్తారు. అయినప్పటికీ.. మహిళల ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచాలని కోరుతూ.. మెనోపాజ్తో తన పోరాటాల గురించి బహిరంగంగా మాట్లాడారు. జపాన్ యుద్ధ వీరులను గౌరవించే యసుకుని మందిరాన్ని తకాయిచి క్రమం తప్పకుండా సందర్శిస్తారు.

అంతేకాకుండా తైవాన్తో మరింత సన్నిహిత భద్రతా సంబంధాలకు మద్దతు తెలిపారు. ఆమె జాతీయవాద వైఖరి చైనా, దక్షిణ కొరియాలతో సంబంధాలను దెబ్బతీస్తుందని విమర్శకులు హెచ్చరిస్తున్నారు. దేశీయంగా ఆమె కఠినమైన విధానాలు మితవాద, బౌద్ధ మద్దతుగల కోమితో కూటమి పార్టీని కూడా కలవర పెట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

**బి.వి.రమణ**
**94407 40015**

## పార్టీలో అంతర్గత విభేదాలు

పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శనివారం జరిగిన ఎల్డీపీ ఎన్నికల్లో సనై.. వ్యవసాయశాఖ మంత్రి షింజిరో కోయిజుమిని ఓడించారు. దీంతో ప్రధానిగా ఎన్నికయ్యే అవకాశాలూ ఆమెకి ఎక్కువగా ఉన్నాయంటున్నారు విశ్లేషకులు. అలా జరిగితే ఆ దేశ తొలి మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టిస్తారు సనై. ఈమె ఎంపికతో రాజకీయాల్లో మహిళా ప్రాధాన్యం పెరుగుతుందన్న ఆశ అక్కడి వారిలో వ్యక్తమవుతోంది. అయితే ఈమె సంప్రదాయ భావాలకు మహిళల్లో వ్యతిరేకత ఉంది. దీనికితోడు రాజకీయ అనిశ్చితి, ద్రవ్యోల్బణం, అమెరికా సుంకాలు, వలసలు వంటి ఎన్నో సవాళు ఆమె ముందున్నాయి. వీటన్నింటినీ సమర్థంగా పరిష్కరిస్తూ... రాజకీయాల్లో మహిళా ప్రాధాన్యం పెంచుతానంటున్నారు 64ఏళ్ల సనై తకాయిచి. ఈమె ఎంపిక అధికారికంగా నిర్ణయమవ్వడానికి ఇంకా సమయం ఉంది. అయితే ఈమే ప్రధాని అవుతారన్న నమ్మకమే చాలామందిది. అదే జరిగితే సవాళ్లను ఎలా అధిగమించి, దేశాన్ని ప్రగతి దిశగా నడిపిస్తారోనన్న ఉత్కంఠే అందరిలోనూ!



# కెప్టెన్సీ మాత్రమే దూరమైంది..

### లోపల హిట్ మాన్ పొగరు అలానే ఉంది.. ఆస్ట్రేలియా కాచుకో..




భీమ్లా నాయక్ సినిమా చూశారా.. అందులో దగ్గుబాటి రానా ను ఉద్దేశించి "అతడు ఒక ఉద్యమకారుడు. అతని వల్ల విప్లవం వస్తుందని భావించి పోలీస్ చొక్కా వేశాం. నువ్వు అతడి చొక్కాను విప్పించావు. వైల్డ్ అనిమల్ లాగా రెచ్చిపోతున్నాడు. అతడిని ఆపడం దాదాపు అసాధ్యమని" మురళి శర్మ ఓ డైలాగ్ అంటాడు గుర్తుందా.. ఇప్పుడు ఈ డైలాగు ఎందుకు చెప్పాం.. ఎందుకింత ఎలివేషన్ ఇచ్చామంటే.. ఒకసారి ఈ కథనం చదవండి.. మీకు రోమాలు నిక్కపొనడవకపోతే అడగండి. టీమిండియా వన్డే కెప్టెన్ గా గిల్ నియమితుడయ్యాడు. ఆస్ట్రేలియా సిరీస్ లో అతడు నాయకుడిగా బాధ్యతలు స్వీకరించబోతున్నాడు. మొత్తానికి ఇన్నాళ్లుగా సారధిగా ఉన్న రోహిత్ శర్మ మామూలు ఆటగాడు అయిపోయాడు. సాధారణ ప్లేయర్ అయ్యాడు కాబట్టి రోహిత్ ఆటతీరులో మార్పు వస్తుందా.. అతడు మునుపటిలాగా ఆడతాడా.. ఇవే అనుమానాలు ఇప్పుడు సగటు అభిమానిలో కలుగుతున్నాయి. రోహిత్ సారధిగా అయ్యే కంటే ముందు.. ఆటగాడిగానే అదరగొట్టాడు. పరిమిత ఓవర్ల మ్యాచ్లో అద్భుతమైన రికార్డులు సృష్టించాడు. ఏకంగా మూడు డబుల్ సెంచరీలు చేశాడు. కెప్టెన్ అయిన తర్వాత అతడు ఆస్ట్రేలియా మీద ద్వి శతకాన్ని సాధించాడు. ఒకవేళ అతడు నాన్ కెప్టెన్ రోజులు కనుక గుర్తుకు తీసుకుంటే తిరుగుండదు. ఇక ప్రస్తుతం రోహిత్ 10 కిలోల బరువు తగ్గి అత్యంత నాజూకుగా కనిపిస్తున్నాడు. వికెట్ల మధ్య అత్యంత వేగంగా పరుగులు పెడుతున్నాడు..

శరీర సామర్థ్యంలో.. బ్యాటింగ్ సామర్థ్యంలో రోహిత్ పై ఒక అంచనాకు రావడం కష్టం. ఎందుకంటే టెస్ట్ ఫార్మాట్ పక్కన పెడితే.. పరిమిత ఓవర్లలో రోహిత్ అద్భుతంగా ఆడతాడు. ఉన్నంతసేపు అద్భుతాలు సృష్టించి వెళ్తాడు. బౌలర్ ఎవరనేది పట్టించుకోడు. దూకుడుగా ఆడటం మాత్రమే అతనికి తెలుసు. 2023 వన్డే వరల్డ్ కప్ లో రోహిత్ 11 మ్యాచ్ లు ఆడాడు.. ఏకంగా 597 పరుగులు చేశాడు. దీనిని బట్టి రోహిత్ కెప్టెన్సీ భారం ఉన్నప్పటికీ కూడా అతని ఆట తీరు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

సారధిగా రోహిత్ 2017 నుంచి 2025 వరకు వన్డేలలో అద్భుతాలు సృష్టించాడు. ఇతడి నాయకత్వంలో టీమిండియా 56 వన్డేలు ఆడింది. 42 మ్యాచులలో విజయం సాధించింది. ఈ ప్రకారం సారధిగా రోహిత్ విజయాల శాతం 76. టీమిండియా కెప్టెన్ లు గా అద్భుతాలు సృష్టించిన గంగూలీ 51.70, ధోని 55 విజయాల శాతాలు సాధించారు. కపిల్ దేవ్ 52.70, అజహర్ 51.72, రాహుల్ ద్రావిడ్ 53.16, విరాట్ కోహ్లీ 68.42 శాతం విజయాలను టీం ఇండియాకు అందించారు. వీరందరి కంటే కూడా రోహిత్ శర్మ సాధించిన విజయాల శాతమే ఎక్కువ కావడం విశేషం. ఆస్ట్రేలియా మైదానాలపై రోహిత్ శర్మకు అద్భుతమైన రికార్డులు ఉన్నాయి. ఈ ప్రకారం చూసుకుంటే రోహిత్ శర్మ ఇప్పుడు సాధారణ ఆటగాడు.. అతనిపై పెద్దగా ఒత్తిడి లేదు. అలాంటప్పుడు రోహిత్ శర్మను నిలువరించడం ఒకరకంగా ఆస్ట్రేలియాకు కత్తి మీద సాములాంటిదే.

# వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్-కోహ్లీని ఆడించరా?

### హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పై మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ సంచలన వ్యాఖ్యలు..

### గంభీర్ కోచ్ గా వచ్చినప్పటికీ నుంచి సీరియర్లు రిటైర్మెంట్ తీసుకుంటున్నారు..

న్యూఢిల్లీ : టీమిండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వన్డే వరల్డ్ కప్ 2027లో ఆడించాలి.. లేకపోతే అది పెద్ద తప్పిదమే అవుతుందని మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ పేర్కొన్నారు. అలాగే, గౌతమ్ గంభీర్ కోచ్గా వచ్చినప్పటి నుంచే జట్టుకు సీనియర్ ప్లేయర్స్ దూరం అవుతున్నారు.. తన నిర్ణయాలకు అడ్డు రావడంతోనే గంభీర్.. అశ్విన్, రోహిత్, విరాట్ను జట్టులో లేకుండా చేశాడని తివారీ సంచలన ఆరోపణలు చేశాడు.

ఇక, గత ఏడాది భారత్– ఆస్ట్రేలియా టూర్ మధ్యలోనే రవిచంద్రన్ అశ్విన్ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అలాగే, రోహిత్, కోహ్లీ సైతం 2025 మేలో ఒకరి తర్వాత మరొకరు టెస్ట్ క్రికెట్కు వీడ్కోలు చెప్పారు. వీరిద్దరూ ఇంతకు ముందే టీ20లకు గుడ్ బై చెప్పేశారు. ప్రస్తుతం వన్డే క్రికెట్లో మాత్రమే ఆడుతున్నారు. ఒకవేళ జట్టులో సీనియర్ ప్లేయర్స్ అశ్విన్, రోహిత్, కోహ్లీ ఉంటే.. కోచ్గా గౌతమ్ గంభీర్ తీసుకున్న ఏ నిర్ణయాన్ని తమకు నచ్చకుంటే వారు ప్రశ్నించే ఛాన్స్ ఉంది అని మనోజ్ తివారీ పేర్కొన్నారు. వాళ్లు లేకపోతే ఎలాంటి సమస్య ఉండదు కదా.. గౌతమ్ గంభీర్ హెడ్కోచ్గా వచ్చినప్పటి నుంచి చాలా వివాదాలు కొనసాగుతున్నాయి. ఇది భారత క్రికెట్కు అంత మంచిది కాదు అన్నాడు. గంభీర్ కోచ్గా వచ్చిన తర్వాతే స్టార్ ప్లేయర్స్ ఊహించని విధంగా రిటైర్మెంట్లు ప్రకటించారు. దీంతో పలువురు ఆటగాళ్లు స్క్వాడ్లోకి, ఆ తర్వాత నేరుగా తుది జట్టులోకి వచ్చేస్తున్నారు. తివారీ ఆరోపించాడు.

అయితే, రోహిత్, విరాట్ కోహ్లీ టీమిండియా కోసం ఎంతో చేశారు అని మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ తెలిపారు. కానీ, ప్రస్తుతం వారిని గంభీర్ ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఒకవేళ వారిద్దరినీ వన్డే వరల్డ్ కప్ 2027లో కోచ్ ఆడించకుంటే.. అది పెద్ద తప్పిదమే అన్నారు. తమ గౌరవానికి భంగం




కలుగుతోందని భావిస్తే రోహిత్, విరాట్.. డ్రెస్సింగ్ రూంలో ఉండటానికి అస్సలు ఇష్టపడరు.. బహుశా వారు రిటైర్మెంట్ తీసుకునే అవకాశం కూడా ఉంది. కానీ అలా జరగొద్దు, వారు ఇంకా క్రికెట్ ఆడాలని నేను కోరుకుంటున్నా.. గంభీర్ కూడా ఈ విషయంలో వెనకడుగు వేస్తాడు.. ఎందుకంటే వైట్ బాల్ క్రికెట్లో రో– కో అద్భుతమైన ఆటగాళ్లని మనోజ్ తివారీ చెప్పుకొచ్చారు.

# భారత బ్యాటర్ రిషభ్ పంత్ రీఎంట్రీ

### సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్ కల్లా సిద్ధం

టీమ్?ఇండియా బ్యాటర్, వికెట్ కీపర్ రిషభ్ పంత్ అభిమానులకు గుడ్ న్యూస్. ఇంగ్లాండ్ పర్యటనలో గాయపడి, కొంతకాలం జట్టుకు దూరమైన పంత్ రీఎంట్రీకి సిద్ధమైనట్లు తెలుస్తోంది. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న రిషభ్, త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో తన సొంత జట్టు దిల్లీ తరఫున బరిలోకి దిగనున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే జట్టులోకి రావడమే కాకుండా రంజీ ట్రోఫీలో పంత్ దిల్లీ కెప్టెన్‌గానూ వ్యవహరిస్తాడని తెలుస్తోంది. నవంబర్ లో దక్షిణాఫ్రికాతో జరిగే రెండు టెస్టుల సిరీస్?లో పంత్ టీమ్ ఇండియాలోకి ఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.



**గాయంతో జట్టుకు దూరం:** ఇటీవల జరిగిన అండర్సన్ – తెందూల్కర్ ట్రోఫీ సమయంలో పాదానికి తీవ్ర గాయం కావడంతో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆ గాయంతోనే ఓ మ్యాచ్‌లో క్రీజ్‌లోకి వచ్చి హాఫ్ సెంచరీ బాదాడు. మెడికల్ స్కానింగ్‌లో పంత్ పాదం వద్ద ఎముక విరిగినట్లు తేలడంతో కనీసం ఆరు వారాలు విశ్రాంతి అవసరమని వైద్య బృందం తెలిపింది. దీంతో అతడు ఆసియా కప్‌లో ఆడలేదు. అలాగే ప్రస్తుతం వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లోనూ పాల్గొనలేదు. ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉన్న పంత్ పూర్తిగా కోలుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రిహాబిటేషన్?లో ఉన్న పంత్, ఈ వారం చివర్లో బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?లో ఫిట్‌నెస్ టెస్టు హాజరుకానున్నాడు. అయితే ఇప్పటికే ఫిట్?గా ఉన్న పంత్, మొబిలిటీ వ్యాయామాలు, వెయిట్ ట్రైనింగ్ కసరత్తుల ద్వారా తన పాదాన్ని బలోపేతం చేసుకునే పనిలో ఉన్నాడు. బ్యాటింగ్ ప్రాక్టీస్?ను కూడా చేస్తున్నాడు. బీసీసీఐ నుంచి మెడికల్ క్లియరెన్స్ వస్తే పంత్ త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో దిల్లీ జట్టు తరఫున ఆడనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్?తో అక్టోబర్ 15 నుంచి జరిగే మ్యాచ్?లో బరిలోకి దిగే అవకాశం ఉంది. అయితే పంత్ ఈ మ్యాచ్?కు అందుబాటులో ఉండడం కాస్త కష్టమేనని దిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) అంచనా వేస్తోంది. పంత్ ఫిట్ నెస్ సాధించి దిల్లీ తరఫున బరిలోకి దిగితే ఆ జట్టుకు అతడే కెప్టెన్?గా వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతానికి, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్ జీ) కి నేతృత్వంలో వహిస్తున్న ఆయుశ్ బదోని దిల్లీ రంజీ జట్టుకు కెప్టెన్?గా వ్యవహరిస్తున్నాడు.

**ఇంగ్లాండ్ పర్యటనలో పంత్ అదుర్స్ బీ** టెస్టుల్లో భారత వైస్-కెప్టెన్ అయిన పంత్, గత ఇంగ్లాండ్ పర్యటనలో అదరగొట్టాడు. ఆ సిరీస్ ఏడు ఇన్నింగ్స్?లో 68.42 సగటుతో 479 రన్స్ బాదాడు. అందులో రెండు సెంచరీలు, మూడు హాఫ్ శతకాలు కూడా సాధించాడు. అయితే మాంచెస్టర్ టెస్టులో క్రిస్ వోక్స్ వేసిన యార్కర్ కుడి పాదాన్ని తాకడంతో పంత్ విలవిల్లాడాడు. అయినప్పటికీ, ధైర్యంగా తిరిగి బ్యాటింగ్‌కి వచ్చి జట్టుకు విలువైన రన్స్ చేశాడు. పంత్ మళ్లీ జట్టులోకి రీఎంట్రీ ఇస్తే, భారత టెస్ట్ జట్టుకు అతని అనుభవం, దూకుడు చాలా ఉపయోగపడతాయి.

అయితే బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ నుంచి ఇంకా ఫిట్?నెస్ సర్టిఫికెట్ అందకపోవడంతో అక్టోబర్ 19నుంచి ఆసీస్ తో జరగబోయే మూడు వన్డేల సిరీస్ కు పంత్ దూరంగా ఉన్నాడు.కాగా, విండీస్?తో తాజాగా జరుగుతున్న టెస్టు సిరీస్ కు పంత్ దూరమవ్వడంతో అతడి స్థానంలో ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్ గా ధ్రువ్ జురెల్ ను జట్టులోకి తీసుకున్నారు. ఈ ప్లేయర్ లో అహ్మదాబాద్ లో జరిగిన టెస్టుల్లో సెంచరీ (125) తో అందరినీ ఆకట్టుకున్నాడు. వికెట్ కీపింగ్ లోనూ అదరగొట్టాడు. దీంతో ధ్రువ్ జురెల్ పై అందరూ ప్రశంసలు కురిపించారు. చాలా మంది అతన్ని స్పెషలిస్ట్ బ్యాటర్ గా ఆడించాలని కోరుతున్నారు.

# టీమ్ ఇండియా ముగ్గురు స్టార్లకు గడ్డుకాలం

### వన్డే కెప్టెన్సీ కోల్పోయిన రోహిత్కు ఇది అసలు పరీక్ష

### గిల్ టి20లో ప్రదర్శన చూపించకపోతే ఒత్తిడి పెరిగే అవకాశం

### హర్షిత్ రాణా ఈసారి క్లిక్కవుతాడా?

### - ఆస్ట్రేలియా టూర్ లో రాణించకపోతే!

భారత క్రికెట్లో ఈ మధ్య ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పాత శకానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త భవిష్యత్తుకు బాటలు వేసే సమయం ఆసన్నమైంది. ఇటీవల బీసీసీఐ ప్రకటించిన ఆస్ట్రేలియా టూర్ స్క్వాడ్ చూస్తే ఇదే అనిపిస్తుంది. ఈ జట్టు ఎంపిక కేవలం రెగ్యులర్ ప్లాన్ తరహాలో లేదు, భవిష్యత్ ప్రణాళికలకు సిద్ధమవుతున్నట్లు ఉంది. అలాగే కొందరి కెరీర్ డేంజర్ జోన్లో పడే అవకాశం ఉంది. ఇప్పటికే లెజెండరీ ఓపెనర్ చేతి నుంచి కెప్టెన్సీ జారిపోయింది. ఒక యంగ్ సూపర్ స్టార్ ఒక ఫార్మాట్లో కెప్టెన్ అయినా, మరో ఫార్మాట్లో తన స్థానం కోసం పోరాడాల్సిన పరిస్థితి. మరోవైపు, ఎవరి ఊహలకూ అందని ఒక కొత్త కుర్రాడికి అవకాశం ఇచ్చి సెలెక్టర్లు పెద్ద షాకే ఇచ్చారు. రాబోయే ఆస్ట్రేలియా పర్యటన కొందరికి కేవలం ఒక సిరీస్ మాత్రమే కాదు, అది వారి కెరీర్ను నిర్ణయించే ఒక ఫైనల్ ఎగ్జామ్. ఇంతకీ, ఆ అగ్నిపరీక్షను ఎదుర్కోబోతున్న ఆ ముగ్గురు ఆటగాళ్లు ఎవరు? వారి భవిష్యత్తు ఎందుకు ప్రమాదంలో పడింది?

**'హిట్మ్యాన్' పరిస్థితేంటి?** భారత వన్డే క్రికెట్ చరిత్రలో రోహిత్ శర్మ ఒక లెజెండ్. 2023 వరల్డ్ కప్లో అతను ఆడిన పవర్ఫుల్ ఇన్నింగ్స్, జట్టుకు అందించిన ఓపెనింగ్ స్కోర్లను ఎవరూ మర్చిపోలేరు. కానీ 'హిట్మ్యాన్' ఇప్పుడు తన పదును కోల్పోతున్నాడా అనే అనుమానాలు మొదలయ్యాయి. ఇటీవల గణాంకాలే దీనికి నిదర్శనం. 2023లో 11 ఇన్నింగ్స్లో 54.27 యావరేజ్తో, 125 స్ట్రైక్ రేట్తో పరుగుల వరద పారించిన రోహిత్, 2025 వచ్చేసరికి 8 ఇన్నింగ్స్లో కేవలం 37.75 యావరేజ్తో, 108.4 స్ట్రైక్ రేట్తో వెనుకబడ్డాడు. ఈ గణాంకాలు అతని ఫామ్లో వచ్చిన భారీ తేడాను స్పష్టం చేస్తున్నాయి.

దీనికి తోడు, బీసీసీఐ ఇప్పుడు శుభ్మన్ గిల్ను కొత్త వన్డే కెప్టెన్గా ప్రకటించడం, రోహిత్ శకం ముగింపునకు ఇది తొలి అడుగు అని చెప్పకనే చెబుతోంది. ఈ ఆస్ట్రేలియా సిరీస్ అతనికి చావో రేవో లాంటిది. ఇక్కడ గనక విఫలమైతే, 2027 వరల్డ్ కప్ లక్ష్యంగా సాగుతున్న జట్టులో అతనికి చోటు దక్కడం దాదాపు అసాధ్యమే.

**న్యూ వన్డే కెప్టెన్- కానీ టి20 ఫ్యూచర్ ఏంటి? :** టీమ్ఇండియా భవిష్యత్ కెప్టెన్గా శుభ్మన్ గిల్ను ఎంపిక చేయడం సరైన నిర్ణయమే. అతని ప్రతిభ, టెక్నిక్ గురించి ఎవరికీ సందేహాలు లేవు. కానీ, నాణేనికి మరోవైపు అన్నట్లు, వన్డేల్లో జట్టును నడిపించబోతున్న గిల్, %u%20 ఫార్మాట్లో మాత్రం దారుణంగా తడబడుతున్నాడు. 2025 ఆసియా కప్లో అతని పేలవమైన ప్రదర్శన అందరినీ నిరాశపరిచింది. అయినా సెలెక్టర్లు అతనిపై నమ్మకం ఉంచి ఆస్ట్రేలియా %u%20 సిరీస్కు ఎంపిక చేశారు. కానీ ఈ నమ్మకాన్ని అతను ఎంతకాలం నిలబెట్టుకుంటాడనేది పెద్ద ప్రశ్న.ముఖ్యంగా, ఆస్ట్రేలియాలోని బౌన్సీ పిచ్లపై %u%20ల్లో రాణించడం గిల్కు పెద్ద సవాలు. ఒకవేళ ఈ సిరీస్లో కూడా అతను తన వైఫల్యాన్ని కొనసాగిస్తే, సెలెక్టర్లపై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుంది. వన్డే కెప్టెన్ కదా అని %u%20ల్లో అవకాశాలు ఇస్తూ పోలేరు. 2026 %u%20 వరల్డ్ కప్ను దృష్టిలో ఉంచుకుని, గిల్ స్థానంలో మరో పవర్ఫుల్ ఓపెనర్ను వెతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

**హర్షిత్ రాణా :** ఈ స్క్వాడ్ ఎంపికలో అందరినీ ఆశ్చర్యపరిచిన పేరు హర్షిత్ రాణా. అతని పేరు వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేగింది. గౌతమ్ గంభీర్ అండదండలతోనే రాణాకు చోటు దక్కిందని, ఇది ఫేవరిటిజం అని చాలా మంది ఫ్యాన్స్ విమర్శలు గుప్పించారు. ఈ విమర్శలకు అతని గణాంకాలు కూడా బలం చేకూరుస్తున్నాయి. ముఖ్యంగా 20ల్లో అతని ఎకానమీ రేటు 10.18గా ఉంది. అంటే, దాదాపు ప్రతీ ఓవర్కు 10 పరుగులకు పైగా ఇస్తున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో ఇది చాలా ఆందోళన కలిగించే విషయం. ఇటీవల కాలంలో అతను ఆడింది కేవలం 3 %u%20లు, తీసింది 5 వికెట్లు. ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్ వంటి ఆటగాళ్లను కాదని రాణాకు అవకాశం ఇవ్వడం వెనుక ఉన్న లాజిక్ ఎవరికీ అంతుపట్టలేదు. వన్డేల్లో అతని గణాంకాలు (5 మ్యాచుల్లో 10 వికెట్లు) కాస్త ఫర్వాలేదనిపించినా, ఇప్పుడు అతనిపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. ఈ ఆస్ట్రేలియా సిరీస్లో అద్భుతంగా రాణించి తనపై వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పాలి, లేదంటే అతని అంతర్జాతీయ కెరీర్ మొదలవకముందే ముగిసిపోయే ప్రమాదం ఉంది.

**ప్రయోగాల బాటలో టీమ్ఇండియా :** రోహిత్ను కెప్టెన్సీ నుంచి తప్పించడం, రాణా లాంటి కొత్త ప్లేయర్స్కు అవకాశం ఇవ్వడం వంటి కఠిన నిర్ణయాల వెనుక బీసీసీఐకి ఒక స్పష్టమైన విజన్ ఉంది. 2026 %u%20 వరల్డ్ కప్, 2027 వన్డే వరల్డ్ కప్లను లక్ష్యంగా చేసుకుని ఇప్పటి నుంచే ఒక బలమైన జట్టును నిర్మించడం. ఈ క్రమంలో, ఆటగాళ్ల పాత రికార్డులు, వారి స్టార్డమ్తో సంబంధం లేకుండా ప్రస్తుత ఫామ్, భవిష్యత్ అవసరాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు. యువ ఆటగాళ్లకు వీలైనన్ని ఎక్కువ అవకాశాలు ఇచ్చి, వారిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారితో ఒక కోర్ టీమ్ను తయారు చేయాలనేది వారి ప్లాన్. ఈ ప్రయోగాల బాటలో కొందరికి అవకాశాలు దక్కుతాయి, మరికొందరు తమ స్థానాలను కోల్పోతారు. ఆస్ట్రేలియా సిరీస్ ఈ ప్రయోగాలకు ఒక ముఖ్యమైన వేదిక కానుంది. ఇక్కడ రాణించిన వారే భవిష్యత్ భారత జట్టులో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోగలరు.

**ఆసీస్ గడ్డపై అగ్నిపరీక్ష :** మొత్తం మీద, అక్టోబర్ 19న ప్రారంభం కాబోయే ఈ ఆస్ట్రేలియా పర్యటన, ముగ్గురు ఆటగాళ్లకు నిజమైన అగ్నిపరీక్ష. ఒకవైపు తన లెజెండరీ కెరీర్ను గౌరవంగా ముగించాలని రోహిత్ శర్మ, మరోవైపు తన ఆల్ ఫార్మాట్ కెప్టెన్సీ ఆశలను సజీవంగా ఉంచుకోవాలని శుభ్మన్ గిల్, ఇంకోవైపు తన ఎంపిక సరైనదేనని నిరూపించుకోవాలని హర్షిత్ రాణా ఇలా ముగ్గురూ తీవ్రమైన ఒత్తిడితో బరిలోకి దిగుతున్నారు. ఏదేమైనా ఈ సిరీస్ ముగిసేసరికి, టీమ్ఇండియా భవిష్యత్తుపై ఒక స్పష్టత రావడం ఖాయం. మరి ఏం జరగనుందో చూడాలి.

# బోణీ కొట్టిన సౌతాఫ్రికా

### కివీస్ వరుసగా రెండో ఓటమి




మహిళల వన్డే ప్రపంచ కప్లో సౌతాఫ్రికా తన తొలి విజయాన్ని నమోదు చేసింది. న్యూజిలాండ్తో జరిగిన మ్యాచ్లో సఫారీ జట్టు 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 231 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ సాధారణ లక్ష్యాన్ని సౌతాఫ్రికా 40.5 ఓవర్లలో కేవలం 4 వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ తజ్మిన్ బ్రిట్స్ (101బీ 89 బంతుల్లో 15 ఫోర్లు, 1 సిక్స్) శతకంతో అద్భుతంగా ఆడి జట్టుకు సులభ విజయాన్ని అందించింది. సునే లూస్ (83లిబీ 114 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) కూడా అద్వితీయంగా రాణించింది. న్యూజిలాండ్కు ఇది వరుసగా రెండో ఓటమి. కాగా, మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ జట్టులో కెప్టెన్ సోఫీ డివైన్ (85బీ 98 బంతుల్లో 9 ఫోర్లు) అద్భుత ఇన్నింగ్స్తో ఆకట్టుకుంది. బ్రూక్ (45బీ 37 బంతుల్లో 6 ఫోర్లు), జార్జియా ప్లిమ్మర్ (31), అమేలియా కెర్ (23) కొంతమేర పరుగులు సాధించారు. సుజీ బైట్స్ (0), మ్యాడ్ గ్రీన్ (4), ఇసాబెల్లా (10) నిరాశపరిచారు. సౌతాఫ్రికా బౌలర్లలో మ్లాబా 4 వికెట్లతో సత్తా చాటగా, మారిజేన్ కాప్, అయబొంగా ఖాకా, నాడిన్ డి క్లెర్క్, క్లోయ్ ట్రయాన్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# శుభ్ మన్ గిల్ అన్ని ఫార్మాట్లకు కెప్టెన్ కాలేడు



టెస్టులకు సారథిగా ఉన్న శుభ్మన్ గిల్ఇ టీవల వన్డేలకూ కెప్టెన్గా నియమితుడైన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మ స్థానంలో అతడిని కెప్టెన్గా చేశారు. ప్రస్తుతం టీ20లకు వైస్ కెప్టెన్గా ఉన్న శుభ్మన్కు త్వరలో నాయకత్వ పగ్గాలు అప్పగిస్తారనే చర్చ జరుగుతోంది. భారత మాజీ బ్యాటర్ రాబిన్ ఉతప్ప (%=శీఎఱఅ ఖఞ్జుజూజ్ఞు%) ఈ విషయంపై స్పందించాడు. రోహిత్ శర్మ నుంచి వన్డే కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించినప్పటికీ శుభ్మన్ గిల్ సమీప భవిష్యత్తులో భారత జట్టుకు అన్ని ఫార్మాట్ల కెప్టెన్గా మారలేదని అభిప్రాయపడ్డాడు. గిల్ ఇంకా టీ20ల్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాల్సి ఉందన్నాడు. శ్రేయస్ అయ్యర్(%ూష్ట్రతీవఋుం ×ఎవతీ%)ను పొట్టి ఫార్మాట్ కెప్టెన్గా చేసే అవకాశాలను కొట్టిపారేయలేమని ఉతప్ప పేర్కొన్నాడు.

**నాన్‌కెప్టెన్‌రోహిత్... మునుపటి 'హిట్ మ్యాన్'ని చూపిస్తాడా? :** 'టెస్ట్ క్రికెట్లో గిల్ మంచి ఆటగాడని నేను అనుకుంటున్నాను. వన్డేల్లోనూ అతని గణాంకాలు బాగున్నాయి. కానీ ఈ స్థాయి ఆటగాడికి మరింత మెరుగైన గణాంకాలు ఉండాలనుకుంటున్నా. సెలక్టర్లు టీ20లకు కెప్టెన్గా శ్రేయస్ అయ్యర్ను పరిశీలిస్తారని భావిస్తున్నా. పొట్టి ఫార్మాట్లో గిల్ ఇంకా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోలేదు. ఆసియా కప్ 2025లో గిల్ బాగా ఆడకపోవడంతో రెండో ఓపెనింగ్ స్లాట్ కోసం సంజు శాంసన్, యశస్వి జైస్వాల్ మధ్య పోటీ నెలకొంది. గిల్ ముందు టీ20 జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలి. అతను కెప్టెన్ అవుతాడని నేనైతే అనుకోవట్లేదు. భారత క్రికెట్లో రాత్రికి రాత్రే పరిస్థితులు మారిపోతాయని మనకు తెలుసు. నిజాయితీగా చెప్పాలంటే భారత్లో వైస్ కెప్టెన్సీకి పెద్దగా ప్రాధాన్యం లేదు. కొంతమంది వైస్ కెప్టెన్లు కెప్టెన్ కాకపోవడం చూశాం కదా?' అని రాబిన్ ఉతప్ప వ్యాఖ్యానించాడు. అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియా, భారత్ మధ్య మూడు వన్డేల సిరీస్ మొదలవనుంది. ఈ సిరీస్తోనే గిల్ వన్డే కెప్టెన్ పగ్గాలు స్వీకరించనున్నాడు.



# తారక్ అందుకే ఆ ప్రాజెక్ట్ నుంచి స్కిప్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కేజీఎఫ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ (వర్కింగ్ టైటిల్) చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. 2026 వేసవి రిలీజ్ లక్ష్యంగా ఈ చిత్రాన్ని అత్యంత వేగంగా పూర్తి చేస్తున్నారు. ఈ సినిమా సెట్స్ పై ఉండగానే, తదుపరి కొరటాల దర్శకత్వంలో దేవర 2, త్రివిక్రమ్ దర్శకత్వంలో గాడ్ ఆఫ్ వార్ చిత్రాలను పూర్తి చేసేందుకు ఎన్టీఆర్ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నా రని కథనాలొస్తున్నాయి. అయితే కొంతకాలంగా యంగ్ యమ ఓ బయోపిక్ చిత్రంలో నటించేందుకు అవకాశం ఉందని గుసగుసలు వినిపించాయి. రాజమౌళి తనయుడు ఎస్.ఎస్.కార్తికేయ నిర్మాణంలో దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ లో నటించేందుకు ఎన్టీఆర్‌ని సంప్రదించారని కూడా కథనాలొచ్చాయి. అయితే ఎన్టీఆర్ ఈ చిత్రంలో నటించేందుకు అవకాశం లేదని తాజాగా తెలుగు మీడియాలో కథనాలొస్తు న్నాయి. ఎన్టీఆర్ ప్రస్తుతం పూర్తిగా తెలుగు చిత్రాలపైనే ఫోకస్ చేస్తున్నాడు. హృతిక్ - అయాన్ ముఖర్జీతో వార్ 2 ఆశించిన ఫలితాన్ని ఇవ్వని నేపథ్యంలో అతడి ఆలోచనలు పూర్తిగా మారాయి. అతడు ఒక పాన్ ఇండియా చిత్రంలో లేదా హిందీ ఆడియెన్‌ని టార్గెట్ చేసే చిత్రంలో నటించాలని భావించడం లేదు. తన ప్రాధాన్యత అంతా తెలుగు భాషపైనే అని కూడా తెలుస్తోంది. ఒకవేళ ఎన్టీఆర్ మళ్లీ ఒక పాన్ ఇండియా సినిమాలో నటించాల్సి వస్తే, తిరిగి రాజమౌళితో మాత్రమే సాధ్యమవుతుంది. కానీ అది ఇప్పట్లో సాధ్యపడకపోవచ్చు. ప్రస్తుతానికి ఫాల్కే బయోపిక్‌లో నటించకూడదని తారక్ భావిస్తున్నట్టు కూడా కథనాలొస్తు న్నాయి. రాజమౌళి సమర్పణలో కాకుండా దర్శకత్వంలో మాత్రమే! తారక్ నటించే వీలుంది. ఎన్టీఆర్ కి కాల్షీట్ల సమస్య: ఎన్టీఆర్ వార్ 2 పరాజయం తర్వాత తన తదుపరి సినిమాలకు కాల్షీట్లను చకచకా లాక్ చేసారు. అతడు తదుపరి ప్రశాంత్ నీల్‌తో డ్రాగన్‌ని పూర్తి చేసి వేగంగా కొరటాల శివ, త్రివిక్రమ్ లతో సినిమాలను పూర్తి చేయాలనుకోవడంతో ఈ రెండిటికి ఎలాంటి డిస్ట్రబెన్స్ ఉండకూడదని భావిస్తున్నట్టు కథనాలొస్తున్నాయి. అయితే తారక్ ఫాల్కే బయోపిక్ నుంచి వైదొలిగిన తరువాత ప్రభాస్‌ను ప్రత్యామ్నాయంగా పరిగణించిన కార్తికేయ బృందం అతడితో చర్చిస్తున్నారని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ప్రస్తుత షెడ్యూళ్ల ప్రకారం.. ప్రభాస్ కూడా భవిష్యత్తులో అందుబాటులో లేనట్లు కనిపిస్తోంది. ప్రభాస్ తదుపరి సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ షూటింగ్ ప్రారంభించి ఆ తర్వాత నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కల్కి 2898 ఎడి: పార్ట్ 2ని పూర్తి చేస్తారని తెలుస్తోంది. ఈ రెండు సినిమాలు భారీ పాన్ ఇండియా కాన్సెప్టులతో రూపొందనున్నాయి. వాటి కోసం సుదీర్ఘ కాలం కాల్షీట్లు కేటాయించాల్సి ఉంటుంది. ప్రస్తుతం హారర్-కామెడీ యాక్షన్ చిత్రం ది రాజా సాబ్ విడుదల కోసం ప్రభాస్ ఆసక్తిగా వేచి చూస్తున్నారు. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కానుంది. హిందీలో ఫాల్కే బయోపిక్? బాలీవుడ్ లోను మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ లో నటించేందుకు ఆసక్తిగా ఉన్నారని కథనాలొచ్చాయి. రాజ్ కుమార్ హిరాణీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు.

## అక్టోబర్ 31

## 'డాటరాఫ్ ప్రసాద్ రావు: కనపడుట లేదు'

ఎప్పటికప్పుడు వైవిధ్యమైన కంటెంట్ ఉన్న సినిమాలు, సిరీస్‌లను ప్రేక్షకులకు అందిస్తోంది ఇండియాలోని టాప్ ఓటీటీ ఫ్లాట్‌ఫామ్స్‌లో ఒకటైన జీ5. ఈ లిస్టులో త్వరలోనే ఓ తెలుగు సిరీస్ చేరనుంది. అదే.. 'డాటరాఫ్ ప్రసాద్ రావు: కనపడుట లేదు'. అక్టోబర్ 31 నుంచి జీ 5లో స్ట్రీమింగ్ కానుంది. రెక్కీ, విరాటపాలెం: పీసీ మీనా రిపోర్టింగ్ వంటి సక్సెస్‌ఫుల్ సిరీస్‌లను అందించిన సౌతిండియన్ స్క్రీన్స్ దీన్ని రూపొందిస్తోంది. పోలూరు కృష్ణ దర్శకత్వం వహించారు. టాలీవుడ్ ప్రముఖ నటుడు రాజీవ్ కనకాల ఇందులో ప్రసాదరావుగా నటించారు. ఉదయ భాను ముఖ్య పాత్రను పోషించింది. ఇక ఓటీటీ రైజింగ్ స్టార్స్ అయిన వసంతిక ఇందులో స్వాతి పాత్రలో నటించింది. ఈ ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్‌లో తండ్రైన రాజీవ్ కనకాల తన కూతురు స్వాతి కనిపించటం లేదని వెతుకుతుంటాడు. తండ్రికి ఏం చేయాలో తెలియక అన్వేషణ చేస్తుంటాడు. ఈ క్రమంలో నిజానికి దగ్గరయ్యే కొద్ది తనకు తెలిసే రహస్యాలు.. మోసాలు.. వెనుక దాగిన ఊహించని నిజాలు ఏంటి? ప్రేమ, కోల్పోయినప్పుడు ఉండే వెలితి, మోసం మధ్య ఉండే సన్నని సరిహద్దులు కనిపించకుండా పోతాయి. బాధ, భావోద్వేగం కలగలిసిన ఈ ప్రయాణం ప్రేక్షకులను మెప్పించనుంది. ఈ సందర్భంగా... తెలుగు జీ5 బిజినెస్ హెడ్ అనురాధ గూడూరు మాట్లాడుతూ "మనలో ఉండే భావోద్వేగాల నుంచి శక్తివంతమైన కథలు వస్తాయని మా జీ 5 నమ్మకం. అలాంటి కథే 'డాటరాఫ్ ప్రసాద్ రావు: కనపడుట లేదు'. ఇది తండ్రి మనసులోని ప్రేమ, బలమైన ఇంటెన్సిటీని, మనసులో తెలియని భయాలను ఆవిష్కరిస్తుంది. ప్రతి కుటుంబానికి కనెక్ట్ అయ్యే కథాంశమిది. దీన్ని సస్పెన్స్‌తో దర్శకుడు తెరకెక్కించిన తీరు ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చొని పెడుతుంది. రాజీవ్ కనకాల, ఉదయభాను వసంతిక అద్భుతమైన నటనతో మెప్పించారు. పోలూరు కృష్ణ, సౌతిండియన్ స్క్రీన్స్ ఈ సిరీస్‌ను మనసుకి హత్తుకునేలా, ప్రభావవంతంగా రూపొందించారు" అన్నారు. నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ ""డాటరాఫ్ ప్రసాద్ రావు: కనపడుటలేదు'లోని ఎమోషనల్ కంటెంట్ నాకు బాగా నచ్చింది. ఇది ఒక మిస్టీరియస్, సస్పెన్స్‌ఫుల్ నెరేషన్‌తో సాగేది మాత్రమే కాదు. తండ్రీ కూతురు మధ్య ఉండే విడదీయరాని ప్రేమానుబంధాన్ని తెలియజేస్తుంది. ప్రసాదరావుగా నటించేటప్పుడు నేను కూడా ఓ తండ్రిగా ఆ ఎమోషన్స్‌ను ఫీలయ్యాను. యూనివర్సల్ పాయింట్‌తో నడిచే కథతో రూపొందింది. కాబట్టి ఇది అందరికీ కనెక్ట్ అవుతుంది. కుటుంబంలోని బలమైన బంధాలు, ప్రేమను ఇది ఆవిష్కరిస్తుంది" అన్నారు.



## 'మిత్ర మండలి' థియేటర్లలో నవ్వులు పూయిస్తుంది



ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ స్థాపించిన బి.వి. వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ పతాకాలపై అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న చిత్రం 'మిత్ర మండలి'. సోమరాజు పెన్మెత్స సహ నిర్మాత. ఈ వినోదభరిత చిత్రానికి నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రియదర్శి, నిహారిక ఎన్ఎమ్, విష్ణు ఓఐ, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. వెండితెరపై నవ్వుల టపాసులు పేల్చడానికి, దీపావళి కానుకగా అక్టోబర్ 16న 'మిత్ర మండలి' చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, మూడు పాటలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. ఇప్పుడు ఆ అంచనాలను రెట్టింపు చేస్తూ ట్రైలర్ వచ్చింది. హైదరాబాద్‌లోని ఏఏఏ సినిమాస్‌లో 'మిత్ర మండలి' ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. 'లిటిల్ హార్ట్స్' చిత్ర బృందం ఈ వేడుకలో పాల్గొని, ట్రైలర్ ఆవిష్కరణ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'మిత్ర మండలి' ట్రైలర్ నవ్వులతో నిండిన ప్రయాణాన్ని సూచిస్తుంది. విచిత్రమైన పాత్రలు మరియు కడుపుబ్బా నవ్వించే హాస్యంతో తక్షణమే ఈ ట్రైలర్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ప్రధాన పాత్రధారులు ప్రియదర్శి, నిహారిక ఎన్ఎమ్, విష్ణు ఓఐ, రాగ్ మయూర్ మరియు ప్రసాద్ బెహరా వింతైన పరిస్థితుల్లో చిక్కుకున్న విచిత్రమైన వ్యక్తులుగా కనిపిస్తున్నారు. వారి మాటలు, చేష్టలు నవ్వుల జల్లు కురిపిస్తున్నాయి. దర్శకుడు, నిర్మాత ఆదిత్య హాసన్ మాట్లాడుతూ.. "నేను మిత్ర మండలి సినిమా చూశాను. చాలా బాగుంటుంది. సినిమాలో సోషల్ సెటైర్ ఉంటుంది. సినిమా ప్రారంభం నుండి చివరి వరకు ఫుల్ ఫన్ ఉంటుంది. అన్ని పాత్రలు మీకు నచ్చుతాయి. ప్రియదర్శి ఎందరో కొత్త వారికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. బన్నీ వాసు గారి ఖాతాలో మరో విజయం వచ్చి చేరుతుందని నమ్ముతున్నాను. విజయ్ మంచి దర్శకుడు. అక్టోబర్ 16న విడుదలవుతున్న 'మిత్ర మండలి'ని ఆదరించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

## ప్రచార కార్యక్రమాలలో జోరు పెంచిన 'మాస్ జాతర'

మాస్ మహారాజా రవితేజ అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'మాస్ జతర'. రవితేజ, శ్రీలీల జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హాస్యం, భావోద్వేగాలు మరియు మాస్ అంశాలతో నిండిన వినోదభరితమైన



కుటుంబ చిత్రంగా రూపుదిద్దుకుంటున్న 'మాస్ జతర' సినిమా, భారీ అంచనాల నడుమ అక్టోబర్ 31న థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, రెండు పాటలకు విశేష స్పందన లభించింది. విడుదల తేదీ సమీపిస్తుండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచింది. ఈ క్రమంలోనే తాజాగా సుమతో కలిసి ఒక ఉల్లాసమైన వినోదాత్మక సంభాషణలో చిత్ర బృందం పాల్గొంది. 'మాస్ జతర' సినిమా ఎంత ప్రత్యేకమైనదో తెలిపేలా వీరి సంభాషణ సాగింది. రవితేజ ఈ సినిమాలో తాను పోషించిన ఆర్‌పిఎఫ్(రైల్వే పోలీస్ ఫోర్స్) అధికారి పాత్ర గురించి మాట్లాడుతూ, ఇది తన సినీ ప్రయాణంలో సరికొత్త మరియు ప్రత్యేకమైన పాత్ర అని అభివర్ణించారు. అలాగే చిత్ర దర్శకుడు భాను భోగవరపు, సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియోపై ప్రశంసలు కురిపించారు. భాను ప్రతిభావంతుడని, చిత్రీకరణ సమయంలో కూడా సన్నివేశాన్ని ఇంకా మెరుగ్గా మలచడానికి ప్రయత్నిస్తుంటాడని, చాలా వేగంగా మార్పులు చేయగలడని కొనియాడారు. భీమ్స్ ఎంతో కృషి చేసి, ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందించాడని అన్నారు. ఇక మాస్ జాతర సినిమా గురించి మాట్లాడుతూ.. వినోదం, మాస్ అంశాలతో పాటు హృదయపూర్వక కుటుంబ భావోద్వేగాలతో నిండి ఉంటుందని తెలిపారు. రవితేజతో కలిసి నటించడం చాలా ఆనందకరమైన అనుభవమని శ్రీలీల అన్నారు. రవితేజతో కలిసి పనిచేయడం చాలా సులభంగా ఉంటుందని, అత్యంత ఆహ్లాదకరమైన సహనటులలో ఆయన ఒకరని శ్రీలీల తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. మాస్ జతారలో తాను సైన్స్ టీచర్‌గా, శ్రీకాకుళం యాసలో మాట్లాడే ఉల్లాసభరితమైన పల్లెటూరి అమ్మాయిగా కనిపిస్తానని ఆమె వెల్లడించారు. తన మునుపటి పాత్రలకు పూర్తి భిన్నంగా ఇది ఉంటుంది. స్క్రిప్ట్ చదివినప్పుడే తాను నవ్వుకున్నానని, ఇక సెట్ లో దానిని ప్రదర్శించే సమయంలో ఆ నవ్వులు రెట్టింపు అయ్యాయని శ్రీలీల పేర్కొన్నారు. రవితేజ అంకితభావం గురించి మాట్లాడుతూ.. గాయంతో బాధపడుతున్నప్పటికీ, ఆయన ఆసుపత్రికి వెళ్లే ముందు 'తూ మేరా లవర్' పాటను పూర్తి చేసి, తన నిబద్ధతను చాటుకున్నారని శ్రీలీల కొనియాడారు.

## సమాజంలోని అంశాల ప్రేరణగా "కానిస్టేబుల్"

"నా కెరీర్ లో అక్టోబర్ నెలను మరచిపోలేను. ఎందుకంటే దాదాపు పద్దెనిమిది ఏళ్ల క్రితం నేను నటించిన తొలి చిత్రం "హ్యాపీడేస్" 2007లో ఇదే నెలలో విడుదలై, ఘన విజయం సాధించి, నా కెరీర్ నే మలుపు తిప్పింది. అందుకే నా జీవితంలో అక్టోబర్ మాసం గుర్తుండి పోయింది. ఇప్పుడు ఈ చిత్రం



కూడా ఇదే నెలలో విడుదలవుతుండటంతో ఆ రోజులు గుర్తుకు వస్తున్నాయి" అని హీరో వరుణ్ సందేశ్ అన్నారు. వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో బలగం జగదీశ్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, "సమాజంలో జరుగుతున్న అంశాల ప్రేరణతో ఈ చిత్రాన్ని మలచడం జరిగింది. కమర్షియల్, ఎంటర్టైన్మెంట్, సందేశం వంటి అంశాలను మిళతం చేసి రూపొందించడం జరిగింది" అని అన్నారు. నిర్మాత బలగం జగదీశ్ మాట్లాడుతూ, "ఈ చిత్రానికి సెన్సార్ యు/ఎ సర్టిఫికెట్ లభించింది. ఈ నెల 10న చిత్రాన్ని భారీగా విడుదల చేయబోతున్నాం. ఒక అమ్మాయికి అవమానం జరిగితే దాని పరిణామాలు ఎలా ఉంటాయి అన్న అంశాన్ని చూపించాం. అమ్మాయిలతో పాటు తల్లి తండ్రులు కూడా ఈ సినిమాను చూడాలి" అని అన్నారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్.కె. మాట్లాడుతూ, ట్రైలర్, పాటలకు వచ్చిన స్పందన సినిమా పట్ల మా నమ్మకాన్ని పెంచింది. నిర్మాత కథను నమ్మి స్వేచ్ఛ ఇవ్వడం వల్లనే ఈ సినిమా తెరపైకి వచ్చింది" అని అన్నారు. ఈ వేడుకలో యువ హీరోలు అర్జున్, కార్తీక్ రాజు, విశ్వ కార్తికేయ, ఇంకా సునామీ సుధాకర్, దువ్వాసి మోహన్, కెమెరామెన్ హాజరత్, సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్, సహ నిర్మాతలు నికిత జగదీష్, కుపేంద్ర పవర్, ఇతర యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## 'తెలుసు కదా'తో డైరెక్టర్‌గా పరిచయం కావడం ఆనందంగా ఉంది- డైరెక్టర్ నీరజా కోన

మిరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తెలుసు కదా అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ నీరజ కోన విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**కాస్ట్యూమ్ డిజైన్ నుంచి డైరెక్షన్ వైపు ఇంట్రెస్ట్ ఎలా కలిగింది?**

నాకు స్కూల్ డేస్ నుంచి రైటింగ్ ఇష్టం. పోయెట్రీలో ఒక పుస్తకం కూడా పబ్లిష్ చేయడం జరిగింది. కథలు చెప్పమంటే చాలా ఇష్టం. నాని ఇలాంటి స్నేహితులు చాలా సపోర్ట్ చేశారు. ఒక దశలో సినిమాకి కథ రాయగలనే నమ్మకం కుదిరింది. అలా రాసుకున్న కథల్లో ఒకటి.. తెలుసు కదా.

నేను సినిమాలకి అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేయలేదు. దాదాపుగా వంద సినిమాలకి కాస్ట్యూమ్ డిజైన్ చేశాను. 12 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నాను. అదే నా ఎక్స్పీరియన్స్, లెర్నింగ్ స్కూల్. పులి మేక ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నితిన్ ని కలిసాను. అప్పుడు ఈ ఐడియా చెప్పాను. ఈ కథకు సిద్ధు అయితే బాగుంటుందని ఆయనే చెప్పారు.

సిద్ధు గారిని కలిసి ఈ కథ చెప్పాను. సింగిల్ సిట్టింగ్లో మొత్తం కథ విన్నారు. ఆయన మేనేజర్ ఫోన్ చేసి ఈ కథ చేస్తున్నామని చెప్పారు అది నా జీవితంలో మర్చిపోలేని మూమెంట్. రైటర్ గా డైరెక్టర్ గా తెలుసు కదా ప్రాజెక్ట్ తో పరిచయం కావడం ఆనందంగా వుంది.

**తెలుసు కదా ఎలా ఉండబోతుంది?**

ఇది ఒక లవ్ స్టోరీ. ఇద్దరు మధ్య ఉండే ప్రేమ కథ. ఒక ప్రేమ కథ తో పాటు ఒక కాంప్లెక్స్ సిటీ కూడా వుంది. ఇది క్యారెక్టర్ డ్రివెన్ స్టోరీ. ఇందులో మూడు క్యారెక్టర్స్ కూడా చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ప్రతి క్యారెక్టర్ హానెస్ట్ గా ఉంటుంది. ప్రతి క్యారెక్టర్ ఎమోషనల్ గా కనెక్ట్ అవుతుంది. కథని టీజర్ లో రివిల్ చేయలేదు. ట్రైలర్ తో ఇది క్యారెక్టర్ డ్రివెన్ స్టోరీని అని చెప్పబోతున్నాం.

**ఒక మహిళా దర్శకులు వచ్చినప్పుడు అమ్మాయిలవైపు బయాస్ తీసుకుంటారనే కామెంట్ ఉంటుంది.. మీరు ఎలా ఈ సినిమాని డీల్ చేశారు?**

ఒక కథ అమ్మాయి రాసిందా అబ్బాయి రాసిందా అనేదానికంటే బాగా రాశారు అన్నదే ఇంపార్టెంట్. కాస్ట్యూమ్ డిజైనర్ గా బాద్షా నా ఫస్ట్ ఫిలిం. అసిస్టెంట్గా కెరియర్ స్టార్ట్ చేశాను. అత్తారింటికి దారేది, ఎవడు, రామయ్య వస్తావయ్య ఎన్నో పెద్ద సినిమాలు కి వర్క్ చేశాను. తమిళ్ లో విజయ్ కార్తీక్ సూర్య విక్రమ్ శివ కార్తికేయన్ ఇలా అందరి పెద్ద హీరోలతో పనిచేసే అవకాశం దొరికింది.

నాకు నేర్చుకోవడం ఇష్టం. ఈ జర్నీలో ఎంతో మంది గొప్ప టెక్నిషియన్స్‌తో వర్క్ చేశాను. ఇవన్నీ నాకు నేర్చుకోవడానికి, ఫిల్మ్ మేకర్ కావడానికి ఎంతగానో సహాయపడ్డాయి.

**శ్రీనిధి, రాశి గురించి?**

శ్రీనిధి చేసిన రాగ చాలా కాంప్లెక్స్ క్యారెక్టర్. హిట్ 3 కి ముందే ఈ క్యారెక్టర్ చెప్పాను. తను కేజీఎఫ్, హిట్ 3 లాంటి సినిమాలు చేయడం మాకు చాలా హెల్ప్ అయ్యింది. అంజలి క్యారెక్టర్ లో రాశి చాలా అద్భుతంగా నటిచింది. తనది చాలా యూనిక్ క్యారెక్టర్.

**తమన్ మ్యూజిక్ గురించి?**

తమన్ ఫ్యామిలీ ఫ్రెండ్. సినిమాకి తన మ్యూజిక్ బ్యాక్ బోన్. పాటలన్నీ మంచి హిట్ అయ్యింది. రాబోతున్న పాటలు కూడా అద్భుతంగా వుంటాయి. గ్రేట్ ఆల్బమ్ ఇచ్చారు. స్కోర్ బ్యూటీఫుల్ గా వుంటుంది. ఆయన సపోర్ట్ ని మర్చిపోలేను.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044